నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 118

గురువారం | 22 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : సప్తమి రా.12.02, భరణి ఉ.11.40, వర్జ్యం రా. 11.06 నుంచి 12.38 వరకు,
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు సూర్యోదయం : ఉ.6.43 గం; సూర్యాస్తమయం: సా. 6.17 గం.

ఇక వదిలేది లేదు

హామీలు మా హక్కు

- సాయం చేసేదాకా వదిలిపెట్టం
- ఆ రాష్ట్రాలకు పొడిగించినప్పుడు మాకెందుకివ్వరు?
- 14వ ఆర్థిక సంఘమూ చెప్పలేదంటున్నారు
- త్వరలో అఖిల సంఘాల సమావేశం
- ఎంపీల రాజీనామాతో పార్లమెంటులో ఒత్తిడి తేలేం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- రాజకీయ ప్రయోజనాల కోసమే వైసీపీ ఎత్తుగడలని ధ్వజం
- కాంగ్రెస్ చేసిన తప్పిదమేనని విమర్శలు



(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : కేంద్రం సహాయం చేసేదాకా వదిలిపెట్టేది లేదని, పోరాడతానని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. చట్టంలో ఉన్నవి అమలు చేయాల్సిందేనని ఆయన కోరారు. చారిత్రక తప్పిదాలు చేసిన కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్రం మీద పోరాడతానని, మీకూ బాధ్యత ఉందని, చట్టంలో ఐదు కోట్ల మంది ఆంధ్రలది ఒకే మాట అని, కేంద్రం న్యాయం చేయాలన్నారు. జపాన్ లో నిరసన ఎక్కువ పనిచేసి తెలియజేస్తారని, 125 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. ఆంధ్రుల కసి తనకు తెలుసని, ఒక పక్కన పోరాటంచేస్తామన్నారు. కేంద్రం సహకరించకున్నా తాను పనిచేసి అభివృద్ధి చేశానంటే అదంతా మీ సహకారమేనన్నారు. భవిష్యత్తులో ఇంకా ముందుకు వెళతామని, అభివృద్ధి సాధిస్తామని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ సాయంతో అభివృద్ధి చేస్తున్నానని, 2022 లో దేశంలో మూడు అత్యుత్తమ రాష్ట్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని, 2029 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన నెంబర్ వన్ రాష్ట్రం గా మారుస్తామని చెప్పారు. ఇకపై ప్రత్యేక హోదా వద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పిందని, హోదాతో సమానంగా నిధులు, సదుపాయాలు కల్పిస్తామని చెబితేనే ప్రత్యేక సాయానికి అంగీకరించామని, ఇప్పుడు మిగతా రాష్ట్రాలకు ఎలా పొడిగిస్తారు? 14వ ఆర్థిక సంఘం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే ప్రత్యేక హోదా ఇవ్వొద్దని చెప్పిందా? వద్దంటే అన్ని రాష్ట్రాలకూ వద్దనేది కదా?

మిగతా 6లో

ఉద్యోగుల డిఏ పెంపు

- 2017 జనవరి 1 నుంచి చెల్లింపు
- 3.86 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి
- గ్రామ సహాయకులకు అదనంగా రూ. 300
- విశాఖ, తిరుపతిలలో ఎఫ్ఈసీలు

2లో

మక్కళ్ నీది మయ్యమ్

లోకనాయకుని రంగ ప్రవేశం



- కొత్త పార్టీని ప్రకటించిన విలక్షణ నటుడు
- మదురై వేదికగా 'ఎంఎన్ఎం' ఆవిష్కరణ
- ఆరు దక్షిణాది రాష్ట్రాలకు గుర్తుగా ఆరు చేతులు
- పార్టీ గుర్తునూ ఆవిష్కరించిన కమల్
- తాను ప్రజల మనిషినని వెల్లడి
- ముఖ్య అతిథిగా అరవింద్ కేజ్రీవాల్



మదురై : తమిళనాడులో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. కొంత కాలంగా సాగుతున్న ఊహాగానాలకు తెర దించుతూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తన పార్టీ పేరును ప్రకటించారు. మదురైలో బుధవారం సాయంత్రం నిర్వహించిన భారీ బహిరంగ సభలో పార్టీ పేరును 'మక్కళ్ నీది మయ్యమ్' (పీపుల్స్ జస్టిస్ పార్టీ) అని ప్రకటించగానే సభా ప్రాంగణం మార్మోగిపోయింది. పార్టీ పేరు ప్రకటించిన అనంతరం కమల్ పార్టీ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు. భారీ బహిరంగ సభకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన అనంతరం కమల్ తన పార్టీ పేరు ప్రకటించారు. అనంతరం కమల్ మాట్లాడుతూ, 'నేను మీలో నుంచి వచ్చిన వ్యక్తిని. తలైవాను మాత్రం కాదు. ఒక్క రోజు ఆట కోసం రాజకీయాల్లోకి రాలేదు. నాయకుడిగా భావించడం లేదు. సామాన్య జనంలో నుంచి పుట్టుకువచ్చిన ఒకడిని. ప్రజా సేవకుడిగా కొనసాగాలని భావిస్తున్నాను. ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉంటాను' అని చెప్పారు. అంతకు ముందు కమల్ రామేశ్వరంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కుటుంబ సభ్యులను కలుసుకుని అక్కడి కలాం సమాధి వద్ద అంజలి ఘటించారు. పార్టీ ఏర్పాట్ల సన్నాహాల్లో భాగంగా ఇటీవల పశ్చిమ బెంగాల్ సీఎం మమతా

మిగతా 6లో



నవ్యాంధ్రకు రానున్న

ఫ్లోరిడా వర్సిటీ

- సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్ర స్థాయికి తీసుకువెళతాం
- అమరావతి సందర్శనకు వచ్చిన ఫ్లోరిడా విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్
- చంద్రబాబుతో భేటీ




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత క్షేత్రస్థాయికి తీసుకువెళ్లడం ద్వారా వ్యవసాయ, ఉద్యాన రంగాలలో సుస్థిర వృద్ధి సాధించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఫ్లోరిడా విశ్వవిద్యాలయం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జాక్ పేనే చెప్పారు. అమరావతి సందర్శనకు వచ్చిన డాక్టర్ జాక్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఈ ప్రతిపాదన అందించారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలో వ్యవసాయ రంగంలో ఒక ఇంటిగ్రేటెడ్ కోర్సు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కోర్సు ద్వారా అమెరికాలోని 300 పంటలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. అమెరికాలో 140 బిలియన్ డాలర్ల విలువైన ఉద్యాన పంటల సాగు జరుగుతోందని జాక్ చెప్పారు. తీరప్రాంత, ఆక్వా, పంట అనంతర, జన్యు సాంకేతికత వంటి అంశాలలో ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేయడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నామని డాక్టర్ జాక్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనా వ్యవసాయ రంగంలో 25.6 శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా డాక్టర్ జాక్‌కు వివరించారు. అయోవా యూనివర్శిటీ, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌ల సహకారంతో వ్యవసాయాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో నాలెడ్జ్, ఐఓటి అనుసంధానం పెద్దఎత్తున జరుగుతోందని అన్నారు. సాంకేతికతను క్షేత్ర స్థాయికి తీసుకు వెళ్లి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఒప్పందం చేసుకుందామని చెప్పారు. ఏఏ అంశాలలో కలిసి పనిచేయాలనే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఫ్లోరిడా విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి బృందాన్ని ఏర్పాటు చేద్దామని ప్రతిపాదించారు.



పిఎఫ్‌పై తగ్గిన వడ్డీ

- 2018-19లో 8.55 శాతం
- గత సంవత్సరం కంటే 10 బేసిస్ పాయింట్లు తక్కువ

ప్రియా వారియర్‌కు సుప్రీంలో ఊరట



- దేశంలో ఎక్కడా కేసులు పెట్టవద్దు
- పెట్టిన కేసులపై స్టే
- సుప్రీంకోర్టు ఆదేశం
- టీఎస్‌కు నోటీసులు

6లో

లక్ష ఉద్యోగాలు ఇచ్చి చూపిస్తా



- రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ
- జియో కోసం రూ. 10 వేల కోట్లు
- మోడీకి ఇదే హామీ

5లో

రైతన్నకు రూ. 5 లక్షల బీమా

ప్రజా సంకల్ప యాత్రలో మరో హామీ ప్రకటించిన వైఎస్ జగన్

- రైతుకు ప్రమాదం జరిగితే ప్రత్యేక ప్రమాద బీమా
- వైఎస్ఆర్ బీమా పేరిట ప్రత్యేక పథకం
- రైతులతో ప్రత్యేకంగా సమావేశమైన జగన్
- కొండెపి నియోజకవర్గంలో ముగిసిన పాదయాత్ర
- వైఎస్ జగన్‌కు చిన్నారి కానుక
- కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించిన జగన్
- ఉత్సాహంగా సాగుతున్న యాత్ర



కనిగిరి: ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రైతాంగానికి మరో హామీని ఇచ్చారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పాదయాత్రను సాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డి, రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రైతుల నుంచి, రైతు సంఘాల నుంచి వచ్చిన పలు డిమాండ్ల పట్ల జగన్ స్పందించారు. రైతుల గురించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇది వరకూ ఇచ్చిన హామీలకు తోడూ.. జగన్ ఇప్పుడు మరో హామీనిచ్చారు.అర్ధరాత్రి, అపరాత్రుల వేళ పొలం దగ్గరకు వెళ్లే రైతులు ఏదైనా ప్రమాదాన్ని ఎదుర్కొంటే, వారికి బీమాను కల్పించే హామీని ఇచ్చారు జగన్. తమ ప్రభుత్వం వస్తే రైతుల కోసం ఇలాంటి ఏర్పాటు చేస్తామని జగన్ ప్రకటించారు. రాతల వేళ

మిగతా 6లో



బుందేల్‌ఖండ్‌కు మోడీ వరాలు

- రూ. 20 వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ
- ప్రతిపాదనలో ఉన్న రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్‌లలో ఒకటి బుందేల్ ఖండ్‌కు
- కీలక ప్రకటన చేసిన నరేంద్రమోడీ
- లక్నో పెట్టుబడుల సదస్సులో ప్రధాని

లక్నో : బుందేల్‌ఖండ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం వరాల జల్లు కురిపించారు. రూ. 20 వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించారు. అంతే కాకుండా బుందేల్‌ఖండ్‌కు రక్షణ పారిశ్రామిక కారిడార్‌ను ప్రకటించారు. లక్నోలో పెట్టుబడుల సదస్సులో మోడీ ఈ ప్రకటన చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విభజన హామీల అమలు కోసం ఉవ్వెత్తున ఆగ్రహావేశాలు ఎగసిపడుతున్నాయి. తమకు కొత్తగా ఏమీ వద్దు, విభజన హామీలు అమలు చేస్తే చాలని ఏపీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లు నెరవేర్చాలని ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తోంది. లోక్‌సభలో ఎంపీలు ఆందోళనకు దిగి తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధమని ప్రకటించారు. అయినా ఎప్పుడూ చెప్పే మాటలే మోడీ సర్కార్ చెప్పింది. ఎక్కడ నిర్దిష్టమైన హామీ

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మార్చి రాకుండానే ఎండ మంట



- సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతల నమోదు
- ఈ సంవత్సరం ఎండలు అధికమే
- హెచ్చరిస్తున్న వాతావరణ శాఖ
- 36 డిగ్రీలను దాటిన హీట్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో ఒక్కసారిగా సూర్యభగవానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఫిబ్రవరిలోనే రాష్ట్రంలో ఇంత ఎండలు ఉంటే ఇక వచ్చే మూడు మాసాల్లో ఎండలు ఎలా ఉంటాయని ప్రజలు భయపడుతున్నారు. మార్చి కూడా రాకముందే మాడు పగులుతోంది. ప్రస్తుతం ఉదయం, రాత్రి వేళల్లో ఇంకా చల్లచల్లగానే ఉన్నా... మధ్యాహ్నం పూట మాత్రం ఎండ అదరగొడుతోంది. ఈసారి వేసవిలో... ఎండలు తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ ఏడాది శీతాకాలం సుదీర్ఘంగా కొనసాగింది. ఇంకా అనేక ప్రాంతాల్లో చలి ప్రభావం చూపుతోంది. అందువల్ల రాబోయే వేసవి కాలం ఎక్కువ రోజులు కొనసాగుతుందనేది ఒక అంచనా. మార్చి నుంచి మే నెల వరకు గల వేసవిలో ఉత్తర, వాయువ్య భారతాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయి. ముఖ్యంగా వాయువ్య భారతంలో అసాధారణ ఎండలు ఉంటాయి. ఇదే సమయంలో దక్షిణాదిలో మాత్రం ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదవుతాయని ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థల వాతావరణ మోడల్స్ చెబుతున్నాయి. ఈ ఏడాది హిమాలయాలు... దానికి ఆనుకుని ఉత్తరాదిలో మంచు తక్కువగానే ఉంది. మంచు తక్కువగా కురిస్తే ఉత్తరాదిలో వేసవి తీవ్రంగా వుంటుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. అయితే వచ్చే నెల 15 వరకు సమయం వున్నా ఇప్పటివరకు వున్న పరిస్థితుల మేరకు కురిసిన మంచు తక్కువేనన్నది నిపుణుల అభిప్రాయం. అసాధారణ ఉష్ణోగ్రతలకుతోడు అదే సమయంలో వచ్చే నైరుతి రుతుపవనాలు చురుగ్గా వుంటాయని చెబుతున్నారు. ఉత్తరాది కంటే వాయవ్య భారతం ప్రధానంగా రాజస్థాన్,

మిగతా 6లో



అవినీతికి అండగా మోడీ

- దోచిన డబ్బును ఎన్నికల్లో పెడుతున్నారు
- నీరవ్ మోడీ, రాఫెల్ స్కామ్‌లపై ప్రసంగించాలి
- మీరు చెబితే వినాలని ప్రజలు కోరుకుంటున్నారు
- ప్రధాని ప్రసంగం కోసం ఎదురుచూస్తున్నానని వెల్లడి
- ప్రధాని 'మన్ కీ బాత్'కు రాహుల్ ఇచ్చిన సలహాలివే



న్యూఢిల్లీ: ఇండియాలో ప్రధాని నరేంద్ర మోడీ అవినీతికి అండగా నిలబడ్డారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. తాను సంపాదించిన అవినీతి సొమ్మును ఎన్నికల్లో ఖర్చుపెడు తున్న వ్యక్తి మోడీ అని, డబ్బును విచ్చలవిడిగా వెదజల్లి ఓటర్లను కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించాల్సిన అంశాలపై సలహాలు ఇవ్వండని ప్రధాని సాధారణ ప్రజలను కోరడానికి బదులుగా దేశాన్ని కుదిపేసిన నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), రాఫెల్ స్కామ్‌ల

మిగతా 6లో

అన్న ఎంపీగా... తమ్ముడు ఎమ్మెల్యేగా నల్గొండలో మారుతున్న రాజకీయాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: పోరాటాల ఖిల్లా నల్గొండ జిల్లాలో రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికలను మరో ఏడాది సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే తమ రాజకీయ భవితవ్యంపై ఆచీ..తూచి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే గెలువలిగే నియోజక వర్గాల ఎంపికలో జిల్లా నేతలు పడ్డారు. నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సారి నల్గొండ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తానంటూ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఆయన సోదరుడు ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. గతంలో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి గెలిచిన ఆయన ఈ సారి అసెంబ్లీకి పోటీ చేసి, భార్యను భువన గిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయించేందుకు తహతహలాడుతున్నారు. రాష్ట్రంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతున్నది. అయితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కోటలకు బీటలు కొట్టి పాగా వేసేందుకు టీఆర్ఎస్ సైతం వ్యూహాత్మ కంగా ముందుకు వెళ్తున్నది. ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన భవిష్యత్ రాజకీయంపై మీడియాతో మాట్లాడుతూ వివరించడంతో జిల్లాలో రాజకీయపార్టీ నేతల్లో అలజడి ప్రారంభమైంది. మెజార్టీ ప్రజల అభిప్రాయం, అధిష్టానం నిర్ణయం మేరకు తాను భువనగిరి ఎంపీ లేదా మునుగోడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవడానికి అవసర మైతే తాను భువనగిరి ఎంపీ గా పోటీ చేసి, తన సతీమణిని మునుగోడు ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తానని తెలిపారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేస్తామన్నారు. ఉమ్మ డి నల్లగొండ జిల్లాలో నాయకులమంతా ఏకాభిప్రాయం తో కార్యకర్తలకు అందుబాటులో ఉండి నల్లగొండ, భువ నగిరి పార్లమెంట్ స్థానాల పరిధిలో ఉన్న 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామ న్నారు. తుం గతుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు తా గునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిం చిన పాలేరు జలాల పనులు రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నాలుగేళ్లు కాలయాప న చేసిందన్నారు. రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటుంటే ఏ ఒక్క రైతును పరామర్శించని సీఎం దేశంలో కేసీఆర్ ఒక్కరే అని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- డీఏ పెంపు 2017 జనవరి 1 నుంచి చెల్లింపు
- 3.86 లక్షల మంది ఉద్యోగులకు లబ్ది
- గ్రామ సహాయకులకు అదనంగా రూ.300
- విశాఖ, తిరుపతిలలో ఎఫ్ఈసీలు
- 42 నాన్ అమృత్ పట్టణాలలో మౌలిక సదుపాయాలు
- ఏసీబీలో అదనపు పోస్టులు భర్తీకి ఆమోదం
- విజయవాడలో ఉర్దూ జూనియర్ కళాశాల కోసం భూమి కేటాయింపు
- శ్రీకాకుళం జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కుకు భూమి
- మంత్రి మండలి నిర్ణయాలు వెల్లడించిన మంత్రి కాలవ శ్రీనివాసులు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో సుమారు మూడు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఉద్యోగులకు తీపి కబురు అందిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులకు 2017 నుంచి 2018 మార్చి 31 వరకు 2.096 శాతం డీఏ చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1048.60 కోట్ల భారం పడనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి కూడా చర్చించారు. మార్చి 5న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం, ఆ తర్వాత మార్చి 8న బడ్జెట్ ప్రవేశపెట్టాలని అసెంబ్లీ కార్యదర్శి ప్రతిపాదించినప్పటికీ మంత్రివర్గం చర్చించి దీనిపై ఓ స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. అలాగే పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనులు చేపట్టిన నవయుగ సంస్థకు రూ.1244 కోట్లు పరిపాలన అనుమతులకు ఆమోదం తెలిపింది. అవినీతి నిరోధక శాఖలో 350 పోస్టులు, గన్నవరం కోర్టులో 25 పోస్టుల మంజూరుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖ, తిరుపతిలో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ఎస్‌పిఐ సినిమాస్ ప్రైవేట్ సంస్థకు స్థలాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఒక విడత కరువుభత్యం మంజూరు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక విడత కరవు భత్యాన్ని మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకున్నట్లు సమాచార, పౌరసంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు చెప్పారు. సచివాలయం 1వ బ్లాక్ మొదటి అంతస్తులో బుధవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం జరిగింది. సమావేశం ముగిసిన తరువాత 1వ బ్లాక్ లోని సమావేశ మందిరంలో కాలవ మంత్రి మండలి నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2015 వేతన సవరణ మేరకు 22.008 శాతం నుంచి 24.104 శాతం మేరకు డీఏ పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెరిగిన 2.096 శాతం కరవు భత్యం 2017 జనవరి 1వ తేదీ నుంచి చెల్లిస్తారని చెప్పారు. యూజీసీ స్కేల్ వర్తించే వారికి 132 నుంచి 136 శాతానికి డీఏ పెరగనుందన్నారు. ఈ పెంపు వల్ల 3.86 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. పెంచిన కరవు భత్యం నగదు రూపంలో ఈ ఏడాది ఏప్రిల్ 1న తీసుకునే మార్చి నెల జీతంతోపాటు అందిస్తారన్నారు. పాత బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలోకి జమ చేస్తారని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు మార్చి నెల వేతనం నుంచే డీఏ పెంపు వర్తిస్తుందని చెప్పారు. కరవు భత్యం పెంపు వల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.69.91 కోట్లు, ఏడాదికి రూ.838.87 కోట్ల చొప్పున భారం పడనుందని వివరించారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు నెలకు రూ.300 చొప్పున తాత్కాలికంగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఏడాదికి రూ.6.57 కోట్ల భారం ప్రభుత్వంపై పడనుందన్నారు. ఈ రెండూ కలిపి ప్రభుత్వంపై రూ.845.44 కోట్ల భారం పడుతుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనులు చేపట్టేందుకు పాత రేట్లకే ముందుకొచ్చిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి రూ.1244.36 కోట్లు మంజూరుకు పరిపాలన అనుమతి ఇస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు(ఏపీఈడిబి)కు స్వయం ప్రతిపత్తి కల్పించే ముసాయిదా బిల్లుని ఆమోదించినట్లు తెలిపారు.



రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ఎటువంటి భయాలు లేకుండా వివాదరహితంగా ఉండేలా చూడటానికి బోర్డుకు స్వయం ప్రతిపత్తి కల్పించే బిల్లు దోహదపడుతుందని మంత్రిమండలి భావించినట్లు పేర్కొన్నారు. ఏపీ ఈడీబీ చట్టం 2018 అనుసరించి స్టేట్ ఇన్వెస్టుమెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ), స్టేట్ ఇన్వెస్టుమెంట్ ప్రమోషన్ కమిటీలకు కూడా స్వయం ప్రతిపత్తి కల్పించేలా బిల్లు రూపొందించారని వివరించారు.

విశాఖ, తిరుపతిలలో ఎఫ్ఈసీలు

జీవీఎంసీ (గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలో కుటుంబ వినోద కేంద్రం (ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్-ఎఫ్ఈసీ) ఏర్పాటుకు ఎస్పీఐ సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్ (డెవలపర్)కు 33 సంవత్సరాలకు లీజు ప్రాతిపదికన 2.7 ఎకరాలను కేటాయించేందుకు జీవీఎంసీ కమిషనరుకు అనుమతి ఇస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుందని తెలిపారు. లీజు రూపంలో మొదటి ఏడాది రూ. 4.284 కోట్లు చెల్లించాల్సి వుంటుందని, ఏడాదికి 5 శాతం చొప్పున లీజు మొత్తాన్ని పెంచేలా ఒప్పందం కుదుర్చుకుంటారని చెప్పారు. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుని రూ. 25 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేసేలా ఒప్పందం కుదుర్చుకుంటారన్నారు. ప్రాథమికంగా ఏపీ టూరిజం కార్పోరేషన్(ఏపీటీడీసీ) దీని ఖర్చులను భరించి పర్యాటక ప్రాజెక్టుగా దీనిని నిర్వహిస్తుందని చెప్పారు. తిరుపతి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (తుడా) పరిధిలో ఎఫ్ఈసీ ఏర్పాటుకు అన్నమయ్య సర్కిల్‌లో 33 సంవత్సరాలకు లీజు ప్రాతిపదికన 3.72 ఎకరాలను ఎస్పీఐ సినిమాస్ కు కేటాయించేందుకు తుడా వైస్ చైర్మన్‌కు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లీజు రూపంలో మొదటి ఏడాది రూ. 3.265 కోట్లు చెల్లించేవిధంగా, ఏడాదికి 5 శాతం చొప్పున లీజు మొత్తాన్ని పెంచేలా ఒప్పందం కుదుర్చుకుంటారని వివరించారు. పీపీపీ పద్ధతిలో 25 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసేలా ఒప్పందం కుదుర్చుకుంటారని చెప్పారు. 23 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్, 80 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టులు, వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తారని, 6 మల్టీ ఫ్లెక్స్ స్క్రీన్లతో ఐమ్యాక్స్ థియేటర్, 3 స్టార్ల హోటల్ నిర్మిస్తారని వివరించారు. ఈ ప్రాజెక్టులో వారు ప్రతిపాదించిన రూముల కంటే ఎక్కువ సంఖ్యలో రూములను నిర్మించాలని సీఎం సూచించినట్లు తెలిపారు. దీని ఖర్చులను కూడా ఏపీటీడీసీయే భరించి పర్యాటక ప్రాజెక్టుగా దీన్ని నిర్వహిస్తుందని చెప్పారు.

42 నాన్ అమృత్ పట్టణాలలో మౌలిక సదుపాయాలు

ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టుల క్రింద ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టుమెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) చేపట్టిన అన్ని ప్రాజెక్టులకు పబ్లిక్ హెల్త్, మెడికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని సింగిల్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా నియమిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 42 నాన్ అమృత్ పట్టణాల స్థానిక సంస్థలలో మౌలిక సదుపాయాల సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వ్యయం కోసం రూ.4,188.71 కోట్లకు పరిపాలనా ఆమోదం లభించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1,116.99 కోట్లు, ఆయా పురపాలక సంస్థలు రూ.465.41 కోట్లు ఖర్చు చేస్తాయని, ఎక్స్ టెర్నల్ ఏజెన్సీలు రూ.2,066.31 కోట్లు చొప్పున ప్రాజెక్టుకు ఫైనాన్సింగ్ చేస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లయి అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (ఏపీయుడబ్ల్యూఎస్ఎస్ఎంఐపీ) కింద ఈ ప్రాజెక్టు చేపడతారని చెప్పారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ, ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరుకు ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టుమెంటు బ్యాంకుతో వివిధ ఒప్పందాలను చేసుకునే బాధ్యతను అప్పగిస్తూ మంత్రి మండలి తీర్మానించినట్లు తెలిపారు. యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ)లో కొత్తగా 350 పోస్టులను భర్తీ చేసేందుకు, అందులో 300 ఖాళీలను నేరుగానూ, మిగిలిన 50 ఖాళీలను అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాజధాని నిర్మాణం, రాష్ట్రంలో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టినందున ఎక్కడా అవినీతికి తావు లేకుండా చూసేందుకు ఏసీబీని బలోపేతం చేయాలని, జాయింట్ డైరెక్టర్ స్థాయి నుంచి కంప్యూటర్ ప్రోగ్రామర్ వరకు వివిధ స్థాయిల్లో ఈ నియామకాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందన్నారు. కృష్ణాజిల్లా గన్నవరంలోని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సీనియర్ సివిల్ జడ్జిల కోర్టు కోసం కొత్తగా 25 పోస్టులు మంజూరు చేస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుందని, ఇందులో సీనియర్ సివిల్ జడ్జి, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు వున్నాయని వివరించారు. శాసన సభాపతికి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌ని నియమించేందుకు వీలుగా ఒక పోస్టును సృష్టిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు, ముందుగా ఒక ఏడాది కాలం డిప్యుటేషన్ విధానంలో సమాచార, పౌర సంబంధాల శాఖ నుంచి భర్తీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. విజయవాడ విద్యాధరపురంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 92 సెంట్ల భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం సంచాం గ్రామంలోని 44.97 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు నిమిత్తం ఏపీఐఐసీకి ఉచితంగా అందిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసున్నట్లు మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు.

గుడ్‌ఫుల్ షోలో పాల్గొన్న మంత్రి తలసాని



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాంసం ఉత్పత్తిరంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు వచ్చే నెలలో వివిధ సంస్థల ప్రతినిధులు అంగీకారం తెలిపారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యపాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. దుబాయిలో జరుగుతున్న గుడ్‌ఫుల్ -2018 ట్రేడ్‌షోలో తెలంగాణ ప్రభుత్వం తరుపున పాల్గొన్న మంత్రి తలసాని నేతృత్వంలో పాల్గొన్న అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా ఇప్పటికే అనేక సంస్థలు, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయన్నారు.

టీడీపీ, బీజేపీ కలిసే ఉంటాయి

మంత్రి కామినేని శ్రీనివాస్



గుంటూరు, మేజర్‌న్యూస్: టీడీపీ-బీజేపీల అవినాభావ అనుబంధం వల్లే కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు వచ్చాయని, తద్వారా రాష్ట్రం అభివృద్ధి సాధించిందని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. అందుకే 2019 ఎన్నికల్లోనూ టీడీపీ-బీజేపీలు కలిసే పోటీచేస్తామని తెలిపారు. బుధవారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. "ప్రత్యేక ప్యాకేజీ కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన నిధుల విషయంలో టీడీపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. ఎన్నెన్ని నిధులు ఇచ్చామో ఏపీ బీజేపీ అధ్యక్షుడు హరిబాబు చెప్పిన లెక్కలు మాత్రమే నూరుశాతం వాస్తవాలు. లెక్కల సంగతి ఎలా ఉన్నా రాజకీయంగా టీడీపీ-బీజేపీలు ఎప్పటికీ కలిసే ఉంటాయి. వైసీపీతో బీజేపీ ఎన్నటికీ దోస్తీ కట్టబోదు." అని మంత్రి కామినేని చెప్పారు.

సీఎం సీటు కోసం జగన్ ముప్పతిప్పలు

మాజీ మంత్రి ఆనం



నెల్లూరు, మేజర్‌న్యూస్: సీఎం సీటు కోసం జగన్ ముప్పుతిప్పలు పడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. జగన్ రాజీనామాల డ్రామాలో ప్రజలు పడిపోరని ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా, ప్యాకేజీ గురించి మాట్లాడే స్థాయి రోజాకు లేదని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

బస్సుయాత్ర ప్రకటనతో టీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు

టీ-పీసీసీ అధికారప్రతినిధి నగేష్ ముదిరాజ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ బస్సు యాత్ర ప్రకటన ద్వారా, అధికార టీఆరెస్ పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని టీ-పీసీసీ అధికారప్రతినిధి నగేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ నేతలు, కాంగ్రెస్ బస్సుయాత్రను చూసి ఎంతగా బెంబేలెత్తిపోతున్నారో, ఆపార్టీ నేతల మాటలే తెలియజేస్తున్నాయన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఏవో అసత్యాలు చెప్పి, కాంగ్రెస్ బస్సుయాత్రను అభివృద్ధి నిరోధక యాత్రగా పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. నాలుగేళ్ల టీఆరెస్ ప్రభుత్వ వైఫల్యాలను బస్సు యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరిస్తుందని నగేష్ ముదిరాజ్ తెలిపారు. సచివాలయానికి రాని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కేసీఆర్ ఇటీవల చేయించిన సర్వేలోనే టీఆరెస్ పార్టీ అగ్ర నేతలు రానున్న ఎన్నికలలో ఓడిపోతారని వెల్లడయిందన్నారు. వికలాంగులు, వృద్దులు, వితంతులకు పెన్షన్, విద్యార్థులకు ఫీజు రీయంబర్ మెంట్ ఇవ్వడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని నగేష్ ముదిరాజ్ అన్నారు. గత మూడున్నర ఏళ్లలో మహిళలపై దాడులు పెరిగాయని, సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆయన అన్నారు. ప్రజా చైతన్య యాత్ర దిగ్విజయంగా కొనసాగనుందని నగేష్ ముదిరాజ్ అన్నారు.

'జాగృతి' సహకారంతో బాధితులు స్వదేశానికి రాక

తొలి విడుత తొమ్మిది మంది బృందం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కువైట్ ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్షలో ఏడు సంవత్సరాల అనంతరం పలువురు తెలంగాణ జాగృతి సహకారంతో స్వదేశానికి చేరుకున్నారు. కువైట్ ప్రభుత్వం ప్రకటించిన క్షమాబిక్ష ద్వారా స్వదేశానికి తిరిగి రావడానికి విమాన టికెట్ చార్జీలకు డబ్బులులేక ఇబ్బందులు పడుతూ కువైట్ లోనే ఆగిపోయిన ఏడుమందికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆర్థికసహాయాన్ని అందజేసింది. తెలంగాణ జాగృతి ద్వారా విమాన టికెట్లు కొనుగోలు చేసి అందజేయడం వల్ల కువైట్ నుండి మొదటి బృందం మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. కువైట్ నుండి వచ్చిన తొమ్మిది మందికి శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జాగృతి యువత అధ్యక్షులు కొరబోయిన విజయ్ , జాగృతి నాయకులు స్వాగతం పలికారు. కువైట్ నుండి వచ్చిన వారు తమ చేదు అనుభవాలను ఈసందర్భంగా మీడియాకు వివరించారు. స్వదేశానికి తిరిగి రావడానికి సహకరించిన ఎంపీ కవితకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. బాధితులు తమ తమ స్వస్థలాలకు వెళ్లేందుకు తెలంగాణ జాగృతి అన్ని ఏర్పాట్లు చేసింది.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : నీతి ఆయోగ్‌ను సాకుగా చూపి ప్రత్యేకహోదా ఇవ్వలేదని మంత్రి సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నామని సోమిరెడ్డి అన్నారు. 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా పొడిగించినందున ఏపీకి కూడా ప్రత్యేక హోదా ఇవ్వాలని మంత్రి సోమిరెడ్డి డిమాండ్ చేశారు. హోదా రాయితీలను ఇమని చెప్పి కేంద్రం మోసం చేసిందని మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. వైసీపీ నేతలు ఢిల్లీలో కాళ్లు పట్టుకుని ఇక్కడ ఫోజులు కొడుతున్నారని సోమిరెడ్డి మండిపడ్డారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని మంత్రి సోమిరెడ్డి అన్నారు.

ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్ర లేదు

ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్ర లేదని మంత్రి సోమిరెడ్డి అన్నారు. ధైర్యంగా ఓటేయమని కోరడం తప్పు కాదని సోమిరెడ్డి స్పష్టం చేశారు. బడ్జెట్‌ను భగవద్గీతతో పోల్చిన సాక్షి మీడియా ఇప్పుడు మేమేదో తప్పు చేశామంటున్నారని మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. నిధులు రాకపోతే నిలదీయాల్సింది కేంద్రాన్నా? టీడీపీనా? అని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్‌కు బీజేపీతో సంబంధం ఏంటని మంత్రి సోమిరెడ్డి అన్నారు.

విజయసాయిరెడ్డి తప్పుడు సలహాల వల్లే జైలుకు : విజయసాయి రెడ్డి



తప్పుడు సలహాల వల్లే జగన్ జైలుకెళ్లారని మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. విజయసాయిరెడ్డి రెచ్చిపోయి మాట్లాడుతున్నారని మంత్రి సోమిరెడ్డి మండిపడ్డారు. సీనియర్ ఐఏఎస్‌లు సతీష్‌చంద్ర, వెంకటేశ్వరరావుపై విజయసాయిరెడ్డి విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని సోమిరెడ్డి అన్నారు. జగన్ దురాశకు 12 మంది ఐఏఎస్‌లు కేసుల్లో ఇరుక్కున్నారని సోమిరెడ్డి విమర్శించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ దోపిడీ చేశారని సోమిరెడ్డి ఆరోపించారు.

అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి

సాధికార మిత్రలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. జన్మభూమిలో సాధికార మిత్రలు పాల్గొని విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. జన్మభూమిలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములయ్యారని సీఎం చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసం మనం సమావేశమయ్యామని చంద్రబాబు అన్నారు. జన్మభూమి- మా ఊరు స్ఫూర్తిదాయక కార్యక్రమన్నారు. జన్మభూమి తర్వాత ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమం సాధికారమిత్ర అని సీఎం వెల్లడించారు. సాధికారమిత్రలతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూట నలభై తొమ్మిది రూపాయలకే టీవీ, ఫోను, విడియో కాన్ఫరెన్సు సదుపాయాలు, కోటి కుటుంబాలకు విడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సదపాయం ప్రపంచంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌కి మాత్రమే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భూసార పరీక్ష లు చేయిస్తున్నామని, తెగులు ఉన్నాలేకున్నా ఒకప్పుడు పచ్చని పైర్లకు హానికరమైన క్రిమిసంహారక మందులు వెదజల్లేవారన్నారు. విశాఖలో ఈనెల 24 నుంచి 3 రోజుల పాటు సిఐఐ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో గతంలో ఎన్నడూ రానన్ని పరిశ్రమలు తమ హయాంలో వచ్చాయని చంద్రబాబు అన్నారు. ఆడపిల్లలపై అసభ్యంగా ప్రవర్తించడం, ర్యాగింగ్ చేయడం మంచిది కాదని, భూ కబ్జాలు, సైబర్ నేరాలు పెరిగాయని, మీరు ఇంటినుంచి బయటికి వెళితే మీ ఇంటికి ప్రభుత్వమే కాపలా కాస్తుందన్నారు. సీసీ కెమెరాలతో దొంగలు దొరికిపోతున్నారని, ఇష్టానుసారం ప్రవర్తిస్తే దొరికిపోతారని, ఆడపిల్లలు ధైర్యంగా తిరగాలన్నారు. రౌడీ షీటర్ల ఫొటోలన్నింటినీ ఆన్ లైన్‌లో పెడతామని, అటువంటి వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని, రౌడీలు అనేవాళ్లు రాష్ట్రంలో ఉండకూడదని చెప్పారు. ప్రమాదవశాత్తు చనిపోతే పరిహారం ఇస్తున్నామని, ఎస్సీలకు 75 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇస్తున్నామని, అనేక రాయితీలను ఇస్తున్నామని, రాష్ట్రంలో ప్రతికుటుంబ సమాచారం తన దగ్గర ఉంటుందన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆదాయం తీసుకువస్తామని, మీరు 35 ఇళ్లలో మనుషులు సాధికారత సాధించేందుకు తోడ్పడాలని, రూ. 10 వేల ఆదాయం కంటే తక్కువ ఉండకూడదన్నారు. ఒకప్పుడు 45శాతం మంది ట్యాక్సీలలో తిరిగేవారని, ఇప్పుడు 80శాతం ట్యాక్సీలను వినియోగించుకుంటున్నారని, మీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. మీ ఊరులో ఉన్న వనరులతో వస్తువులు తయారు చేయవచ్చని, మార్కెటింగ్ చేయవచ్చు. బ్రాండింగ్ మేము ఇస్తామన్నారు. ప్రతి స్వయం సహాయక మహిళ ఎంటర్ ప్రెన్యూర్ కావాలని, ఒక చిన్న హోటల్ లేదా దుకాణం నడపవచ్చని సూచించారు. ఆలోచనకు ఆకాశమే హద్దు అని, ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలని కోరారు. గ్రామంలో అందరి ఆరోగ్యం బాగుండాలంటే, నేనిచ్చే సంక్షేమ కార్యక్రమాలు సరిగ్గా అమలు జరుగుతున్నాయా లేదా మీరు చూడాలన్నారు. మీ ఇంటి ముందు దీపం వెలిగిందో నేను ఆఫీసునుంచి పర్యవేక్షించే సదుపాయం ఉందని, బాగా చదువుకున్న వారు గ్రామాలలో ఉన్నారని, మీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జన్మభూమి కమిటీలున్నాయని, మీ ఊరి నుంచి విదేశాలకు వెళ్లినవారున్నారని, ఇంటి లోంచి బయటికి రాకుండా మీ ఇంట్లో నుంచే మీ వాళ్లతో వీడియో కాన్ఫరెన్స్ చేస్తామన్నారు. ఎక్కడ ఉన్నా జన్మభూమిని మరచిపోకూడదని, ఈ నెల 21న ఈకార్యక్రమం ప్రారంభించామని, ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇక అయిపోయిందనుకోవద్దు. మళ్లీ నెలరోజులకు ఇదే తేదీన మళ్లీ సాధికారమిత్రలతో సమావేశమై సమీక్షిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలు మనం సృష్టించుకున్నవేనని, పేదలందరికీ తిండి పెట్టవచ్చి, కొందరు టీవీలలో, పత్రికల్లో తనకు వ్యతిరేక ప్రచారం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు. గర్భిణులకు సీమంతం కార్యక్రమం ప్రవేశపెట్టానని, గర్భిణులకు ఆత్మస్థైర్యం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పంచాయతీ మెంబర్లు అంతా కలసి గ్రామంలో గర్భిణులకు సీమంతం చేయాలని, అన్న ప్రాసన కార్యక్రమం చేపట్టింది కేవలం వారికి పౌష్ఠికాహారం అందించాలనేనని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పరిటాల సునీత, నారా లోకేశ్, పొంగూరు నారాయణ పాల్గొన్నారు.

నిజ జీవిత నాయకుడు కూడా గెలవాలి : కేటీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఈ రోజు రాజకీయ ఆరంగేట్రం చేస్తున్న ప్రముఖ నటుడు కమల్ హాసన్‌కు తెలంగాణ ఐటీ మంత్రి కే తారకరామారావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. కమల్ రాజకీయ పార్టీని ప్రకటిస్తున్న సందర్భంగా నేటి (బుధవారం) సాయంత్ర మదురైలో నిర్వహించబోతున్న సభకు తనను కూడా ఆహ్వానించారని కేటీఆర్ ట్విట్టర్‌లో తెలిపారు. రాజకీయాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా మదురైలో నిర్వహిస్తున్న సభకు నన్ను కూడా పిలిచినందుకు కమల్ హాసన్‌జీకి ధన్యవాదాలు. కమల్ హాసన్ జీ.. మదురైలో నిర్వహించనున్న పార్టీ ప్రకటన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. కానీ కొన్ని కారణాల వల్ల నేను రాలేకపోతున్నాను. మీ కొత్త ప్రయాణానికి గుడ్‌లక్. నిజ జీవిత నాయకుడు కూడా హిట్ అవ్వాలని ఆశిస్తున్నారు అని కేటీఆర్ ట్వీట్ చేశారు. 1987లో కమల్ నటించిన నాయకుడు చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయం అందుకుంది. సినిమాలాగే నిజ జీవిత నాయకుడు కూడా గెలవాలి అన్న ఉద్దేశంలో కేటీఆర్ పైవిధంగా ట్వీట్ చేశారు. భౌతికంగా నేను ఈ కార్యక్రమానికి రాలేకపోతున్నాను. కానీ, నూతన ప్రస్తానం విజయవంతం కావాలని ఆశిస్తున్నాను. నిజజీవితంలోనూ నాయకన్‌గా మీరు బాగా రాణించాలని కోరుకుంటున్నాను అని ట్వీట్ చేశారు.

రాష్ట్రానికి నంబర్ వన్ విలన్ చంద్రబాబే

వైసీపీ నేత పార్థసారధి

విజయవాడ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రయోజనాలను దగ్గరుండి మరీ నాశనం చేస్తున్న చంద్రబాబు నాయుడే నంబర్ వన్ విలన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పార్థసారధి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అన్యాయం చేసినా, నేడు బీజేపీ అన్యాయం చేస్తున్నా దీనికి కారణం చంద్రబాబేనని, అప్పుడు లేఖ రాసి రాష్ట్ర విభజనకు సహకరించారని, ఇప్పుడు ప్రత్యేక హోదా ఇవ్వొద్దని కేంద్రానికి వత్తాసు పలుకుతున్నాడని ఆయన విమర్శించారు. విజయవాడలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్థసారధి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సీనియర్ నాయకుడినని చెప్పుకుంటున్న చంద్రబాబు విశ్వసనీయతలో అధముడని ప్రత్యేక హోదా విషయంలో స్పష్టంగా అర్థమైందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకుండా అడ్డుకునేది ఒక్క చంద్రబాబేనని పార్థసారధి విమర్శించారు. హోదా కంటే ప్యాకేజీనే బెటర్ అని ఇన్నాళ్లు మభ్యపెట్టారని, ఎన్నికలు దగ్గరకు వస్తుండటంతో ఇప్పుడు మాట మారుస్తున్నారని అన్నారు. రాజధానిని రియల్ ఎస్టేట్‌గా మార్చి భూములు దోచుకున్నారని, తన స్వార్థం, కమీషన్ల కోసం పోలవరం ప్రాజెక్ట్ పనులు చేజిక్కించుకున్నారని పార్థసారధి వ్యాఖ్యానించారు. అఖిల సంఘం పేరుతో కొత్త డ్రామాలు ఎందుకు, హోదా కంటే ప్యాకేజీ మేలు అని చెప్పినప్పుడు అఖిలపక్షం గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. ప్యాకేజీ బావుంది అని అధికారిక మీడియాకి చెప్పే సమయంలో అఖిలపక్షం గుర్తుకు రాలేదా అని అన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రా లేక టీడీపీ సీఈవోనా అని ప్రశ్నలు సంధించారు. పవన్ కల్యాణ్ పేరుతో చంద్రబాబు మళ్లీ డ్రామాలు చేస్తున్నారన్నారు. ఇంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబును చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఇటువంటి ముఖ్యమంత్రి లేరని, అబద్ధాలు, మోసాలు, మాటలు మారుస్తున్న చంద్రబాబు వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పాలనలో ఏపీ సంస్కరణలు దేశానికే ఆదర్శం

- కేంద్ర అధ్యయన బృంద సభ్యుల ప్రశంస
- సుపరిపాలన సోపానం ఆర్టీజీ
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న వాస్తవిక సమాచార పరిపాలన వ్యవస్థ (రియల్ టైమ్ గవర్నెన్స్) విప్లవాత్మకమైనదని, వినూత్నమైనదని కేంద్ర బృందం ప్రశంసించింది. ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ మానవ వనరులు, శిక్షణ సంస్థ అనుబంధ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియల్ ట్రెయినింగ్ అండ్ మేనేజిమెంట్ ప్రతినిధులు బాపట్లలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతూ అందులో భాగంగా మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీని పరిశీలించారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి తమ అనుభవాలను వివరించారు. తంతి, తపాలా శాఖ పర్సనల్ ట్రెయినింగ్ విభాగం సెక్షన్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనలో పారదర్శకత దిశగా తీసుకొచ్చిన ఇ–గవర్నెన్స్, సీఎం కోర్ డ్యాష్ బోర్డు తనవెంతో ఆకట్టుకుందన్నారు. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అద్దంపడుతున్నాయని ప్రశంసించారు. ఆర్టీజీ ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పర్యవేక్షించడం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. సమాచార, ప్రసార శాఖ సెక్షన్ ఆఫీసర్ జ్యోతి స్వరూప్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరిపాలన దేశానికే ఆదర్శమన్నారు. పరిపాలనలో వివిధ విభాగాలను కోర్ డ్యాష్ బోర్డు నుంచి పర్యవేక్షిస్తూ చంద్రబాబు మార్గదర్శనం చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాల ఫలాలు సామాన్యుడికి సైతం అందుబాటులోకి తేవడానికి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని భారత ప్రభుత్వం నుంచి ఏపీలో పరిపాలనపై అధ్యయనానికి వచ్చిన ఓఎస్డీ మహ్మద్ అష్రాఫ్ అన్నారు. మరో అధికారి పరాస్ సర్వారియా మాట్లాడుతూ సెన్సర్ల ద్వారా వీధిదీపాల నిర్వహణ అద్భుతమన్నారు. పరిపాలనా సంస్కరణల అధ్యయనానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకొని మంచి అనుభవాలను గడించామని భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ విభాగ అధికారి సంజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలే ముందు అనే విధానంతో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ద్వారా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తున్న తీరు తనవెంతో ప్రభావితం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అధికారి వెంకటరాఘవన్ కొనియాడారు. రక్షణ శాఖలో పనిచేస్తున్న అధికారి కరుణేశ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆకర్షణీయంగా వుందని, అతి తక్కువ కాలంలో సచివాలయం నిర్మించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదక్షతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ పరిపాలనలో పాదదర్శకత ద్వారా ప్రజల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై 85శాతం సంతృప్తి సాధించడం తమ లక్ష్యమని, రియల్ టైమ్ వ్యవస్థ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ఉత్తమ పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక పరిపాలన అధ్యయనానికి వచ్చిన కేంద్ర బృంద సభ్యులను అభినందించారు. ఇదిలా ఉంటే ఆర్టీజీ విశేషాలను సీఎంఓలోని ఎన్.ఐ.సీ విభాగం టెక్నికల్ డైరెక్టర్ ఓఎస్డీ మోహన కృష్ణ వారికి పరిచయం చేశారు.

ఆర్టీసికి ప్రభుత్వం చేసిందేమీ లేదు

టీ–పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆర్టీసి నష్టాలలో కొనసాగుతుందని చెప్పి, 2016 - 2017 బడ్జెట్ లో 670కోట్లు కేటాయిస్తామని చెప్పి, కేవలం 260కోట్లు మాత్రమే విడుదల చేశారని టీ–పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. నుండి ఒక మెమోరాండం ఉత్తం కుమార్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఆర్టీసికి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన మేలు చేయకపోగా, గొప్పలు పోతుందని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆర్టీసికి చెందిన ఐఎన్‌టీయూసీ యూనియన్ టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి మల్లురవి నేతృత్వంలో ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్టీసి ఉద్యోగులకు ఇప్పటి వరకు కొత్త వేతన సవరణ ప్రకటించలేదని మల్లురవి తెలిపారు. కండక్టర్ ,డ్రైవర్,ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదన్న ఆయన, ఆర్టీసి ఉద్యోగులను సస్పెండ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారని కానీ ఇంతవరకు జరగలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి ఉద్యోగులు కీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. సకల జనుల సమ్మె లో పాల్గొన్న కాలాన్ని ఆర్టీసి ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులుగా పరిగణిస్తామని చెప్పి, ఇప్పటి వరకు అమలు చేయలేదని మల్లురవి విమర్శించారు. ఆర్టీసి గుర్తింపు యూనియన్ ఎన్నికలలో గెలిచిన ప్రస్తుత యూనియన్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ, కార్మిక ప్రయోజనాలను విస్మరిస్తోందని విరుచుకుపడ్డారు. ఆర్టీసి ఏఐటీయూసీ నాయకుడు అబ్రహం మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులకు అడగకుండానే జీతాలు పెంచుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని,కానీ ఇంత వరకు పెంచిదిలేదన్నారు. సకల జనుల సమ్మె కు సంబంధించి వేతనంతో కూడిన సెలవుల హామీ ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

టీడీపీని బీజేపీలో విలీనం చెయాలి

వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని



విజయవాడ, మేజర్‌న్యూస్: కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారిన చంద్రబాబు తన తెలుగుదేశం పార్టీని బీజేపీతో విలీనం చెయ్యాలని వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. కేసులకు భయపడి ప్రత్యేక హోదా అంశాన్ని తాకట్టుపెట్టిన చంద్రబాబు ఇప్పుడు కొత్తనాటకాలు మొదలుపెట్టారని విమర్శించారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. "కుట్రలు, కుతంత్రాలు చంద్రబాబుకు వెన్నతో పెట్టినవిద్య. ఆయన చెప్పేదొకటి, చేసేదొకటి. ఓటుకు కోట్లు కేసులో పట్టుబడ్డ తర్వాత కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారారు. ప్రత్యేక హోదా సాధన దిశగా వైఎస్ జగన్ చేసిన ప్రకటనతో చంద్రబాబుకు దిమ్మతిరిగింది. ఏం చెయ్యాలో అర్థంకాని స్థితితో తన పార్ట్‌నర్ పవన్ కల్యాణ్‌ను తెరపైకి రప్పించారు. రకరకాల ప్రకటనలు చేయిస్తూ ప్రజలను గందరగోళంలోకి నెట్టాలని చూస్తున్నారు. బాబుకు కావాల్సిందల్లా అధికారం. అందుకోసం ఆయన ఎంతకైనా దిగజారుతారనే చరిత్ర ఉండనేఉంది. వీళ్ల కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌కు పట్టినగతే తెలుగుదేశం, బీజేపీలకూ తప్పదు." అని కొడాలి నాని అన్నారు.

చంద్రబాబు కొత్తరాగం

వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి, మేజర్‌న్యూస్: ప్రత్యేక హోదా వద్దు ప్యాకేజీ చాలన్న సీఎం చంద్రబాబుకు నాలుగేళ్ల తర్వాత జ్ఞానోదయం అయిందని వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచందర్రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా కావాలంటూ ఇప్పుడు చంద్రబాబు కొత్తరాగం అందుకున్నారని విమర్శించారు. హోదా చాంపియన్ వైసీపీయేనని తెలుసుకుని కొత్త డ్రామాలు మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన సమయంలో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా ఆఖరివరకు ఇలాగే వ్యవహరించారని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలకే ఢిల్లీలో దిక్కులేదు, అఖిల సంఘాన్ని ఎవరు పట్టించుకుంటారని అన్నారు. బీజేపీ మీతో ఉండబోమని తెగేసి చెప్పినా నాతోనే ఉండాలని సిగ్గులేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తన మిత్రపక్ష నాయకుడు చంద్రబాబును ఒప్పించలేని పవన్ కళ్యాణ్‌కు ఇతర రాష్ట్రాల ఎంపీల మద్దతు సాధించడం సాధ్యమా అని ప్రశ్నించారు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానానికి ఎవరు ముందుకు వచ్చినా, రాకపోయినా పట్టించుకోబోమన్నారు. మార్చి 21న పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టితీరుతారని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు

ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ మాట తప్పింది: మందకృష్ణ

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ మాట తప్పిందని మంద కృష్ణ అన్నారు. సీఎం కేసీఆర్, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని మందకృష్ణ స్పష్టం చేశారు. జగదీష్‌రెడ్డి ఇంటి ముందు విద్యుత్ శాఖ మంత్రి అనే ఉందని.. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అని లేదని మందకృష్ణ విమర్శించారు. జగదీష్‌రెడ్డి బోర్డు మార్చకపోతే అడ్డుకుంటామని మందకృష్ణ హెచ్చరించారు.

రాష్ట్రంలో జలక్రీడలకు ప్రోత్సాహం అందిస్తాం

సీఎం చంద్రబాబును కలిసిన స్విమ్మింగ్ విజేతలు



అమరావతి, సూర్య క్రీడా ప్రతినిధి : ఇండో–కజక్ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్ జట్టును ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును స్విమ్మింగ్ విజేతలు పతకాల గ్రహీతలు కలిశారు. ఈనెల 8 నుంచి 12 వ తేదీదాకా అల్మాటి లో స్విమ్మింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు పతకాల పంట పండించారు. క్రీడాకారులు జి సురేష్‌కు 3 స్వర్ణ, ఒక కాంస్యం. మండవ రాధికకు 5 స్వర్ణ పతకాలు. పి. ఈశ్వరరావుకు మూడు స్వర్ణాలు, 3 రజత పతకాలు. జి. రవితేజకు 4 స్వర్ణాలు, 2 రజత పతకాలు. 3 రజత, 2 కాంస్యపతకాలను గెల్చుకున్న ఎల్ వేణుబాబు, ఎన్ బాజీకి 2 రజత పతకాలు. పి. నాంచారమ్మకు ఒక స్వర్ణం, ఒక రజతం, ఒక కాంస్యం. ఎస్. కె. ఖాజా మొహియుద్దీన్ కు 4 స్వర్ణాలు, ఒక రజతం లభించాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో జలక్రీడలను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

వనపర్తి జిల్లాలో విషాదం

రెండు కార్లు ఢీకొని 9 మంది మృతి



కొత్తకోట : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట వద్ద బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు ఢీకొని 9 మంది మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న మరో కారుపైకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో రెండు కార్లలో మొత్తం 11 మంది ఉన్నట్లు సమాచారం. ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందగా.. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. క్షతగాత్రులు మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. కనిమెట్ట వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతుల్లో కర్నూలు నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన సూరిబాబు(30) ఉన్నారు. ఇదే కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు మహిళలను గుర్తించాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్తున్న కారులో ఆత్మకూరు మండలం మస్తిపురం గ్రామానికి చెందిన మల్లేష్(30), కొత్తకోట మండలం అజకొల్ గ్రామానికి చెందిన రాజు(25), ఆత్మకూర్ మండలం మూలమల్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు(25), డ్రైవర్ వీరయ్య(25) మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయండి

ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణకు అడ్డుకట్టవేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారి నుంచి భారీ ఎత్తున అపరాధ రుసుము వసూలు చేయాలన్నారు. హోమ్, ఆర్అండ్‌బి, వైద్య, ఆరోగ్య, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సచివాలయంలోని తన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సీఎస్ దినేష్ కుమార్, రాష్ట్రంలో జిల్లాల వారీగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలన్నారు. ఇందుకోసం ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు వాహనాల వేగం వల్లే జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగిన ఫొటోలను అందరికీ కనపించేలా ఏర్పాటు చేయాలన్నారు. ఫొటోల ప్రదర్శనతో రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. అదే సమయంలో హెల్మెట్లు, షీట్ బెల్టులు ధరించని వారితో పాటు మద్యం తాగి వాహనం నడిపే వారి నుంచి భారీ ఎత్తున అపరాధ రుసుములు వసూలు చేయాలని సీఎస్ ఆదేశించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తరుచూ శిథిలమైన రోడ్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆర్ బి అధికారులను ఆదేశించారు. అతివేగం నివారణకు స్పీడ్ గన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు రాష్ట్రంలో రోడ్డు సేఫ్టీ ఫండ్ కోసం రూ.10 కోట్ల కేటాయింపునకు సమావేశం ఆమోదం తెలిపింది. ఆ మొత్తంలో రూ.2.11 కోట్లను కలెక్టర్ల అధ్యక్షతన ఉన్న జిల్లా స్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీల వినతి పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, వైద్య, ఆరోగ్య, మున్సిపల్ శాఖలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో రూ.8 కోట్లను రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాల కొనుగోలుకు వినియోగంచనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు అనురాధ, నీరబ్ కుమార్ ప్రసాద్, పూనం మాలకొండయ్య, ట్రాన్స్ పోర్టు కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐసీసీలో ఐటీ కాంగ్రెస్ ఘనంగా ముగింపు

ముగింపు వేడుకల్లో మెరిసిన దీపిక




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగరంలోని హెచ్ఐసీసీలో ప్రపంచ ఐటీ కాంగ్రెస్ సదస్సు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి కేటీఆర్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె హాజరయ్యారు. మూడు రోజుల పాటు హెచ్ఐసీసీ వేదికగా ఈ సదస్సు జరిగింది. వివిధ దేశాల నుంచి ఐటీ కాంగ్రెస్‌కు హాజరైన అందరికీ మంత్రి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే ఏడాది ప్రపంచ ఐటీ కాంగ్రెస్ సమావేశం ఆర్మేనియాలో జరగనుంది. దీంతో ఆర్మేనియాకు సదస్సు నిర్వహణ బాధ్యతలను ప్రపంచ ఐటీ కాంగ్రెస్ అప్పగించింది. అనంతరం హైదరాబాద్ - తైవాన్ సిటీ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది.

కుంగుబాటు అంటువ్యాధిః దీపిక

మూడో రోజైన బుధవారం ఈ సదస్సుకు ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకొణె హాజరయ్యారు. మానసిక దృఢత్వంపై ఆమె మాట్లాడారు. మానసిక ఆనందంపై పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కుంగుబాటు ప్రపంచ వ్యాప్తంగా ఓ అంటువ్యాధిలా మారుతోందని దీపిక ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక చైతన్యంతోనే కుంగుబాటుకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ తాను ఒంటరిననే భావనను దరిచేరనీయకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం మనతో కలిసి ఉండేవారు ఏం చెబుతున్నారో, వాళ్లలో వస్తోన్న మార్పులేమిటో గమనిస్తూ ఉండాలని, వారిలోని చిరాకను గమనించి, కుంగుబాటు లక్షణాలను గుర్తించి వారికి అండగా నిలవాలని అన్నారు. క్లిష్ట సమయాల్లో తన అమ్మ అండగా నిలిచారని ఈ సందర్భంగా దీపిక గుర్తు చేసుకున్నారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగ నిపుణులు హాజరయ్యారు. ఐటీ రంగంలో వస్తోన్న కీలక పరిణామాలపై చర్చిస్తున్నారు. ఈ సద్సుకు సోమవారంనాడు హ్యూమనాయిడ్ రోబో సోఫియా కూడా హాజరై తనదైన శైలిలో మాట్లాడి అందరినీ అబ్బురపరిచిన సంగతి తెలిసిందే.

ఉన్నత విద్యతోనే సమాజాభివృద్ధి

ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కరూ ఉన్నతవిద్యను అభ్యసించినపుడే సమాజాభివృద్ధి సాధ్యమని ఇంటర్నేషన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. పేద విద్యలందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను స్థాపించి, ప్రభుత్వ విద్యరంగాన్ని బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న చర్యలపై ఉప్పల శ్రీనివాస్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు. యాదాద్రి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సరస్వతిమాత విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా దానికున్న ప్రాముఖ్యతలను ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ముస్యాల పత్తయ్య, కోశాధికారి పబ్బ చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్వీ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రఘు గంగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పెరుగుతున్న అరాచకం

జమాఅతె ఇస్లామీ హింద్ ఆందోళన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో శాంతిభద్రతల పరిస్థితి నానాటికి దిగజార్చి ప్రజాస్వామిక వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షులు మౌలానా జలాలుద్దీన్ అందోళన వ్యక్తంచేశారు. రాజస్థాన్ లో ఒక ముస్లిం కూలివాడిని అమానుషంగా చంపి తగులబెట్టిన సంఘటనలో దోషిని అరెస్టు చేసిన తర్వాత, అరెస్టును నిరసిస్తూ జరిగిన ప్రదర్శనలు చూస్తే దుర్మార్గపు హత్యలకు వత్తాసు పలికే సంఘటితమైన రాజకీయశక్తి పనిచేస్తున్నట్లు అర్థమవుతుందని ఆయన తెలిపారు. ముస్లిములకు, క్రైస్తవులకు, ఆదివాసీ, దళిత సముదాయాలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరంతర హింస తగ్గుముఖం పట్టిన సూచనలేవీ కనబడడం లేదన్నారు. దేశంలో ఫాసిస్టు శక్తులు మతపరంగా ప్రజలను చీల్చడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. పాసిస్ట్ ఎజెండాకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాస్ గంజ్‌లో ముస్లిములకు వ్యతిరేకంగా రెచ్చగొట్టిన హింసాకాండ ఉదాహరణ అని పేర్కొన్నారు. త్రిపుల్ తలాక్ విషయంలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన, లోక్ సభ ఆమోదించిన బిల్లు (ది ముస్లిం విమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆఫ్ మ్యారేజ్) బిల్లు 2017 అనవసరమైనదనీ, ఈ బిల్లు ఇస్లామీ షరిఅత్ కు, మహిళల హక్కులకు కూడా వ్యతిరేకమని జమాఅత్ భావిస్తోందన్నారు. ఈ బిల్లు భారత రాజ్యాంగంలోని అధికరణ 25కు వ్యతిరేకమైనది. అధికరణ 25 దేశప్రజలకు మతస్వేచ్ఛను ఇచ్చింది. అలాగే కేంద్రం తీసుకొస్తున్న త్రిపుల్ తలాక్ చట్టం ఇటీవల భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కూడా ఇది విరుద్ధమైనది. బిల్లులోని అధికరణ 5లో విడాకులివ్వబడిన భర్త భార్యకు, పిల్లలకు పోషణ కోసం భరణం ఇవ్వాలని పేర్కొన్నారు, కాని త్రిపుల్ తలాక్ ఇచ్చిన భర్తకు జైలు శిక్ష విధించిన తర్వాత విడాకులిచ్చిన భార్యకు, పిల్లలకు భరణం ఎలా చెల్లిస్తాడు, మూడేళ్ళు జైలు శిక్ష అనుభవించిన తర్వాత ఆ భర్త తిరిగి తన భార్యతో కలిసి సంతోషంగా కాపురం చేస్తాడని ఎలా భావించగలం అని ఆయన ప్రశ్నించారు. బాబరీమస్జిద్ కూల్చివేత జరిగి 25 సంవత్సరాలు గడిచిపోయాయన్నారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఆ రోజు చీకటి రోజు అని పేర్కొన్నారు. ఈ మస్జిద్ కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది. సుప్రీంకోర్టులో అనుకూలమైన తీర్పు వస్తుందని జమాఅత్ ఆశిస్తోందన్నారు. జమఅతె ఇస్లామీ హింద్, ముస్లిం పర్సనల్ లా బోర్డు, భారత ముస్లిమ్ సముదాయం అందరూ కోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జమాఅతె ఇస్లామీహింద్ జాతీయ కార్యదర్శి ఇంజనీర్ సలీమ్, జమాఅతె ఇస్లామీహింద్ తెలంగాణ ఒడిషా రాష్ట్రాల అధ్యక్షులు హామిద్ ముహమ్మద్ ఖాన్, రాష్ట్ర మీడియా కార్యదర్శి డాక్టర్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు

సంపాదకీయం

editpage@suryaa.com

"ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఇప్పుడు సమస్యల ఊబిలో నిలువునా కూరుకుపోయింది. ఆ సమస్యలు చాలా వరకు ఆ పార్టీ స్వయంకృతమేననాలి. అఖండ విజయంతో కేజ్రీవాల్‌లో గర్వం, అహంభావం పెరిగిపోయిన సూచనలు కనిపించాయి. ప్రస్తుత ప్రధాన కార్యదర్శికి ముందు ఉన్న అధికారిపై కూడా సిఎంఒ ఆరోపణాస్త్రాలు సంధించింది. అప్పటి సిఎస్ మెట్రో రైలు చార్జీల హెచ్చింపుపై పునఃపరిశీలన జరపాలన్న ముఖ్యమం త్రి ఆదేశాన్ని ఖాతరు చేయలేదని, ముఖ్యమైన సమావేశాలకు గైర్‌హాజరయ్యా రని సిఎంఒ ఆరోపించింది. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి అన్షు ప్రకాష్ తనపై దాడి జరిపారని ఆరో పించిన ఇద్దరు ఆప్ ఎంఎల్ఎలు అమానతుల్లా ఖాన్, ప్రకాష్ జర్వాల్‌లను పోలీసులు అరెస్టు చేయగా వారిని ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ షెఫాలీ బర్నాలా టాండన్ జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. ఢిల్లీలో అధికారంలో ఉన్నది కూడా రెండు ప్రభుత్వాలు. కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో గల రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో నెలకొన్న రాజకీయ శత్రుత్వం చాలా కాలం క్రితమే రచ్చకెక్కింది. బహుశా అందుకేనేమో ఏ అంశంపైనైనా తమ పంతం వీడడం వాటికి కష్టం అవుతున్నది. నిత్యం తగవులాడుతుండే రెండు ప్రత్యర్థి పార్టీల మధ్య చిక్కుకుని అధికార యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సంబంధిత వ్యక్తులలో ఎవ్వరూ ఈ ప్రతిష్టంభనను నివారించే ఉద్దేశాన్ని ఏమాత్రం కనబరచకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పరిస్థితులు చాలా త్వరగా ముదిరి పాకాన పడుతున్నాయి. మరీ అతిగా ఫిర్యాదు చేస్తుంటుందనే అప్రతిష్ఠను ఆప్ మూట కట్టుకుంటున్నది."

ఆప్ తీరు మారదా?

ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఇప్పుడు సమస్యల ఊబిలో నిలువునా కూరుకుపోయింది. ఆ సమస్యలు చాలా వరకు ఆ పార్టీ స్వయంకృతమేననాలి. ఆ ఊబిలో నుంచి బయట పడేందుకు పార్టీ రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తాను ఎదుర్కొంటున్న సమస్యలకు నెపాన్ని ఇతరులపైకి నెడుతోంది. అసలు ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవహరణ తీరులో మార్పు వచ్చే సూచనలు ఏమీ కనిపించడం లేదు. పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వైఖరికి తగినట్లుగానే ఆప్ నేతల చర్యలు కూడా ఉంటున్నాయి. 'అవినీతి వ్యతిరేక భారతం' (ఇండియా ఎగెనిస్ట్ కరప్షన్) పేరిట అన్నా హజారేతో కలసి జన్ లోక్‌పాల్ బిల్లు కోసం ఉద్యమం సాగించిన అరవింద్ కేజ్రీవాల్ బాగా పేరు గడించారు. అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న సమైక్య ప్రగతిశీల కూటమి (యుపిఎ) ప్రభుత్వం లోక్‌పాల్ బిల్లు తీసుకురావడానికి వాగ్దానం చేయడంతో వారు తమ పోరాటంలో విజయం సాధించినట్లయింది. అయితే, వేరే ఆలోచనలతో ఉన్న కేజ్రీవాల్ తనకు గురుతుల్యుడైన అన్నా హజారే మాటలు పెడచెవిన పెట్టి ఆమ్ ఆద్మీ పార్టీ స్థాపనతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆ సమయంలో ఢిల్లీ శాసనసభకు జరిగిన ఎన్నికలలో కేజ్రీవాల్ పోటీ చేశారు. అయితే, ఆ ఎన్నికలలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీలు వేటికీ పూర్తి ఆధిక్యం లభించలేదు. కాని, చెప్పుకోదగిన సంఖ్యలో సీట్లు లభించిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు కూడా గడవక ముందే ఏవో కారణాలతో కేజ్రీవాల్ రాజీనామా చేశారు. కొంత కాలం లెఫ్టినెంట్ గవర్నర్ పాలన సాగిన తరువాత ఢిల్లీ శాసనసభకు మళ్లీ ఎన్నికలు జరిగినప్పుడు వోటర్లు ఆమ్ ఆద్మీ పార్టీకి తిరుగులేని విజయం అందించారు. శాసనసభలోని 70 స్థానాలకు 67 స్థానాలలో ఆప్‌కు విజయం లభించింది. బిజెపికి మూడు సీట్లు మాత్రమే దక్కగా కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. ఈ అఖండ విజయంతో కేజ్రీవాల్‌లో గర్వం, అహంభావం పెరిగిపోయిన సూచనలు కనిపించాయి. కేజ్రీవాల్ రెండవ సారి ఢిల్లీ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు నుంచే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ పట్ల, కేంద్ర ప్రభుత్వం పట్ల ఘర్షణ వైఖరిని అనుసరించసాగారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మారినా పరిస్థితి యథాతథంగానే ఉంటున్నది. తాజాగా దేశ రాజధాని నగరంలో చోటు చేసుకున్న ఒక సంఘటన ఈ విషయాన్ని మరింతగా నిర్ధారిస్తోంది. అంతే కాదు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వానికి, రాష్ట్ర అధికార యంత్రాంగానికి మధ్య ఘర్షణ శ్రుతి మించుతోందా అనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత అధికారి అయిన ప్రధాన కార్యదర్శి (సిఎస్) తనపై శాసనకర్తలు దాడి జరిపారని ఆరోపించారు. సాక్షాత్తు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శే ఇటువంటి ఫిర్యాదు చేయడం బహుశా ప్రప్రథమం కావచ్చు. సంబంధిత శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి ఆయన ఆరోపణలను ఖండించారు. ఆప్ సభ్యులు పలువురు ప్రతిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైనే తమ వంతుగా ఫిర్యాదులు దాఖలు చేశారు. ఆ ఆరోపణలు, ప్రత్యారోపణలపై న్యాయస్థానం తీర్పు ఇంకా వెలువడవలసి ఉన్నది. ముందే చెప్పుకున్నట్లు ఆప్, అధికార యంత్రాంగం మధ్య సంఘర్షణలకు సుదీర్ఘ చరిత్రే ఉన్నది. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు మాసాల లోపే లెఫ్టినెంట్ గవర్నర్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిని నియమించడాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) బాహాటంగా ఆక్షేపించింది. ప్రస్తుత ప్రధాన కార్యదర్శికి ముందు ఉన్న అధికారిపై కూడా సిఎంఒ ఆరోపణాస్త్రాలు సంధించింది. అప్పటి సిఎస్ మెట్రో రైలు చార్జీల హెచ్చింపుపై పునఃపరిశీలన జరపాలన్న ముఖ్యమంత్రి ఆదేశాన్ని ఖాతరు చేయలేదని, ముఖ్యమైన సమావేశాలకు గైర్‌హాజరయ్యారని సిఎంఒ ఆరోపించింది. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్షు ప్రకాష్ తనపై దాడి జరిపారని ఆరోపించిన ఇద్దరు ఆప్ ఎంఎల్ఎలు అమానతుల్లా ఖాన్, ప్రకాష్ జర్వాల్‌లను పోలీసులు అరెస్టు చేయగా వారిని ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ షెఫాలీ బర్నాలా టాండన్ జ్యుడీషియల్ కస్టడీకి పంపారు.

ముఖ్యమైన పలు శాఖలకు సారథ్యం వహిస్తున్న కనీసం మరి అర డజను మంది ఐఎఎస్ అధికారులతో కూడా ఆప్ ప్రభుత్వం బాహాటంగా ఘర్షణ వైఖరి అనుసరించింది. 2015 డిసెంబర్‌లో ఇద్దరు ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేసినప్పుడు 200 మందికి పైగా అధికారులు సామూహికంగా సెలవులో వెళ్లారు.

అలా సస్పెండ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదనే కారణంతో వారి సస్పెన్షన్‌ను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ రద్దు చేసింది. పర్యవసానంగా రాష్ట్ర ప్రభుత్వానికి, లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి మధ్య అప్పటికే పెరుగుతున్న అగాధం హోమ్ మంత్రిత్వశాఖ చర్యతో మరింత పెరిగింది. ఈ సందర్భంగా ఒక అంశాన్ని పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వానికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య ఢిల్లీ పాలనా వ్యవస్థలో అధికారం పంపకంలో అంతర్గతంగా సమస్య ఉందన్నది వాస్తవం. ఈ వైరుధ్యం గతంలో కూడా బయటపడింది.

కాని అప్పటి విరోధులు – ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్, కేంద్ర హోమ్ శాఖ మాజీ మంత్రి ఎల్‌కె అద్వానీ – విజ్ఞతతో వ్యవహరించారు. సమంజసమైన కార్యనిర్వాహక సంబంధాలను వారు విజయవంతంగా సాగించారు. వారు ఇద్దరు తమ మధ్య గల విభేదాలను అదుపు తప్పనివ్వలేదు... పాలననూ స్తంభించనివ్వలేదు.

కాగా, ప్రస్తుత కాలం భిన్నమైనది. ఢిల్లీలో అధికారంలో ఉన్నది కూడా రెండు ప్రభుత్వాలు. కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో గల రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో నెలకొన్న రాజకీయ శత్రుత్వం చాలా కాలం క్రితమే రచ్చకెక్కింది. బహుశా అందుకేనేమో ఏ అంశంపైనైనా తమ పంతం వీడడం వాటికి కష్టం అవుతున్నది. నిత్యం తగవులాడుతుండే రెండు ప్రత్యర్థి పార్టీల మధ్య చిక్కుకుని అధికార యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సంబంధిత వ్యక్తులలో ఎవ్వరూ ఈ ప్రతిష్టంభనను నివారించే ఉద్దేశాన్ని ఏమాత్రం కనబరచకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. పరిస్థితులు చాలా త్వరగా ముదిరి పాకాన పడుతున్నాయి. మరీ అతిగా ఫిర్యాదు చేస్తుంటుందనే అప్రతిష్ఠను ఆప్ మూట కట్టుకుంటున్నది. ఇది ఆ పార్టీకి గాని, వారికి అధికారానికి తెచ్చిన ప్రజలకు గాని మేలు చేయడం లేదు. ఇక చివరగా ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపేందుకు ఒక మార్గాన్ని ఆమ్ ఆద్మీ పార్టీయే అన్వేషించవలసి ఉంటుంది.

ప్రత్యేక ఉచ్చుతో బిజెపికి చిచ్చు?

కునిరెడ్డి శ్రీనివాస్ - హైదరాబాద్

- ఆంధ్ర రాజకీయాలలో మళ్లీ హోదాను తెరపైకి
- జనసేన సారథ్యంలో కొత్త వేదిక ఏర్పాటు
- మేధావులను బరిలోకి దింపిన పవన్ కళ్యాణ్
- రాష్ట్ర పరిస్థితిపై కమలనాథుల నాథులలో కలకలం
- 2019లో ఏపి పీఠం ఎవరి పరం?



రాజకీయం ఇలా మాత్రమే చేయాలని ఎక్కడా రాయలేదు కాబట్టి ఎలా చేసినా అది రాజకీయం కిందే వస్తుందని జనసేనాని అభిప్రాయం కావచ్చు. అందులో మనం తప్పుపట్టడానికి ఏమీ లేదు. కానీ వ్యక్తుల ప్రయివేటు బ్రతుకులు వారి వారి సొంతం.. పబ్లిక్ లో నిలబడితే ఏమైనా అంటాం .. శ్రీశ్రీ గారు చెప్పారు. పవన్ లెక్కలో ఎంత వాస్తవముందో శ్రీశ్రీ ముక్కలో కూడా అంతే వాస్తవముంది. కొత్తగా రాజకీయం చేయడం అంటే ప్రత్యర్థులను పొగడటం కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రాజకీయంగా తలపండిన చాలా మంది ఇదే మాటను నొక్కి వక్కాణించినా నాదారి రహదారి అంటూ ముందుకు దూసుకు వెళ్తానంటున్నాడు జనసేనాని. పైపెచ్చు నా రాజకీయం ఇప్పుడే మీకు అర్థంకాదనీ, నా మార్గానికి అడ్డుపడినా, నన్ను విమర్శించినా నేను తలదించుకుని ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాననీ కూడా అన్నారు. ఇదంతా చూస్తూ సోషల్ మీడియా నుండి రకరకాల కామెంట్లు హల్‌చల్ చేస్తు న్నాయి. వాటిని పెద్దగా పరిగణనలోనికి తీసుకోవాల్సిన అవసరం లేన్నట్టుగా పవన్ ప్రసంగాల నుంచి తెలుస్తున్నది. కొత్త తరహా రాజకీయాలకు తెరలేపిన పవన్ కల్యాణ్ జనసేన పార్టీతో తెలుగురాష్ట్రాల్లో పూర్తి స్థాయి రాజకీయ యాత్ర లకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని మూడు రోజులపాటు తెలంగాణ జిల్లాల్లో పర్యటించి చివరి రోజున కార్యకర్తల సమావేశముతో మొదటియాత్ర ముగిసిందనిపించారు.

2014 ఎన్నికలలో రాజకీయంగా పురుడు పోసుకున్న జనసేన కేవలం తెలుగుదేశం, బిజెపిలకు మద్దతుదారుగా మాత్రమే ప్రచారంలో పాల్గొన్నది. ప్రశ్నించడం కోసమే వచ్చాను అంటూ నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. అంతకుమించి ప్రత్యక్ష రాజకీయాల్లో ఎక్కడా పోటీ చేయలేదు. ఎన్నికల అనంతరం దాదాపు మూడేళ్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిశితంగా గమనించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలు అమలు పట్ల ప్రత్యక్ష యుద్ధానికి తలపడ్డట్టు అనిపించింది. ఆనేపథ్యంలోనే అనంతపురం నుండి కాకినాడ వరకూ కొన్ని ప్రశ్నలు వేయడం కోసం సమావేశాలు ఏర్పాటు చేసినట్టు గమనించాం. జనసేన పార్టీ ఈ సమావేశాల ద్వారా ఎంతవరకూ ఫలితాలను సాధించింది అంటే చెప్పడం కష్టం. సినిమా అభిమానులు, కొంతవరకూ తన సామాజిక కోణం వెరసి జనసేనానికి కలిసొచ్చే అంశాలు. దీంతోనే రాజకీయం చేయడం కష్టసాధ్యం. అది పవన్‌కు కూడా తెలిసినట్టుంది. అందుకే కావచ్చు అధికారం లక్ష్యం కాదు అనే నినాదంతోనే రాజకీయబరిలోనికి రావడం వెనుక ఆంతర్యం. రాజకీయఎంట్రీతోనే ముఖ్యమంత్రి పీఠం మీద కన్ను వేయడం ఆ తరువాత భంగపాటు ఇవన్నీ అనుభవంలో చూసిన పవన్ కొత్త నినాదం తెరపైకి తీసుకొచ్చినట్టుంది. ప్రజారాజ్యంలో చురుకుపాత్ర వహించిన పవన్‌కు ఆనాటి అనుభవాలు ఇప్పుడు ఉపయోగపడకపోవు.

ప్రశ్నించే జనసేనాని చుట్టూ అనేక ప్రశ్నలు సమాధానాలు కోసం కలియతిరుగుతున్నట్టు చూస్తున్నాము. విభజన తనను బాధపెట్టిందన్న పవన్, ఎన్నో నిదురలేని రాత్రులు, ఆహారంలేని పూటలు గడిపానని చెప్పుకున్నారు. సెంటిమెంటుతో ఏర్పడ్డ రాష్ట్రంలో యాత్రల వల్ల జనసేనను నమ్మే పరిస్థితులు తక్కువ. సినిమా గ్లామర్‌వల్ల కొంతవరకూ పవన్‌కు తెలంగాణలో జనసమీకరణ ఉండవచ్చు గాక అవి ఓట్లుగా మారే అవకాశాలు లేవని ప్రముఖ దళిత నాయకుడు విమర్శించాడు.

ఇంతటితో జనసేనపై దండయాత్ర ఆగదు. జనసేనానికి ఒక నిర్దిష్టమైన దృక్పథం ఉందా అనేది కొందరి ప్రశ్న. లేకుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఒకరకంగానూ, తెలంగాణాలో మరోరకంగానూ ప్రసంగాలను చూస్తే అలాగే అనిపిస్తుంది. ఇందులో జనసేనానికి కొంత రాజకీయపరిజ్ఞానం అవసర మనిపిస్తున్నది. సినిమాలకు శాశ్వతంగా సెలవు చెప్పి ఒక సుదీర్ఘరాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టబోతున్నట్టు ప్రకటించుకున్నారు జనసేనాని. చెప్పిందే తడవుగా చురుకుగా కార్యాచరణ ప్రారంభించినట్టు కనిపిస్తున్నది. మొదట్లో కాస్తంత అస్పష్టత కనిపించినా రానురాను పరిణితి చెందిన రాజకీయనాయకుడిగా ఎత్తులు వేస్తున్నట్టు అనిపిస్తున్నది. జనసేనాని మొదటినుంచీ కేంద్రీకరించిన అంశం ప్రత్యేకహోదా. విభజనాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదావల్ల మాత్రమే న్యాయం కలుగుతుంద నే విషయాన్ని ప్రగాఢంగా నమ్మాడు. ఆ నేపథ్యంలోనే ఇటీవల జెఎఫ్‌సి ని స్థాపించడం జరిగింది. జెఎఫ్‌సి నిర్మాణ సమయంలో కూడా ప్రధాన పార్టీలు బిజెపి, టిడిపి, వైసిపి పార్టీలను ఆహ్వానించనట్టుగా కనిపిస్తున్నది. వాటిని మినహాయించి మిగిలిన అన్ని పార్టీలవారిని ఆంధ్ర, తెలంగాణ మేధావులతో సమావేశం ఏర్పాటుచేయడం విశేషం. అధికార ప్రతిపక్ష నాయకుల సభ రసాభాస అయ్యే ప్రమాదముందనీ, కార్యాచరణలో ఆటంకం ఏర్పాడుతుందని మరికొంద రి వాదన. ఏదిఏమైనప్పటికీ లోక్‌సత్తా జయప్రకాష్‌నారాయణ, ఉండవల్లి అరుణ్‌కుమార్, ప్రొఫెసర్ నాగేశ్వర్, లాంటి మరి కొంత మేధావుల అభిప్రాయాలతో జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని ఏర్పాటుచేయడంతో పవన్‌కల్యాణ్‌కు భవిష్యత్తు ప్రణాళికపై కొంత అవగాహనతో వెళ్తున్నట్టుగా అనిపిస్తున్నదని కొందరి అభిప్రాయం. జనసేనాని పూర్తిస్థాయి రాజకీయాలతో ప్రత్యేక హోదా అంశం మరింత వివాదంగా తయారయ్యింది. ఇటు టిడిపి, అటు బిజెపి కూడా ఇబ్బందులకు గురౌతున్నట్టు కనిపిస్తున్నది. వేడెక్కిన రాజకీయాల్లో భాగంగా వైసిపి అధినేత జగన్ కూడా తమపార్టీ ఎంపిల రాజీనామా పర్వాన్ని తెరపైకి తీసుకురావడం, దాన్ని మరల కేంద్రంపై అవిశ్వాసం వైపు మరల్చడం మరో ఆసక్తికరమైన మలుపు. దీనిపై జనసేనాని, జగన్ ఒకరినొకరు సవాళ్లు సీకరించడం దాకా వెళ్లింది.

ఇప్పుడు ఆంధ్రాలో తాజా పరిస్థితులను గమనిస్తుంటే జనసేనాని ప్రయత్నానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ బలం చేకూరుతున్నట్టు అనిపిస్తున్నది. ప్రత్యేకహోదా అనేది ఆంధ్రులకు సెంటిమెంటులా తయారయ్యింది. అందు లోనూ మీడియా దీనిపై దృష్టిసారించడంకూడా ఈనినాదానికి ఊపు వచ్చింది. ఈమధ్యకాలంలో ప్రాంతాలవారీగా ప్రత్యేకహోదాపై చర్చలు కొనసాగడం, నిరాహారదీక్షలు, ఆందోళనలు పెచ్చరిల్లడం చూస్తుంటే బిజెపి ఉనికికి ప్రమాదం వాటిల్లగలదని పరిశీలకుల అంచనా. ఒకర్ని చూసి ఇంకొకరు వారిని చూసి మరొకరు ఇలా ప్రత్యేక నినాదాన్ని భుజాన వేసుకోవడంతో టిడిపి ఇప్పటికే యూటర్న్ తీసుకున్నది. విభజన హామీలను నెరవేరేవరకూ మా పోరాటం కేంద్రంపై ఆగదని ప్రకటించింది. ఇందులో ఏమాత్రం రాజీలేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పడంతో రానున్న ఎన్నికలలో ప్రత్యేకహోదా సెంటిమెంటును గుర్తించినట్టున్నది. ఇప్పుడు బంతి బిజెపి ఫీల్డ్‌లో పడింది. ఆంధ్రలో బిజెపి శ్రేణులు ఈ విషయంలో గట్టిగా ఎదుర్కొన్నప్పటికీ పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 2014 కాంగ్రెస్ పరిస్థితిని 2019లో బిజెపి ఎదుర్కొనబోతున్నట్టు విశ్లేషకుల అభిప్రాయం. అదే సమయంలో కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు లేకపోలేదు.

ఎన్నికలముందు మోడీ,అమిత్‌షాలు ఆంధ్రలో తమ ఉనికిని కాపాడుకునేందుకు ఏవిధమైన పాచికలు వేయబోతున్నారనేది సర్వదా చర్చనీయాంశం. జనసేనాని రగిలించిన ఈవేడి జగన్‌కు ఉపయోగపడుతుందా..!లేక టిడిపికి మేలు జరుగుతుందా..!లేక జనసేనాని పొత్తుపెట్టుకునే పార్టీ విజయానికి కారణమౌతుందా అంటే ఇప్పట్లో చెప్పడం కష్టం. ఏమైనా రానున్న ఎన్నికలలో ఆంధ్ర రాజకీయాలలో ప్రత్యేకహోదా అంశం అనేక సంచనాలకు తెరతీయనున్నదని మాత్రం చెప్పవచ్చు.

జగన్నాటకం.. బాబు బూటకం.. పవన్ పన్నాగం

విరాజిత
9700747280

- వాగ్దానాల అమలులో విఫలమైన తెలుగుదేశం
- అందిన అవకాశాలను వదిలేసుకున్న వైఎస్సార్సీ
- హోదా మాటున బలపడే యత్నంలో కాంగ్రెస్
- ప్రశ్నించేందుకు వచ్చి ప్రశంసలు కురిపిస్తున్న పవన్
- సంస్థాగత బలం లేకున్నా, పోటీకు సిద్ధమంటున్న బిజెపి



ఎపి సిఎం చంద్రబాబు గారిని నోటుకు ఓటు కేసులో పూర్తిగా కడిగిసి,. కాని పెద్దగా పోరాటం చేయలేక పోయింది.ప్రధాన ప్రతిపక్షంగా పూర్తి విఫలం చెందినా వై.సి.పి అంది వచ్చిన అవకాశాలన్నీవదిలేసింది. ఇంకా రెండో విష యం పోలవరం నిధులు పై కూడా అటు కేంద్ర ప్రభుత్వంతో కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కాని సూటిగా ప్రశ్నించలేకపోయింది.కనీసం అసెంబ్లీలో అయినా ప్రజల పక్షాన పోరాడుతుందా అంటే ? పాదయాత్ర అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. నిజానికి బాబు గారి ప్రభుత్వం ఎన్నికల ముంది ఇచ్చిన చాలా హామీలు నిలబెట్టలేకపోయింది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. నిరుద్యోగ బృాఎత్తి అన్న బాబు గారు ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఎన్టీఆర్ కాంటీన్ అన్నారు అది రాష్ట్రంలో ఎక్కడ కనిపించడం లేదు. రైతు రుణమాఫి నసిగి నసిగి ఇంకా పూర్తి స్థాయిలో చేయలేక పోయింది. ఇలా ఒకటా రెండా ఎన్నో విషయాలపై ప్రభుత్వాన్ని టార్గెట్ చేయలేకపోయారు. వీటి అన్నింటికీ కారణం జగన్ గారిపై ఉన్న కేసులు... అది నిజం కాదా?

సరే జగన్ గారు చేసే పాదయాత్రతో ఎవరికైనా ఉపయోగం ఉందా అంటే అది లేదు. ఎవరు ఏ సమస్య పై జగన్ గారి దగ్గర వాపోయినా అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాను అంటారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు కనీసం కొన్ని సమస్యలైన అప్పటికప్పుడు పరిష్కరిస్తే జగన్ గారిని ప్రజలు నమ్ముతారు. ప్రభుత్వం జగన్ గారికి అహంకారం,పొగరు అని చెప్పడం వాటిని జగన్ గారి గూటిలో ఉండి బయటికి వచ్చిన వారు దానిని ధ్రువికరించడం చూస్తుంటే ఆయన ఇలాంటి వ్యక్తిత్వంతో ప్రజలకు ఏ మేరకు సేవ చేస్తారో చూడాలి.ప్రతిపక్ష హోదాలో ఉండి ప్రజలకు ఏమి చేయలేకపోయారు. కనీసం ప్రజల పక్షాన పోరాటం కూడా పెద్దగా చేయలేదు. ఏదో నాలుగు దీక్షలు,రెండు సమ్మెలు చేస్తే సరిపోతుందా ?కింది స్థాయిలో ఉన్న క్యాడర్ కూడా పెద్దగా ప్రజల పక్షాన పోరాటం చేయడం లేదు. పార్టీలో జగన్ గారు మళ్ళీ జైలుకు పోతే రెండవ నాయకుడు ఎవరో తెలియడం లేదు. బెయిల్ పై తిరిగే జగన్ గారు ఎప్పుడు జైలుకి పోతారో తెలియడం లేదు. అటువంటి పార్టీకి ఓటు ఎలా వేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్న వాదనలూ వినిపిస్తున్నాయి.

ఇక దేశంలోనే అపర చాణుక్యుడుగా, జాతీయ రాజకీయాలపై మంచి అవగాహన ఉన్న వ్యక్తిగా పేరున్న చంద్రబాబు నాయుడు తమ గెలుపుకోసం కమలనాధులు చెప్పిన మాటలు విని కేఆంద్ర రాజకీయాలలో పట్టుకు పూర్తిగా కోల్పోయారు. అలసు జాతీయ రాజకీయాలలో ఆయన పూర్తిగా చతికిలపడ్డారనే చెప్పాలి. గడచిన నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నది పెద్ద ఎత్తున రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు మాత్రమేనని ప్రకటించిన ముఖ్యమంత్రిగారూ. తాజా లెక్కలలో చూసుకుంటే గానీ నాలుగు సంవత్సరాలుగా ప్రధాని మోడీ అసలు రాష్ట్రానికి చేసిందేమిటో, చెపుతున్నదేమిటో అర్థం కాలేదు. దీంతో ఇన్నాళ్లు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించని బాబు గారు ఇప్పుడు అవసరమైతే పోరాటం అని ఎవరిని మోసం చేయాలనీ చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇన్నాళ్లు నిద్రపోయి ఇప్పుడు పోరాటం చేసి ఏమి సాధించాలి అనుకుంటున్నారకేంద్రంలో మన రాష్ట్ర ఎంపిలు మంత్రులుగా ఉన్నారు వారు చేసింది ఏమైనా ఉందా అంటే ? ఏది లేదు ప్రత్యేక ప్యాకేజి,హోదా,రైల్వే జోన్,పోలవరం,అమరావతి నిర్మాణం ఇలా దేనిపై కూడా పోరాడిన పాపాన పోలేదు.

కాగా ఇన్నాళ్లు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉండి తమ హోదాలను చలామణి చేసుకున్న పార్టీ నేతలంతా వారి సొంత పనులు చేసుకున్నారేమో? అనే విమర్శ ఉంది. రైతులు,చేనేతలు,నిరుద్యోగులు,ఇలా ఒకటేమిటి అన్ని విషయాలలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెంది,. మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని పించుకునేందుకు అమరావతిలో శంకుస్థాపనలే ఎక్కడ ఒక్క పర్మనెంట్ నిర్మాణం చేయక పోవటమే ఓ ఉదాహరణ అంటారు.

మరోవైపు తను అన్యాయాలను ప్రశ్నించడానికి వచ్చినట్లు ప్రకటించుకున్న పవన్ ఇరు తెలుగురాష్ట్రాలలో జనం సమస్యలపై స్పందించిన వాడిగా పేరున్నా ఇటీవల ఆయన అటు తెలంగాణ ప్రభుత్వాన్ని, ఇటు బాబు ప్రభుత్వాన్ని సమర్ధించి మెచ్చుకోలుగా ఉన్న తీరు చూస్తే ఇక ఈయన ఎవరిని ప్రశ్నిస్తారో తెలియక జనం అయోమయంలో పడుతున్నారు. ఒకసారి బాబు గారు మంచి మేధావి అంటారు మరోసారి నేను నోరు తెరిస్తే మీ బాగోతాలు బయట పడతాయి అంటారు. ఇదేంటో సమాన్యులకు అర్థం కానిది. అసలు జనసేన పార్టీలో సంస్థాగత నిర్మాణం జరగన ఒక్కరే పార్టీని నడువుతున్నారన్న భావన ప్రజలలో ఉంది. కేవలం ప్రజా ఆకర్షణ ఉంటే అధికారంలోకి రావడం ఖాయం అనుకుంటే ఇందుకు చిరంజీవిన గుర్తు చేసుకుంటే చాలు వాస్తవం తెలసి వస్తుంది. తన పార్టీ కుల రహిత రాజకీయం చేస్తుందని నాకు అసలు కులం, మతం ప్రాంతం, జాతి ,వర్గం లేని రాజకీయాలు ఇష్టం. వాటిని భారతదేశంలో చూపిస్తా అని పదే పదే చెప్పుకునే ఆయన ఆలోచనలు మంచివే కాని ఆచరణ సాధ్యం కాని ఈ మాటలుగా అనిపిస్తుంది. ఎన్నికలలో పోటీ చేస్తా, అధికారం వద్దు అంటారు. మరి పవన్ ప్రజలకు ఏమి చేయగలరు.

రానున్న ఎన్నికలలో పవన్ తన పాభవంతో కొద్దో గొప్పో సీట్లు గెలిచి ప్రతిపక్షంకే పరిమితమయ్యే ఆస్కారం ఉందన్నది వాస్తవం. అయితే గియితే అధికారంలో వచ్చే పార్టీకి సీట్లు తక్కువైతే మద్దతు ఇచ్చేందుకు వెనుకాడక పోవచ్చన్నది నిపుణలు వాదన . తనకు కేంద్రం వద్ద మంచి పేరున్నట్లు చెప్పుకునే ఆయన ప్రతిపక్షంలో కలిసి కేంద్రంతో పోరాటం చేసి, రాష్ట్రానికి నిధులు తీసుకురావచ్చు కానీ ఆపని చేయరెందుకో అర్థం కాదు. జనాలకి.

తాజాగా రాష్టరలోని 'రాజకీయ సమీకరణలు చూస్తే జగన్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నా, ఆతనికి కేసుల బెడద మరింత వేగవంతమవుతుందన్న భావన కలుగుతుండటంతో కొంత వెనక్కి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. అందుకే కేంద్ర ప్రభుత్వంతో పోరాడితే కలిసి వచ్చే పార్టీలతో కలుస్తామంటునే, రాష్ట్రం ప్రభుత్వ వ్యతిరేక ఓటు పవన్ చీల్చే అవకాశం ఉంది కనుక ఆతన్ని రెచ్చగొట్టే పనిలో పడ్డారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తిరిగి నిలదొక్కుకునేందుకు హోదాని మళ్లీ తలకెత్తుకోగా, కమల నాధులు సంస్థాగతంగా బలం లేకున్నా, తెలుగుదేశం పార్టీతో తెగదెంపులు చేసుకుని జగన్‌తో కలవాలని చూస్తున్నారు. మరి రాజకీయ పరిణామాలు వేగంగా మారుతుంటంతో ఏం జరగనుందో చూడాలి.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 22

1866: కొండా వెంకటప్పయ్య, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు జననం.
1847: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు మరణం.
1922: కన్నెగంటి హనుమంతు, పల్లరి సత్యాగ్రహ నాయకుడు మరణం.
1958: మౌలానా అబుల్ కలాం ఆజాద్, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మరణం.
1992: బొడ్డేపల్లి రాజగోపాలరావు, ప్రముఖ రాజకీయనేత మరణం.
2011: మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, ప్రముఖ నటుడు, రచయిత మరణం.

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి


మిక్కిలినేనిగా ప్రసిద్ధులైన మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గుంటూరు జిల్లాలో జూలై 7, 1916న జన్మించి, ఫిబ్రవరి 22, 2011న మరణించారు. ఆయన ప్రముఖ తెలుగు రంగస్థల, సినిమా నటులు మరియు రచయిత. పౌరాణిక, జానపద సాంఘిక నాటకాలలో స్త్రీ పురుష పాత్రలు ధరించారు. జాతీయ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని 5 సార్లు జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్యానంతరం నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడినాడు. తెలుగు సినిమాలలో సుమారు 400 పైగా పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో భిన్న విభిన్న పాత్రలు ధరిం చారు. ఆంధ్రప్రభలో 400 మంది నటీనటుల జీవితాలను 'నట రత్నాలు' శీర్షికగా వ్రాశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది.

కొండా వెంకటప్పయ్య



కొండా వెంకటప్పయ్య ఫిబ్రవరి 22, 1866న జన్మించి, ఆగష్టు 15, 1949న మరణించాడు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్త బిరుదాంకితుడు. ఆయన గాంధీజీ ఉపసేనానుల తొలి జట్టుకు చెందినవాడు. సహాయ నిరాకరణోద్యమం రోజులలో బీహార్‌కు డాక్టర్ రాజేంద్రప్రసాద్, తమిళ నాడుకు రాజాజీ ఎలాంటివారో ఆంధ్రదేశానికి కొండా వెంకటప్పయ్య అలాంటివాడు. 1902లో కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్య తలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగించాడు. ఉన్నవ దంపతులు స్థాపించిన శారదా నికేతన్‌కి వెంకటప్పయ్య తన ఆస్తి నుంచి కొంత భాగం అమ్మివేసి పదివేల రూపాయల విరాళం ప్రకటించాడు. బందరులో జాతీయ కళాశాలకు ప్రారంభోత్సవం జరిపాడు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్



మౌలానా అబుల్ కలాంఆజాద్ నవంబర్ 11, 1888న మక్కాలో జన్మించి, ఫిబ్రవరి 22, 1958న మరణించాడు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ, నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఇతడి జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరువుకుంటారు. అల్–హిలాల్ మరియు అల్–బలాగ్ అనే పత్రికలు స్థాపించాడు. తర్జుమానుల్ ఖురాన్ (ఖురాన్ అనువాదం), గుబార్–ఎ–ఖాతిర్, ఇండియా విన్స్ ఫ్రీడమ్ తదితర పుస్తకాలు రచించాడు. ఇండియా విన్స్ ఫ్రీడమ్‌లో నెహ్రూ జమ్మూకాశ్మీర్ విషయంలో చేసిన తప్పులను ప్రస్తావించగా, ఇందిరాగాంధీ దానిలోని కొన్ని పేజీలను నిషేధించింది.



ఢాకా స్టాక్ ఎక్ఛేంజ్‌లో వాటా చైనా కంపెనీల పరం


ఢాకా: పొరుగు దేశం బంగ్లాదేశ్ భారత స్టాక్ ఎక్ఛేంజ్ ల ప్రవేశానికి నో చెప్పింది. ఢాకా స్టాక్ ఎక్ఛేంజ్ (డీఎస్ఈ)లో వాటా కోసం మనదేశానికి చెందిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, అమెరికాకు చెందిన నాస్ డాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తోపాటు బంగ్లాదేశ్ కే చెందిన ఫ్రాంటియర్ బంగ్లాదేశ్ తో కూడిన కన్సార్టియం బిడ్ దాఖలు చేయగా... దీన్ని కాదని చైనాకు చెందిన కన్సార్టియంకు 25 శాతం వాటా ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్ఎస్ఈతో కూడిన కన్సార్టియం ఢాకా స్టాక్ ఎక్ఛేంజ్ లో వాటా కోసం షేరు ఒక్కింటికి 15 టాకాలను ఆఫర్ చేయగా, చైనా కన్సార్టియం 22 టాకాలను ఆఫర్ చేసింది. దీంతో డీఎస్ఈ డైరెక్టర్లు చైనా కన్సార్టియం ప్రతిపాదనను అంగీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక, టెక్నాలజీ అంశాల పరంగా తమకు చైనా సంస్థల బిడ్ ఆమోదనీయంగా ఉందని పేర్కొన్నారు. నిన్న జరిగిన బోర్డు సమావేశంలో చైనాకు చెందిన షెంజెన్ స్టాక్ ఎక్ఛేంజ్, షాంఘై స్టాక్ ఎక్ఛేంజ్ ల ప్రతిపాదనకు తుది ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నట్టు డీఎస్ఈ ఎండీ కేఏఎం మజేదుర్ రెహ్మాన్ విలేకరులకు తెలిపారు. భారత స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను బంగ్లాదేశ్ అడుగు పెట్టనీయక పోవడంపై ఇన్వెస్టర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. 25 శాతం వాటా కోరుతూ ఎన్ఎస్ఈ బిడ్ దాఖలు చేసినా బంగ్లా ప్రభుత్వం పట్టించుకోలేదు.

బిజినెస్

21-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	33,949.19	ఆరంభం	10,426.00
గరిష్ఠం	33,951.96	గరిష్ఠం	10,428.30
కనిష్ఠం	33,708.56	కనిష్ఠం	10,355.40
ముగింపు	**33,844.86**	ముగింపు	**10,397.45**
మార్పు (పా)	141.27	మార్పు (పా)	37.05
మార్పు (శా)	0.42	మార్పు (శా)	0.36

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,856.65	+41.81	+0.39
S&P BSE SENSEX Next 50	33,697.28	-169.34	-0.50
S&P BSE 100	10,769.18	+26.52	+0.25
S&P BSE Bharat 22 Index	3,579.92	+4.81	+0.13

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
LTTS	1365.80	+98.35	+7.76
GRUH	545.10	+38.15	+7.53
IDBI	70.35	+4.05	+6.11
JUBILANT	986.95	+56.20	+6.04
FSL	48.35	+2.60	+5.68

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
SUNPHARMA	524.75	-34.65	-6.19
ASTRAMICRO	89.90	-5.65	-5.91
RELIGARE	57.00	-3.00	-5.00
VAKRANGEE	210.50	-11.05	-4.99
HDIL	49.10	-2.40	-4.66

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SUNPHARMA	524.75	222.19	4209528
FORTIS	155.60	68.65	4404355
ICICIBANK	319.30	64.64	2031105
HDFC	1824.10	62.09	342235
CROMPTON	235.00	59.24	2520655

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యన్	60.0500	పౌండ్	89.5486

ఇక వేరే ఉద్యోగాలు చూసుకోండి

జీతాలిచ్చే పరిస్థితి లేదని ఉద్యోగులకు లేఖ రాసిన నీరవ్ మోడీ

● రూ. 17 వేల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీ ● దర్యాప్తు సంస్థలు నా ఖాతాలను సీజ్ చేశాయి ● వేతనాలు ఇవ్వలేను ● భవిష్యత్తుపైనా ప్రస్తుతానికి ఏమీ చెప్పలేను ● ఈ పరిస్థితి నుంచి ఎప్పుడు బయటపడతానో తెలియదు ● ఉద్యోగులకు నీరవ్ లేఖ ● ఆయన ఫామ్ హౌస్‌ను సీజ్ చేసిన సీబీఐ ● మహారాష్ట్రలోని అలీ బాగ్‌లో 1.5 ఎకరాల్లో ఫామ్ హౌస్ ● నీరవ్ ఎక్కడికీ పారిపోలేదన్న న్యాయవాది విజయ్ అగర్వాల్ ● మోడీకి అంతర్జాతీయంగా వ్యాపారం ● ఆ అవసరాల కోసమే వెళ్లారు



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో వేల కోట్ల రూపాయల మోసానికి పాల్పడి దేశం విడిచి పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ భారత్‌లో తన కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈమెయిల్ ద్వారా లేఖ పంపించారు. ఇక తాను జీతాలు చెల్లించలేనని, వేరే ఉద్యోగాలు చూసుకోవాలని నీరవ్ ఉద్యోగులకు స్పష్టంచేశారు. దర్యాప్తు సంస్థలు తన కంపెనీల స్టాక్స్‌ను సీజ్ చేశారని, ఆదాయపన్ను శాఖ తన బ్యాంకు ఖాతాలన్నీ పనిచేయకుండా చేసిందని, దీంతో తాను ఉద్యోగులకు వేతనాలు చెల్లించే పరిస్థితిలో లేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. భవిష్యత్తు గురించి కూడా స్పష్టత లేదన్నారు. ఈ పరిస్థితి నుంచి ఎప్పుడు బయటపడతానో తెలియదని, వేరే ఉద్యోగాలు చూసుకోవాలని ఉద్యోగులకు లేఖలో సూచించారు.

తన్ పాస్‌పోర్టును రద్దు చేయడంపై నీరవ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ, విదేశాంగ శాఖలకు కూడా లేఖలు రాసినట్లు సమాచారం. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ. 11,400కోట్ల కుంభకోణానికి పాల్పడిన కేసులో నీరవ్‌తో పాటు ఆయన మామ ఛోక్సీపై కూడా సీబీఐ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నీరవ్‌కు చెందిన కంపెనీల నుంచి దాదాపు రూ. 5,700కోట్ల విలువ చేసే ఆస్తులను ఈడీ సీజ్ చేసింది. తన బ్రాండ్‌ను, వ్యాపారాన్ని నాశనం చేసి.. డబ్బు తిరిగి చెల్లించే పరిస్థితి లేకుండా మీరే చేశారని ఆరోపిస్తూ నీరవ్ పంజాబ్ నేషనల్ బ్యాంకు అధికారులకు కూడా లేఖ పంపిన విషయం తెలిసిందే.

నీరవ్ మోదీ ఫామ్‌హౌస్ సీజ్: పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ. 11.400 కోట్లు టోకరా ఇచ్చి విదేశాలకు పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఆస్తులపై సీబీఐ దాడులు ఉద్ధృతం చేసింది. బుధవారంనాడు నీరవ్ మోదీ ఫామ్‌హౌస్‌కు సీబీఐ సీల్ వేసింది. మహారాష్ట్రలోని అలీబాగ్‌లో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫామ్‌హౌస్ ఉంది. ఇందులో ఒక బంగళా కూడా ఉంది.

మరోవైపు, పీఎన్‌బీ కుంభకోణంపై పలు కోణాల నుంచి దర్యాప్తు జరుపుతున్న సీబీఐ ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ ర్యాంక్ అధికారి రాజేష్ జిందాల్‌ను అరెస్టు చేసింది. 2009 నుంచి 2011 మే వరకూ పీఎన్బీ బ్రాడీ హౌస్ బ్రాంచ్ హెడ్‌గా జిందాల్ ఉన్నారు. ఆయన హయాంలోనే నీరవ్ గ్రూప్ సంస్థలకు పరిమితికి మించి ఎల్ఓయూలు మంజూరు చేసే ప్రక్రియ మొదలైంది. జిందాల్ ప్రస్తుతం న్యూఢిల్లీ పీఎన్‌బీ హెడ్డాఫీస్ జనరల్ మేనేజర్ క్రెడిట్‌గా ఉన్నారు. కాగా, ఫైర్‌స్టార్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ విపుల్ అంబానీని కూడా సిబీఐ మంగళవారంనాడు అరెస్టు చేసింది.

నీరవ్ మోదీ పారిపోలేదు: వజ్రాభరణాల వ్యాపారి, పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ. 11,400 కోట్ల మేర మోసం చేసిన నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారంటూ వస్తున్న వార్తలను ఆయన తరపు న్యాయవాది విజయ్ అగర్వాల్ ఖండించారు. ఈ మేరకు న్యాయవాది విజయ్ అగర్వాల్ మీడియాతో మాట్లాడారు. నీరవ్ మోదీ పారిపోలేదని, వ్యాపార అవసరాల కోసమే దేశం వెలుపల ఉన్నారని స్పష్టం చేశారు. పరారీలో ఉన్నాడని మీరు అనుకుంటున్నారు. కానీ, ఆయన (నీరవ్ మోదీ) పారిపోలేదు. ఆయనకు అంతర్జాతీయంగా వ్యాపారం ఉంది. ఆ వ్యాపార అవసరాల కోసమే దేశం విడిచి వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులు కొందరు విదేశీ జాతీయులు. వారు ఎక్కువ సమయం విదేశాల్లోనే నివాసం ఉంటారు అని తెలిపారు.

పనిలో పనిగా న్యాయవాది విజయ్ అగర్వాల్ పీఎన్ బీ వ్యవహారాన్ని కూడా తప్పుబట్టారు. మొత్తం వ్యవహారమంతా పీఎన్ బీకి తెలిసే జరిగింది. బ్యాంకు కోట్లాది రూపాయలను కమిషన్ గా తీసుకుంది. కానీ, ఇప్పుడు అంగీకరించడం లేదు. ఇవన్నీ బ్యాంకు వాణిజ్య లావాదేవీల్లో భాగం. అయితే వీటిని ఇప్పుడు మోసంగా బ్యాంకు చెబుతోంది అని విజయ్ అగర్వాల్ ఆరోపించారు. రూ. 5,000 కోట్ల విలువైన ఆస్తులను వదిలేసి ఆయన దేశం విడిచి ఎందుకు వెళతారని ప్రశ్నించారు. సీబీఐ చార్జ్ షీటు ఫైల్ చేసిన తర్వాత తమ విధానాన్ని ఆచరణలో పెడతామని చెప్పారు.

'గీతాంజలి'పై బాలీవుడ్ రుసరుస

● కంపెనీ తమతో ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు ఆరోపణ ● ఒప్పంద కాలం పూర్తయినా తన ఫోటోలు వాడటంపై బిపాసా బసు సీరియస్ ● కాంట్రాక్టు రద్దు చేసుకునే యోచనలో ప్రియాంకా




న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)ను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నీరవ్ మోదీ మామ మెహుల్ చోక్సీ పేరు కూడా రావడంతో ఆయన నేతృత్వంలోని 'గీతాంజలి' జెమ్స్‌కు అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న బాలీవుడ్ ముద్దుగుమ్మలు బిపాసా బసు, కంగనా రనౌత్‌లు ఇప్పుడు రుసరుసలాడుతున్నారు. అందుకు కారణం... కంపెనీ బ్రాండ్లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన వారికి ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించకపోవడమే. గీతాంజలి బ్రాండ్‌లు 'నక్షత్ర', 'గిలి'కి ప్రచారకర్తలుగా వ్యవహరించేందుకు బిపాసా, కంగనా గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు.

'నక్షత్ర' బ్రాండ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా కంగన వ్యవహరించింది. కానీ, ఒప్పందం ప్రకారం ఆమెకు చెల్లించాల్సిన మొత్తాన్ని కంపెనీ ఇవ్వలేదని ఆమె నటించిన క్వీన్, వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ ముంబై లాంటి చిత్రాలకు ప్రతినిధిగా వ్యవహరించిన వ్యక్తి తెలిపారు. నక్షత్ర బ్రాండ్ కోసం 2016లో కంగనా ఒప్పందం కుదుర్చుకుంది. మరోవైపు బిపాసా కూడా చిర్రెత్తిపోతోంది. గిలీ బ్రాండ్‌కి ఆమె ప్రచారకర్తగా వ్యవహరించింది. ఈ బ్రాండ్‌తో తన ఒప్పంద కాలం ముగిసిపోయిన తర్వాత కూడా కంపెనీ తన ఫొటోలను ప్రచారానికి వాడుకుందంటూ ఆమె ఫైర్ అవుతోంది. గిలి బ్రాండ్‌కు ప్రస్తుతం మరో బాలీవుడ్ భామ కృతి సనన్ ప్రచారం చేస్తోంది. ఇంకోవైపు ఇదే కంపెనీకి అంతర్జాతీయ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా సైతం కంపెనీతో తన కాంట్రాక్టును రద్దు చేసుకునేందుకు ఉన్న న్యాయపరమైన అవకాశాల గురించి తెలుసుకుంటున్నట్లు ఇప్పటికే చెప్పింది. ఇతర గీతాంజలి బ్రాండ్లయిన అస్మి, డి'డమాస్, సంగినిలకు సల్మాన్ ఖాన్, కరీనా కపూర్‌లు గతంలో ప్రచారకర్తలుగా వ్యవహరించారు.



లక్ష ఉద్యోగాలు ఇచ్చి చూపిస్తా

● ప్రధాని నరేంద్ర మోడీకి ఇదే నా హామీ ● యూపీ అభివృద్ధికి సహకరిస్తా ● జియో ద్వారా ఇండియాలో డిజిటల్ విప్లవం ● వచ్చే మూడేళ్లలో జియో నుంచి రూ. 10 వేల కోట్ల పెట్టుబడి



న్యూఢిల్లీ: టెలికాం మార్కెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న రిలయన్స్ జియో పెట్టుబడుల్లో కూడా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లో రూ. 20వేల కోట్లను పెట్టుబడులుగా పెట్టిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, మరో రూ. 10వేల కోట్లను వచ్చే మూడేళ్లలో పెట్టుబడులుగా పెట్టనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో డిజిటల్ సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఈ పెట్టుబడులను ఉపయోగించనున్నట్టు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, ఛైర్మన్ ముఖేష్ అంబానీ బుధవారం తెలిపారు. ఈ పెట్టుబడులతో జియో ఇక్కడ వచ్చే కొన్నేళ్లలో దాదావు లక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టించనునందని పేర్కొన్నారు. గౌరవనీయులైన ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి హామి ఇస్తున్నాను, ఉత్తరప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడవడానికి జియో డిజిటల్ విప్లవం ద్వారా తమ వంతు సహకారం అందిస్తామని యూపీ పెట్టుబడిదారుల సదస్సులో అంబానీ తెలిపారు. రూ. 20వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఉత్తరప్రదేశ్‌లో అతిపెద్ద పెట్టుబడిదారిలో ఒకటిగా జియో ఉందని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండేళ్ల కంటే తక్కువ వ్యవధిలోనే దేశవ్యాప్తంగా రిలయన్స్ వరల్డ్ క్లాస్ డిజిటల్ సదుపాయాలను అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరలకు హై క్వాలిటీ డేటా సర్వీసులను జియో అందిస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 2 కోట్ల మంది సిటిజన్లకు ఈ సేవలు అందుతున్నాయని చెప్పారు. రైతులకు, చిన్న మధ్య తరహా వ్యాపారాలకు, అతిపెద్ద వ్యాపారస్తులకు, ఆసుపత్రులకు, స్కూళ్లకు, కాలేజీలకు, యూనివర్సిటీలకు ప్రయోజనాలను అందించడానికి తర్వాతి తరం డిజిటల్ కమ్యూనికేషన్ సర్వీసులను వునర్నిర్మాణం చేపట్టామని అంబానీ తెలిపారు. అన్ని వ్యాపారాల అంతిమ లక్ష్యం"అని అంబానీ చెప్పారు.

పీఎఫ్‌పై వడ్డీరేటు తగ్గింపు


న్యూఢిల్లీ: ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వడ్డీరేటును తగ్గించింది. ఈ ఏడాదికి 8.55 శాతం మాత్రమే వడ్డీరేటును ఆఫర్ చేయనున్నట్టు ప్రకటించింది. అంటే గతేడాది కంటే ఈ రేటు 10 బేసిస్ పాయింట్లు తక్కువ. గతేడాది ఈ వడ్డీరేటు 8.65 శాతంగా ఉండేది. 2015-16లో ఈ రేటు 8.8 శాతంగా ఉంది. వరుసగా మూడు సార్లు నుంచి ఈపీఎఫ్ఓ ఇలా వడ్డీరేటుకు కోత పెడుతూ వస్తోంది. బుధవారం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ట్రస్టీలతో సమావేశమైన అనంతరం ఈపీఎఫ్ఓ ఈ నిర్ణయం తీసుకుంది. ఈపీఎఫ్ఓలో దాదావు 5 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లున్నారు. ఈపీఎఫ్ఓ ఈ వడ్డీరేటును నిర్ణయించిన అనంతరం, ఆర్థికమంత్రిత్వ శాఖ దీన్ని ఆమోదిస్తోంది. ఆర్థిక సంవత్సరం చివరిలో సబ్‌స్క్రైబర్ల అకౌంట్లలో ఏడాది వడ్డీ క్రెడిట్ అవుతుంది. ఆన్‌లైన్ లేదా యాప్స్ ద్వారా సబ్‌స్క్రైబర్లు తమ బ్యాలెన్స్‌ను చెక్‌చేసుకోవాల్సి ఉంటుంది. 2015 ఆగస్టు నుంచి ఈటీఎఫ్ఎస్ ద్వారా ఈపీఎఫ్ఓ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

జియాక్స్ నుంచి కొత్త ప్రొడక్టులు



హైదరాబాద్: భారత మార్కెట్లో విజయవంతమైన డియోపిక్స్ సిరీస్‌లో తాజాగా ఎఫ్9 పేరిట కొత్త స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయనున్నట్టు జియాక్స్ మొబైల్స్ వెల్లడించింది. డ్యూయల్ సెల్ఫీ కెమెరా ఈ స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకతని, దీని ధర రూ. 6,499 అని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ కాబు వెల్లడించారు. 5 అంగుళాల ఐపీఎస్ డిస్‌ప్లే, 2.5 డిగ్రీల కర్వ్డ్ గ్లాస్, 8 ఎంపీ ఆటోఫోకస్ కెమెరా, 16 జీబీ రామ్, 1 జీబీ ర్యామ్, 1.3 జీహెచ్ క్వాడ్ కోర్ ప్రాసెసర్ తదితర సదుపాయాలున్నాయని తెలిపారు.

కార్ ఆఫ్ ది ఇయర్ గా హ్యుందాయ్ వర్నా



న్యూఢిల్లీ: ఇండియాలో కార్లను అత్యధికంగా విక్రయించే రెండో అతిపెద్ద సంస్థ హ్యుందాయ్ విక్రయిస్తున్న వర్నా కొత్త వర్షన్ ఈ సంవత్సరం కార్ ఆఫ్ ది ఇయర్ గా అత్యధిక అవార్డులను గెలుచుకుంది. ఈ విషయాన్ని వెల్లడించిన సంస్థ ఎండీ వైకే కూ, ఈ కారు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తయారైందని, ఈ సంవత్సరం మొత్తం 25 అవార్డులను వర్నా గెలుచుకుందని తెలిపారు. ఆగస్టు 2017 నుంచి ఇప్పటివరకూ నెక్స్ట్ జెన్ వర్నా ఇండియాలో 25,800 యూనిట్లు విక్రయించామని, అంతర్జాతీయ మార్కెట్లలో 11,800 యూనిట్లు అమ్ముడయ్యాయని వెల్లడించారు.

ఫ్రోనియస్‌కు సోలార్ ఇన్వర్టర్ సిల్వర్ అవార్డు



హైదరాబాద్: సోలార్ ఇన్వర్టర్లను అందిస్తున్న ఫ్రోనియస్‌కు రూఫ్ టాప్ సోలార్ కాంగ్రెస్ 2018లో సోలార్ ఇన్వర్టర్ కంపెనీ ఆఫ్ ది ఇయర్‌గా సిల్వర్ అవార్డు లభించింది. తామందిస్తున్న ప్రపంచస్థాయి నాణ్యతతో కూడిన వినూత్న ప్రొడక్టులకు లభించిన గుర్తింపుగా అవార్డును భావిస్తున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీవీ కామత్ వెల్లడించారు. కొత్త సోలార్ ఉత్పత్తులను కనుగొని, వాటిని అందించడంలో తాము ముందుంటామని, ఇండియాలో సోలార్ ప్యానల్స్‌కు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోందని ఆయన అన్నారు.

నేటి నుంచి గోల్కొండ మాస్టర్స్



హైదరాబాద్: హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వసి,చే గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్ పోటీలు నేటి నుంచి నాలుగు రోజుల పాటు సాగనున్నాయి. ఈ పోటీల్లో మొత్తం రూ. 30 లక్షల ప్రైజ్‌మనీని విజేతలకు అందించనున్నామని, మొత్తం 123 మంది గోల్ఫర్స్ ఈ పోటీల్లో పాల్గొంటారని, తెలంగాణ టూరిజం ప్రధాన భాగస్వామిగా వ్యవహంరిస్తుందని హెచ్‌జీఏ అద్యక్షుడు జే విక్రమ్‌దేవ్ రావ్ వెల్లడించారు. ఈ పోటీలకు శ్రీలంక, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా దేశాల నుంచి పలువురు క్రీడాకారులు హాజరుకానున్నారని వెల్లడించారు.

ముంజాల్ వర్సిటీకి అసోచామ్ అవార్డు



న్యూఢిల్లీ: అసోచామ్ (అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా) నుంచి ప్రతిష్ఠాతకమ 'మోస్ట్ అప్‌కమింగ్ ఇంజనీరింగ్ కాలేజ్' అవార్డును బీఎంఎల్ ముంజాల్ యూనివర్శిటీ దక్కించుకుంది. ఈ అవార్డును కేంద్ర మానవ వనరుల శాఖ సహాయమంత్రి డాక్టర్ సత్యపాల్ సింగ్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బీఎస్ సత్యనారాయణకు అందించారు. ఇంతటి ఘనమైన అవార్డుకు తమ వర్శిటీ ఎంపిక కావడం గర్వకారణమని ఈ సందర్భంగా వర్శిటీ అధ్యక్షుడు అక్షా ముంజాల్ వ్యాఖ్యానించారు. తమ టీమ్ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపుగా అవార్డును ఆమె అభివర్ణించారు.

లాభాల బాటన మార్కెట్లు

ముంబై: వరుసగా మూడు రోజులు నష్టాలతో కొట్టుమిట్టాడిన దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాలు చవిచూశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 141.27 పాయింట్లు లాభపడి 33844.86 పాయింట్ల వద్ద, నిఫ్టీ 37.05 పాయింట్ల లాభంతో 10,397.45 పాయింట్ల వద్ద ముగిశాయి. షేర్ల విషయానికొస్తే.. ఓఎన్జీసీ, ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్, టీసీఎస్ సంస్థల షేర్లు లాభపడగా, సన్ ఫార్మా, బజాజ్ ఫైన్స్, టాటా స్టీల్, ఇండస్ బ్యాంక్, హిందాల్కో సంస్థల షేర్లు నష్టాల బాట పట్టాయి. కాగా, డాలరుతో రూపాయి మారకం విలువ మరింతగా పడిపోవడంతో రూ. 64.79కు చేరింది.

సిమ్ నంబర్‌లో అంకెల సంఖ్య పెరగదు

హైదరాబాద్: వినియోగదారులు వాడుతున్న 10 అంకెల సిమ్ నంబర్లు త్వరలో 13 అంకెలకు మారతాయని మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలుస్తోంది. ఇవి కేవలం మెషిన్ టు మెషిన్ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని టెలికాం శాఖ తెలియజేసింది. సాధారణంగా మొబైల్‌లో వాడుతున్న సిమ్ నంబర్లేమీ మారవు. పదమూడు అంకెలుండే ఎం2ఎం మొబైల్ నంబర్లు జులై 1 నుంచి అమలు చేస్తారు. వీటి ప్రభావం ఇప్పటికే సాధారణ వినియోగదారులు వాడుతున్న మొబైల్ సిమ్‌లపై ఉండదని వాటితో సంబంధమే లేదని తెలిసింది. ఇప్పటికే 10 అంకెల ఎం2ఎం మొబైల్ వినియోగదారుల నంబర్లు మాత్రమే అక్టోబర్ 1 నుంచి మారతాయి. సాధారణంగా ఎం2ఎం పరికరాలు ఇంటర్నెట్ సహాయంతో నడుస్తాయి. ఉదాహరణకు క్రెడిట్ కార్డు స్వైపింగ్ యంత్రాల్లాగా అన్నమాట. ఇవి కూడా సిమ్‌ల సహాయంతోనే పనిచేస్తాయి. ఏదైనా లావాదేవీ జరిగినప్పుడు సిమ్ సంఖ్య నుంచి బ్యాంకు సర్వర్‌కు ఇంటర్నెట్ ద్వారా అది నమోదు అవుతుందన్నమాట.

బ్యాంకుల్లో నీరవ్ మోడీ స్కామ్ ప్రభావం

18 వేల మంది బ్యాంకు ఉద్యోగుల బదలీ



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో వెలుగుచూసిన భారీ కుంభకోణంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో భారీగా ఉద్యోగుల బదిలీకి తెరలేసింది. వివిధ బ్యాంకుల్లో పనిచేస్తున్న దాదావు 18వేల మంది బ్యాంకు అధికారులు బదిలీ అయ్యారు. సోమవారమే అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఈ బదిలీ విషయంపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఓ ప్రకటన జారీచేసింది. 2017 డిసెంబర్ 31 నాటికి మూడేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులను బదిలీ చేయాలని బ్యాంకులను ఆదేశించింది. అదేవిధంగా క్లరికల్ స్టాఫ్ ఎవరైతే 2017 డిసెంబర్ 31 నాటికి ఐదేళ్లు పూర్తి చేసుకుంటారో వారిని కూడా బదిలీ చేయాలని తెలిపింది. వెంటనే ఈ బదిలీ ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాల మేరకు దాదావు 18 వేల మంది బ్యాంకు అధికారులు బదిలీ అయినట్టు తెలిసింది.

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల మేరకు, ప్రతి మూడేళ్లకు ప్రతి అధికారిని బదిలీ చేస్తుంటామని ఓ బ్యాంకు చెప్పింది. మూడేళ్ల కంటే ఎక్కువగా ఒకే పోస్టులో ఆఫీసర్ ఉంచమని పేర్కొంది. క్లరికల్ స్టాఫ్ విషయంలోనూ ఇదే అమలు చేస్తామని తెలిపింది. అయితే పంజాబ్ నేషనల్ బ్యాంకులో దాదావు రూ. 11,400 కోట్ల కుంభకోణానికి పాల్పడిన నీరవ్‌మోదీకి, ఆయన కుటుంబ సభ్యులు, గీతాంజలి జెమ్స్ అధికారి మెహుల్ చౌక్సికి ఐదేళ్ల కంటే ఎక్కువగా ఆ బ్యాంకులో పనిచేస్తున్న అధికారులే సాయం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఈ ఆదేశాలు జారీచేసింది. 2011లోనే ఈ స్కాం ప్రారంభమైందని, అప్పటి నుంచి బ్యాంకు అధికారులు నీరవ్ మోదీకి సాయం చేసినట్టు వెల్లడైంది. నీరవ్ సాయం చేసిన ఇద్దరు పీఎన్‌బీ అధికారులు గత ఐదారేళ్లుగా ఒకే విభాగంలో పనిచేస్తున్నారు. నిజానికి ఇలా జరగకూడదు, ఈ హోదాలో పని చేసే ఉద్యోగులను ఎప్పటికప్పుడు మారుస్తుండాలి. కానీ ఆ విధమైన మార్పు పీఎన్‌బీలో జరుగలేదు. ఈ క్రమంలో బ్యాంకు అధికారుల బదిలీలు చేపట్టాలని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశించింది.



బెంగళూరు మునిసిపల్ కార్యాలయంలో పెట్రోలు సీసాతో కాంగ్రెస్ ఎమ్మెల్యే హల్‌చల్

కార్యాలయ గోడలపై పెట్రోల్ చల్లుతూ బెదిరింపులు


బెంగళూరు : కర్నాటక రాజధానిలోని బృహత్ బెంగళూరు మహానగర పాలక కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నారాయణస్వామి పెట్రోల్ సీసాతో హల్‌చల్ చేశారు. రెవెన్యూ అధికారి చెంగల్ రాయప్ప టేబుల్ వద్దకు సీసాలో పెట్రోల్ తీసుకువచ్చిన నారాయణస్వామి దానిని గోడలపై చల్లుతూ బెదిరింపులకు పాల్పడ్డారు.

ఈ తతంగాన్ని మొత్తం ఎవరో వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియోలో పెట్రోలు చల్లుతున్న నారాయణస్వామిని చెంగల్ రాయప్ప బతిమాలుతుండడం కూడా రికార్డు కావడం విశేషం. దీంతో కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది.

దీనిపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాగా, ఇటీవల పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొడుకు ఓ యువకుడిని దారుణంగా కొట్టడంతో అతనిపై హత్యా యత్నం నేరం కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసి నష్ట నివారణ చర్యలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీకి ఈ వ్యవహారం మరింత తలనొప్పిగా మారింది. దీనిపై బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రి కేజే జార్జ్ మాట్లాడుతూ, కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లిన ద్రవాన్ని పరిశీలించగా అది పెట్రోల్‌గా నిర్ధారణ అయిందని, నారాయణస్వామిపై ఎఫ్ఐఆర్ నమోదైందని, ఆయనపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'సెంటిమెంట్' రిపీట్ అయ్యేనా?

- గతంలో చేవెళ్ల నుంచి పాదయాత్ర చేపట్టిన దివంగత సీఎం వైఎస్
- ఇప్పుడదే చేవెళ్ల నుంచి బస్సుయాత్ర చేపట్టనున్న టీ- కాంగ్రెస్
- పాదయాత్ర రూట్‌మ్యాప్ అనుసరిస్తూ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారు
- సెంటిమెంట్ కలిసొచ్చి అధికారంలోకి వస్తామని కాంగ్రెస్‌నేతల ఆశాభావం
- బస్సుయాత్ర సందర్భంగా పార్టీలో ఇతర పార్టీల నేతల చేరికలు ఉండే విధంగా ప్లాన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 2004 ఎన్నికలకు ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేవెళ్ల నుంచి పాదయాత్ర చేపట్టి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేశారు. వైఎస్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ కేడర్‌లో అప్పట్లో నూతనోత్సాహాన్ని నింపింది. తెలుగుదేశం పార్టీ రెండు దఫాలుగా అధికారంలో కొనసాగడం, మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి ఏమిటా? అని ఆపార్టీ నేతలే ఒకర్ని మరొకరు ప్రశ్నించుకుంటున్న తరుణంలో, మండువేసవిలో చేవెళ్ల నుంచి వైఎస్ మహా పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. దానికి పార్టీ నాయకత్వం సంపూర్ణ సహకారాన్ని అందించింది. దీంతో చేవెళ్ల నుంచి ఇఛ్చాపురం వరకు వైఎస్ చేపట్టిన పాదయాత్ర, పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడంతోపాటు, అధికారం లోకి రావడానికి దోహదపడింది. రాష్ట్ర విభజన అనంతర పరిస్థితుల నేపథ్యం లో అధికారం ఖాయమని భావించిన కాంగ్రెస్ నాయకత్వం గత ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నది. ఈసారి ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న ఏకైకలక్ష్యంతో చేవెళ్ల నుంచి బస్సుయాత్ర చేపట్టి సెంటిమెంట్‌ను రిపీట్ చేయాలని భావిస్తోంది. గతంలో వైఎస్ పాదయాత్ర నిర్వహించిన ప్రాంతాల మీదుగానే టీ- కాంగ్రెస్ నేతలిప్పుడు బస్సు యాత్ర చేయాలని నిర్ణయించారు. బస్సుయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించినట్లు టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు తాము ఏమి చేయనున్నామో ఈయాత్రలో వివరిస్తామని ఉత్తమ్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగభృతి అమలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళాపొదుపు సంఘాలకు రివాల్వింగ్‌ఫండ్ అందజేత వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఇప్పటికే పలుమార్లు ఉత్తమ్ వివరించారు. ఈఅంశాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి బస్సుయాత్రను వేదికగా చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం భావిస్తోంది. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొనసాగుతున్న అప్రజాస్వామిక విధానాలను ఈ బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. సిరిసిల్లలో దళితులపై దాడి, ఖమ్మంలో రైతులకు బేడీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడాన్ని బస్సుయాత్ర ద్వారా హైలెట్ చేయాలని భావిస్తోంది. ఒకవైపు బస్సుయాత్ర కొనసాగుతుండగానే, ఇతర పార్టీలకు చెందిన కీలకనేతలను తమపార్టీలో చేర్చుకోవడంద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుందన్న సంకేతాలను ప్రజల్లోకి పంపవచ్చునని, దానికోసం ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులతో కాంగ్రెస్ సీనియర్లు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ, టీడీపీకి చెందిన పలువురు నేతలిప్పటికే కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారితో పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు, ఏకంగా ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సైతం సమావేశమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి యువత, మహిళలకు పెద్దపీట వేయాలని పార్టీ నాయకత్వం నిర్ణయించడం కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. బస్సుయాత్ర మలిదశలో ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్ రాష్ట్ర వ్యాప్త రథయాత్ర చేపట్టడం, టీ–పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టివిక్రమార్క, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిలు పాదయాత్రలు చేపట్టడం కూడా పార్టీకి కలిసొచ్చే అవకాశాలున్నాయంటున్నారు.

అందరితో చర్చించే షెడ్యూల్ ఖరారు

ఈ నెల 26వతేదీ నుంచి చేపట్టనున్న బస్సుయాత్ర రహస్య యాత్రేమి కాదని, అందరికీ చెప్పి వారి సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే షెడ్యూల్ ఖరారు చేశామని టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ తెలిపారు . లక్ష మందికి ఎస్ఎంఎస్‌లు పెట్టి, వారి సూచనలు తీసుకున్న తర్వాతే ఖరారు చేశామని స్పష్టం చేశారు. కొందరు నేతల పాదయాత్రల విషయంలో మాత్రం ఏఐసీసీ పెద్దలు నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పుకొచ్చారు. పాదయాత్ర చేస్తామని కొందరు ఏఐసీసీ నాయకత్వాన్ని లిఖితపూర్వకంగా అభ్యర్థించారని, దాంతో ఏఐసీసీ నాయకత్వం ఓకే చెప్పిందన్నారు. ఎవరైనా తాము కూడా పాదయాత్ర చేస్తామని అడిగినా అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందనిఆయన వివరించారు.

విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు, హెల్త్ కార్డులు అందజేత





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రానున్న విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని 30 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డులు అందించాలని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డిలు నిర్ణయించారు. జూలై నుంచి ఆరోగ్య పరీక్షలు ప్రారంభించి ఆరు నెలల్లో పూర్తి చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. దీంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖ గురుకుల విద్యాలయాలు, కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థినిలందరికి హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే కేజీబీవీలు, గురుకుల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లలోని 3 లక్షల మందికి విద్యాశాఖ హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ అందిస్తోందని శ్రీహరి, సి. లక్ష్మారెడ్డికి తెలిపారు. హెల్త్ కిట్స్ లో అందిస్తున్న వస్తువులను కూడా మంత్రి లక్ష్మారెడ్డికి, అక్కడున్న ఆరోగ్యశాఖ అధికారులకు చూపించారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి విద్య, వైద్యారోగ్య శాఖల సమన్వయంతో ఈ ఆరోగ్య పరీక్షలు జరపాలని, హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ ఇవ్వాలని నేడు సచివాలయంలో జరిగిన సమావేశంలో మంత్రులిద్దరు నిర్ణయించారు. రానున్న విద్యా సంవత్సరంలో జూలై నెల నుంచి విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు జరపాలని ఈ సమావేశంలో మంత్రులు కడియం శ్రీహరి, డాక్టర్ లక్ష్మారెడ్డిలు అధికారులకు ఆదేశాలిచ్చారు. 31 జిల్లాల్లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ విద్యాలయాల్లోని విద్యార్థులందరికీ పరీక్షలుచేసి హెల్త్ కార్డులు అందించాలని చెప్పారు. ఇందుకోసం విద్య, వైద్యశాఖలు సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రంలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, విద్యాశాఖ గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని దాదావు 8 లక్షల మంది విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు వారికి హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ ఈ రెండు శాఖల ఆధ్వర్యంలో ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే మూడు లక్షల మంది విద్యార్థినిలకు విద్యా శాఖ తరపున ఇస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరం నుంచి మరో 5 లక్షల మంది విద్యార్థినిలకు ఇచ్చే విధంగా ఈ రెండు శాఖలు సమన్వయంతో పనిచేసేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే 7,8,9,10 తరగతి విద్యార్థినిలందరికీ వారికి యుక్తవయస్సుల్లో వచ్చే ఆరోగ్య సమస్యలు, సంరక్షణపై కూడా అవగాహన తరగతలు నిర్వహించాలని ఉ.కడియం శ్రీహరి, సి. లక్ష్మారెడ్డిలు సంయుక్తంగా నిర్ణయించారు. ఇందుకోసం వైద్యారోగ్య శాఖ తరపు నుంచి విద్యాశాఖలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇవ్వాలని చెప్పారు. అదేవిధంగా బాలికల్లో రక్తహీనత సమస్యను దూరం చేసే విధంగా ఇప్పటికే గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలో అన్ని పోషకాహారాలందించే మెనును అమలు చేస్తున్నామని శ్రీహరి వివరించారు. మిగిలిన పాఠశాలల్లో కూడా విద్యార్థినులలో ఈ రక్తహీనతను అధిగమించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆరోగ్య శాఖ సూచించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య కార్డులు ఇవ్వడం, విద్యార్థినులందరికీ హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ ఇవ్వడం రానున్న విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఏకైక రాష్ట్రం కూడా దేశంలో తెలంగాణ ఒక్కటేనని మంత్రులిద్దరు అధికారులకు తెలిపారు. కచ్చితంగా ఈ రెండు కార్యక్రమాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా విద్యార్థులందరి భవిష్యత్ దృష్ట్యా పటిష్టంగా అమలు చేసే కార్యాచరణ రూపొందించాలన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులు ఇవ్వడానికి ఒక్కో జిల్లాలో, ఒక్కో స్కూల్ కు ముందే షెడ్యూల్ విడుదల చేసి, ఆ తేదీలల్లోనే పరీక్షలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని అధికారులకు మంత్రులిద్దరికీ హామీ ఇచ్చారు.

వీటితో పాటు హెల్త్ అండ్ హైజీన్ కిట్స్ అందించే బాధ్యత కూడా రెండు శాఖలు సంయుక్తంగా చేపడుతాయని, ఈ కార్యక్రమం చాలా మంచిదని అన్నారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు కిషన్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ఎన్..హెచ్.ఎం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, మోడల్ స్కూల్స్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

మార్చి రాకుండానే ఎండ మంట



మధ్యప్రదేశ్‌లలో వేసవి ప్రభావం ఎక్కువగా ఉంటుందంటున్నారు. ఎడారి మీదుగా వీచే గాలులతో వాయవ్య భారతం దానికి ఆనుకుని మధ్యభారతం వేడెక్కే అవకాశాలు ఉన్నాయి. ఇటువంటి సమయాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఒక అధ్యయనం వెల్లడించింది. ఉత్తర, వాయువ్య భారతాలతో పోల్చితే దక్షిణాదిలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదు కావచ్చు. సాధారణ ఉష్ణోగ్రతలు అంటే ఎండలు వుండవని కాదని... తీవ్రస్థా యి కన్నా తక్కువగా ఉంటాయని నివుణులు విశ్లేషిస్తున్నారు. వాయవ్య భార తంలో తీవ్రమైన వడగాడ్పులు కొనసాగితే ఆ ప్రభావం మధ్యభారతం, దానికి ఆనుకుని విదర్భ, ఉత్తర తెలంగాణ వరకూ ఉంటుందన్నారు. ఇంకా స్థానికంగా అధిక పీడనాలు, ద్రోణులు సంభవిస్తే ఆయా ప్రాంతాల్లో ఎండలు అసాధారణం గా పెరుగుతాయి. ద్రోణుల వల్ల సముద్రం నుంచి తేమగాలులు నిలిచిపోయి, వాయువ్యం నుంచి పొడిగాలులు కొనసాగితే ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

లోకనాయకుని రంగ ప్రవేశం



బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, కేరళ సీఎం విజయన్‌లను, డీఎంకే నేతలు కరుణానిధి, స్టాలిన్‌లతో పాటు రజనీకాంత్, విజయ్‌కాంత్‌లను కమల్ కలుసుకున్నారు. నటుడి నుంచి రాజకీయవేత్తగా మారిన కమల్ హాసన్ బుధవారం తన రాజకీయ యాత్రను రామేశ్వరం నుంచి ప్రారంభించడంతో అభిమానులు కదం తొక్కారు. తొలి యాత్రలో భాగంగా రామేశ్వరంలో సందడి చేసిన కమల్‌కు సాదర స్వాగతం లభించింది. నలుపురంగులో తమిళనాడు మ్యాప్ ముద్రించి ఉన్న తెల్లటి జెండాలు రెపరెపలాడాయి. ఈ జెండాలపై 'నాళై నమదే' (రేపు మనదే) అనే ట్యాగ్‌లైన్ ముద్రించారు. కమల్ జెండా అదేనా, పార్టీ పేరు 'నాళై నమదే' కావచ్చా అని పలువురు చర్చించుకోవడం కూడా కనిపించింది. సహజంగానే పలు పార్టీలు సైతం కమల్ రాజకీయ పార్టీపై తమదైన శైలిలో స్పందించాయి. రాజకీయ పార్టీలను ఎవరైనా స్థాపించవచ్చునని, కమల్ మాత్రమే రాష్ట్రాన్ని కాపాడగలరనే పరిస్థితిలో మాత్రం తమిళనాడు లేదని బీజేపీ రాష్ట్ర యూనిట్ నేత తమిలిశై సౌందరరాజన్ వ్యాఖ్యానించారు. కమల్, రజనీకాంత్ ఇద్దరూ బీజేపీ ఏజెంట్లేననీ, డీఎంకేపైనే ఎక్కువ ప్రభావం ఉంటుందని దళిత పార్టీ నేత టి. తిరుమావాళవన్ అభిప్రాయపడ్డారు. డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ నేరుగా సినీనటులు రాజకీయాల్లోకి వస్తుండడంపై స్పందిస్తూ, ఆ పార్టీలన్నీ కాగితం పువ్వులేనని, ఇలా వికసించి అలా వాడిపోతాయని అన్నారు. బలమైన వేర్లు, ఊడలు ఉన్న మర్రిచెట్టు వంటి డీఎంకేను ఎవరూ కదలించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

హామీలు మా హక్కు



ప్రత్యేక హోదా ఇవ్వొద్దని తామనలేదని ఆ తర్వాత ఆర్థిక సంఘం సభ్యులూ చెప్పారు. వేరే రాష్ట్రాలకు 10, 20, 30 ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తున్నప్పుడు మాకూ అదే పేరుతో ఇవ్వాలని చంద్రబాబు నాయుడు కోరారు. ప్రస్తుతం ప్రత్యేక హోదా అమలు చేస్తున్న రాష్ట్రాలకు దానిని మరింతకాలం పొడిగిస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కూ ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం త్వరలో ప్రభుత్వం అఖిల సంఘాల సమావేశం నిర్వహిస్తుందని, భాగస్వామ్య సదస్సు ముగిశాక జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్న వారందరితోనూ సంప్రదింపులు జరువుతామని, అది అఖిలపక్ష సమావేశం కాదని స్పష్టం చేశారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రజల మనోభావాల్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ధ్వజమెత్తారు. మనమేదో ప్రత్యేక హోదాను వదిలేస్తున్నామన్నట్లుగా, ఆయనే ఏదో పొడిచేసేలా పోరాడుతున్నాడన్నట్లుగా ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నాడు. పోలవరం ప్రాజెక్టు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రైల్వే జోన్, దుగరాజపట్నం పోర్టు వంటి పెండింగులో ఉన్న ఏ అంశాల గురించీ వైకాపా మాట్లాడటం లేదు. ప్రత్యేక హోదాను సెంటిమెంటుగా మార్చి రాజకీయ లబ్ధి పొందడమే వాళ్ల ఉద్దేశం అని పేర్కొన్నారు. ఎంపీల రాజీనామాలు, కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం అంటూ రెచ్చగొట్టి ఉచ్చులోకి లాగే ప్రయత్నం వైసీపీ చేస్తోందని, ఇలాంటి సున్నితమైన అంశాలపై మాట్లాడేటప్పుడు పార్టీ విధానానికి అనుగుణంగానే వ్యవహరించాలని నాయకులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు 54మంది ఎంపీల మద్దతు కావాలి. అది ఒక్క రోజు చర్చతో ముగిసిపోతుంది. పూర్తి మెజారిటీ ఉన్న బీజేపీని అవిశ్వాసంతో ఏమీ చేయలేమని, రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటులో సుదీర్ఘంగా చర్చ జరగాలని బడ్జెట్ పెట్టిన మరుసటి రోజు నుంచీ టీడీపీ ఎంపీలు డిమాండు చేస్తూనే ఉన్నారన్నారు. అవిశ్వాసంవల్ల సాధించేదీ చర్చేనని, టీడీపీ అడుగుతోందీ చర్చించాలని అన్నారు. జాతీయ స్థాయిలో అన్ని పార్టీల మద్దతు కూడగడుతూ కేంద్రంపై నిరంతర ఒత్తిడి పెంచితేనే రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది అని చంద్రబాబు పేర్కొన్నారు. అన్ని ప్రయత్నాలూ చేశాక, చివరి అంశంగా అవిశ్వాస తీర్మానాన్ని పరిశీలించవచ్చని చెప్పారు. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్‌తోపాటు, భాజపాకూ భాగముందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో రహదారులకు రూ.లక్ష కోట్లు ఇచ్చామని బీజేపీ చెబుతోందని, కానీ ఇచ్చింది రూ.6వేల కోట్లేనని తెలిపారు. అదీ టోల్‌ఫ్రీ, హైబ్రిడ్ యాన్యుటీ, బీవోటీ వంటి విధానాల్లో ఇచ్చారని చెప్పారు. మార్చి ఐదో తేదీలోగా కేంద్రంనుంచి స్పందన లేకపోతే ఏం చేయాలో అప్పుడు ఆలోచిస్తామని తెలిపారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై అవిశ్వాసం పెడతామని రఘువీరారెడ్డి చెబుతున్నారుగానీ, రాహుల్ అలా అనలేదు. దేశంలోని 29 రాష్ట్రాల సమస్యలపై అవిశ్వాసంపెడతామని అంటున్నారు. దానివల్ల మనకు ఒరిగేదేమీ ఉండదు. మన ఎంపీలు లోక్‌సభలో పోరాడుతుంటే సోనియా, రాహుల్ సభలోనే ఉండి కనీసం సంఘీభావం తెలపలేదు. రాజ్యసభలో కేవీపీ ప్లకార్డుతో నిరసన చేస్తుంటే, తమకు సంబంధం లేదని, కావాలంటే బయటకు పంపండని గులాంనబీ అజాద్ అన్నారు. దాన్నిబట్టే వాళ్ల దుర్బుద్ధి అర్థమవుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.

20–25 మందితో సమన్వయ కమిటీ...

ప్రస్తుతం ప్రతి 8వేల నుంచి 10వేల మంది ఓటర్లకు పార్టీపరంగా ఒక ప్రాంతీయ సమన్వయకర్తను నియమించే పని జరుగుతోందని, త్వరలో ప్రతి నియోజకవర్గానికి 20–25 మందితో సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పత్రికకు ఖండన ఇచ్చామని చెప్పగా, లీగల్ నోటీసు ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి సూచించారు.దీనివల్ల విస్తృత ప్రజాభిప్రాయం తెలుసుకునే వీలు కలుగుతుంది. అప్పుడు కాంగ్రెస్ ఏం చేసిందో ఇప్పుడు భాజపా అదే చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి మిగతా రాష్ట్రాలకు వచ్చినట్లే ఆంధ్రప్రదేశ్‌కు నిధులొచ్చాయి. అది మన హక్కు. మనం ఈ దేశంలో భాగం. పన్నులు కడుతున్నాం. సాధారణంగా వచ్చేవి కాకుండా విభజన వల్ల జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఏం చేశారని మనం అడుగుతున్నాం. ప్రజల మనోభావాలు దెబ్బతింటే దేశ సమగ్రతకే ముప్పు వాటిల్లుతుంది. మనం చేయని తప్పుకి శిక్షిస్తుంటే కేంద్రాన్ని నిలదీయక తప్పదని, ఏ పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని వచ్చే ఎన్నికల తర్వాతయానా రాష్ట్రానికి అన్నీ చేస్తేనే మద్దతిస్తామని చెబుతామన్నారు.

ఇమ్రాన్ ఖాన్ పచ్చి మోసగాడు

మాజీ భార్య రేహమ్ ఖాన్



కరాచీ : గత ఆదివారం ముచ్చటగా మూడో పెళ్లి చేసుకున్న మాజీ క్రికెటర్, పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌పై రెండో మాజీ భార్య రేహమ్ ఖాన్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇమ్రాన్ ఖాన్ మూడో వివాహం నేపథ్యంలో 'టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఇమ్రాన్ పచ్చి మోసగాడని, వివాహేతర సంబంధాల్లో ఆరితేరాడని ఆరోపించింది. తాను భార్యగా ఉన్నప్పుడే అతనికి బుష్రాతో వివాహేతర సంబంధం ఉందని ఆమె కుండబద్దలు కొట్టింది. తన ముందే ఇమ్రాన్ ఆమెతో చనువుగా ఉండేవాడని వెల్లడించింది. అందుకే పెళ్లయిన తరువాత 10 నెలలు తిరగకుండానే అతనికి విడాకులు ఇచ్చేశానని చెప్పింది. గత ఆదివారం ఇమ్రాన్ మూడో పెళ్లి చేసుకున్నట్లు పీటీఐ పార్టీ ప్రకటించినప్పటికీ, వాస్తవానికి వారి వివాహం జరిగి నెలన్నర అవుతోందని తెలిపింది. గతంలో తన వివాహ సమయంలో కూడా ఇలానే జరిగిందని ఆమె చెప్పింది. తామిద్దరం వివాహం చేసుకున్న రెండు నెలల తరువాత ఆ ఫోటోలు, ప్రకటనను మీడియాకు ఇచ్చారని ఆమె వెల్లడించింది. ఇమ్రాన్ ఖాన్ వంటి నీతిమాలిన వ్యక్తిని తన జీవితంలో ఇంత వరకు చూడలేదని రేహమ్ ఖాన్ పేర్కొంది.

కేరళ కుట్టికి సుప్రీం కోర్టులో ఊరట



న్యూఢిల్లీ : ఒక పాటలోని చరణంలో కన్ను కొట్టి కోట్లాది మంది యువకుల గుండె ల్లో గుబులు పుట్టించిన కేరళ నయా సెన్సేషన్ ప్రియా ప్రకాశ్ వారియర్‌కు సుప్రీం కోర్టులో పెద్ద ఊరట లభించింది. ఆమె ముస్లింల మనోభావాలను కించపరిచే పాటలో నటించిందని దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైన వేళ, వాటిపై స్టే విధించాలని ప్రియ సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ కేసును బుధవారం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు తెలంగాణ, మహారాష్ట్ర సహా అన్ని పోలీసు స్టేషన్లలో ప్రియా ప్రకాశ్‌పై నమోదైన కేసులపై స్టే విధిస్తున్నట్టు ప్రకటించింది. ఆమెపైనా, 'ఒరు అదార్ లవ్' నిర్మాతలు, దర్శకుడిపైన సినిమాకు సంబంధించి ఎటువంటి కేసులనూ నమోదు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎక్కడా వారిపై కేసులు నమోదు చేయరాదని చెబుతూ, ఇప్పటికే ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులకు నోటీసులు జారీ చేసింది. ఎఫ్ఐఆర్‌ల పూర్వాపరాలను, అందుకు సంబంధించిన సాక్ష్యాలను తమ ముందు ఉంచాలని సూచించింది.

మొదటి పేజీ తరువాయి

రైతన్నకు రూ. 5 లక్షల బీమా



బావుల దగ్గరకు వెళ్లే రైతులకు అనేక రకాల ఇబ్బందులు ఉంటారు. ఇలా అనేక మంది రైతు లు ప్రమాదాల బారిన పడుతూ ఉంటారు. అలాంటి వారికి జరగరా నిది జరిగితే ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని ప్రభుత్వం వైపు నుంచి ఇస్తామని జగన్ ప్రకటించారు. వైఎస్సార్ బీమా పేరుతో ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తామని జగన్ ప్రకటించారు. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలో జగన్ పాదయాత్ర ముగిసి.. కనిగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఇప్పటి వరకూ జగన్ సుమారు 1,270 కిలోమీటర్ల దూరాన్ని నడించారు.

ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఓ చిన్నారి డబ్బులు దాచుకున్న హుండీని కానుకగా ఇచ్చింది. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలో 94వ రోజు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఓ చిన్నారి తన తండ్రితో పాటు ప్రజాసంకల్పయాత్రలో పాల్గొని తాను ఎప్పటి నుంచో దాచిపెట్టిన డబ్బును వైఎస్ జగన్ విరాళంగా ఇచ్చింది. ఆ చిన్నారి చూపిన ప్రేమకు వై.ఎస్.జగన్ మంత్రముగ్ధుడై ఆ చిన్నారని అప్యాయం పలకరించి ముద్దాడారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప యాత్ర 94వ రోజుకు చేరుకుంది.

బుధవారం తిమ్మపాలెం నుంచి జగన్ పాదయాత్రను ప్రారంభించారు. చెరువుకొమ్ము పాలెం, కె.అగ్రహారం మీదుగా పర్చూరివారిపాలెం చేరుకుని అక్కడ పార్టీ జెండాను జగన్ ఆవిష్కరించారు. పాదయాత్రలో భాగంగా వైఎస్ జగన్ ఇప్పటి వరకు 1262.4 కిలోమీటర్లు నడిచారు.


బుందేల్‌ఖండ్‌కు మోడీ వరాలు



ఇవ్వలేదు. ఉభయ సభల్లోనూ ప్రకటన చేసిన కేంద్ర మంత్రులు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఇలాంటి సమయంలో బుందేల్‌ఖండ్‌కు ప్రత్యేక ంగా రూ. 20 వేల కోట్ల ఫ్యాకేజీని ప్రధాని మోడీ ప్రకటించారు. బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఏపీలోని వెనుకబడిన జిల్లాలకు ఇస్తామని ప్రకటించారు. ఆ లెక్కన రూ. 24500 కోట్లు 7 జిల్లాలకు కలిపి రావాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రూ. 1050 కోట్లు మాత్రమే ప్రకటించి, ఇచ్చారు. అయితే హోదా వల్ల కలిగే రాయితీ ప్రయోజనాలు కూడా ఇవ్వలేదు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ అన్నారు. అదీ కనిపించలేదు. ఇదే సమయంలో బుందేల్‌ఖండ్‌కు రూ. 20 వేల కోట్ల ప్యాకేజీతో రక్షణ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లుగా లక్నో పెట్టుబడుల సదస్సులో మోడీ ప్రకటించారు. విభజన హామీలు అమలు చేస్తే చాలని ఏపీ ప్రజలు డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో బుందేల్‌ఖండ్‌కు రూ. 20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించారు. బుందేల్‌ఖండ్‌కు ఇంత పెద్ద మొత్తంలో ప్యాకేజీ ప్రకటించడంపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. అయితే ఏపీ తమకు న్యాయం చేయాలని ఇంత ఆందోళన చేస్తున్నా పట్టించుకోని మోడీ బుందేల్‌ఖండ్‌కు మాత్రం ప్యాకేజీ ప్రకటించారు.

ఇది ఏపీ ప్రజల్ని మరింత ఆగ్రహానికి గురి చేస్తోంది. తాము ఎన్ని ఆందోళనలు చేసినా పట్టించుకోని ప్రధాని బుందేల్‌కు ప్యాకేజీ ప్రకటించడం మరింత రగిలిపోయేలా చేస్తోంది.

అవినీతికి అండగా మోడీ



గురించి మాట్లా డవచ్చని రాహుల్ ఎద్దేవా చేశారు. 'మోడీగారు! గత నెల మన్ కీ బాత్ కార్యక్రమానికి నా సలహాలను మీరు పట్టించుకోలేదు. ప్రజల నుండి సలహాలు కోరడమెందుకు? ప్రతి భారత పౌరుడు మీ నోటి నుండి ఏమి వినాలనుకుంటున్నారో మీ మనసుకు తెలియదా?' అని రాహుల్ చురకలు అంటించారు. నీరవ్ మోడీ రూ. 22 వేల కోట్ల మోసం, రూ. 58 వేల కోట్ల రాఫెల్ స్కామ్‌ల గురించి ప్రధాని మాట్లాడాలని, తమ ప్రసంగం కోసం ఎదురుచూస్తున్నానని ఆయన ట్వీట్ చేశారు. ఈ స్కామ్‌పై ప్రధాని మోడీ ఎందు కు నోరు విప్పడం లేదని రాహుల్ గతంలోనే ప్రశ్నించారు. ఈ మోసంలో ఉన్నత స్థాయి అధికారుల పాత్ర ఉందని రాహుల్ ఆరోపించిన సంగతి తెలిసిందే.




ఆంధ్రా, తెలంగాణాలను తిరిగి ఒక్కటి చేయండి

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేక హోదా అన్నది ఆంధ్రుల హక్కు అని బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ ఉద్ఘాటించారు. ప్రస్తుతం కేంద్రం రాష్ట్రంలో అధికారంలో వున్న బీజేపీ, టీడీపీలు ప్రత్యేక హోదా విషయంలో గోడమీద పిల్లిలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. హామీ ఇచ్చిన మేరకు ప్రత్యేక హోదా ఇవ్వడం చేతకానవ్పుడు విడిపోయిన ఆంధ్రా, తెలంగాణాలను తిరిగి ఒక్కటి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి ప్రత్యేక హోదా విషయంలో ప్రజలను మోసం చేశారు అటు కేంద్ర ప్రభుత్వ నేతలు ప్రత్యేక హోదాకంటే మెరుగైన ప్యాకేజీ రూపంలో ఇచ్చామని చెప్పుకుంటుంటే ఇక్కడ చంద్రబాబు ప్రత్యేక హోదా వల్ల బెనిఫిట్స్ ఏంటని తెలియనట్లు ఎదురు ప్రశ్నలు వేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా అనేది 11 రాష్ట్రాలకు ఇవ్వడం జరిగిందని ఇది కొత్తకాదన్నారు. ప్రత్యేక హోదావల్ల కేంద్ర సహాయం 90 : 10 నిష్పత్తిలో వుండి, ఎక్సైజ్, కస్టమ్స్ డ్యూటీపై, ఇన్‌కంటాక్స్, కార్పొరేట్ ట్యాక్స్‌లపై భారీ రాయితీలతోపాటు అనేక పరిశ్రమలు, వ్యాపార సంస్థలు తరలివస్తాయన్నారు. కేంద్రం రాష్ట్ర లోటుబడ్జెట్‌ను తీర్చవలసి వుంటుందన్నారు. ఖర్చు చేయని యెడల కేంద్రం ఇచ్చే నిధులు వెనక్కి వెళ్ళవన్నారు. ఎపి రాష్ట్రం ఒక ప్రత్యేక పరిస్థితుల్లో రాజధాని లేకుండా ఏర్పడింది. కాబట్టి కేంద్రం నిధులు రాజధాని నిర్మాణానికి ఇవ్వవలసి వుంటుందన్నారు. మరీ ముఖ్యంగా ప్రత్యేక హోదాతో రాష్ట్రం కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో వున్నప్పటికీ రాష్ట్రానికి రావలసిన నిధులు, రాయితీలు ఎవరిని అడుక్కోకుండా, బ్రతిమాలకుండా వస్తాయన్నారు.

కొత్తగూడెంలో ఆసక్తికర పోటీ?

- టిఆర్ఎస్ నుంచి జలగమే
- కాంగ్రెస్ నుంచి తోడల్లుళ్ల మధ్య గట్టి పోటీ
- దేశంలో చిన్నే ఇక్కడ చిచ్చర పిడుగు
- కాంగ్రెస్‌తో సయోధ్య కుదిరితే కమ్యూనిస్టు అభ్యర్థి కూనంనేని






ఖమ్మం, సూర్య బ్యూరో : జిల్లాల పునర్విభజనలో ఖమ్మంజిల్లా నుంచి విడివడి కొత్తజిల్లా భద్రాద్రికొత్తగూడెం కేంద్రంగా మారిన కొత్తగూడెంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల పోటీ ఆసక్తికరంగా జరగనున్నదా? అంటే అవుననే అంటు న్నారు పరిశీలకులు. బొగ్గు గని కేంద్రమైన కొత్తగూడెం కార్మిక ఉద్యమాలకు ఆయువుపట్టు రాజకీయంగా రాటుతేలింది. కొత్తదనానికి కొత్తగూడెం ముందు పీఠిన ఉంటుంది. గతంలో తెలంగాణ ప్రజాసమితి ఏర్పడినప్పుడు తెలంగాణ వాదానికి అండగా నిలిచింది కొత్తగూడెం గడ్డ. అందువల్లనే ఇక్కడ నుంచి తెలంగాణ ప్రజా సమితి అభ్యర్థిగా చేకూరి కాశయ్య శాసనసభలో అడుగుపెట్టారు. ఇదే నియోజకవర్గం పాల్వంచలో తెలంగాణ తొలిదశ ఉద్యమానికి ఊపిరి లూదింది. మలిదశ ఉద్యమంలో కూడా సింగరేణి కార్మికులు ఉద్యమాలకు ఊతమిచ్చారు. సకలజనుల సమ్మెలో ముందువరసలో నిలిచారు. తెలంగాణ ఏర్పాటుకోసం పార్లమెంట్‌లో బిల్లు నెగ్గిన అనంతరం మొదటిసారిగా 2014లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కొత్తగూడెం నుంచి మాత్రమే తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటిచేసిన జలగం వెంకట్రావు ఘనవిజయం సాధించారు. జలగం ఇక్కడనుంచి పోటి చేయటం మొదటిసారే అయినా తెలంగాణ ప్రభావంతో పాటు స్వర్గీయ జలగం వెంగళరావు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన కుమారుడుగా కొంతకలిసొచ్చింది. అనుకోనిది జరిగితే తప్ప ఈసారి తిరిగి టిఆర్ఎస్ నుంచి జలగం వెంకట్రావు పోటి దాదాపు ఖాయంగా కన్పిస్తుంది. ఎలాంటి అవినీతి మరకలేని నాయకుడుగా వెంక ట్రావుకు పేరుంది. నిత్యం నియోజకవర్గ అభివృద్ధిపై కొత్త కొత్త ఆలోచనలు చేయటం, అందుకు తగ్గప్రణాళికలు రూపొందించటం వాటిని సాధించటం చేస్తుంటారు. వ్యక్తిగత ప్రయోజనాలకన్న సామూహికప్రయోజనాలకే పెద్దపీటవేస్తారు. ఇష్టలేకపోతే మొఖంమీద చెప్పటం ఈయన నైజం. కానిపనిని కాదని నిష్కర్షగా చెప్పటం అలవాటు. ఇదే ఈయనకు మైనస్ అవుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. దీనికి తోడు ఇక్కడ సింగరేణి కార్మికులు ప్రభావం అధికంగా ఉంటుంది. గత సింగరేణి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంతవరకు నేరవేరాయనే దానిపై కార్మికకుటుంబాల ఓటింగ్ ఉంటుంది. ఇక టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నేరవేర్చలేదని అందు వల్ల రాష్ట్ర వ్యాపితంగా ఎదురు గాలి వీస్తుందని అనేక సర్వేలు చెబుతున్నాయి. పైగా ఈసారి ఇక్కడ నుంచి ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటి చేయవచ్చునని, కొత్తగూడెంకు ప్రతినిధ్యం వహిస్తున్న జలగం వెంకట్రావును ఖమ్మం ఎంపిగా పంపటం గాని, లేదా హైద్రాబాద్‌లోని ఎదో ఒక నియోజక వర్గం నుంచి పోటిచేయించే ఆవకాశాలు ఉన్నాయనే గుసగుసలు వినపడు తున్నాయి. అయితే ఇదే విషయాన్ని ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద ప్రస్తావించి నప్పుడు అలాంటి ఏమి లేదని తాను కొత్తూగూడెం నుంచి పోటి చేస్తాననేది తప్పుడు ప్రచారం అంటూ కొట్టి పారేశారు. అయితే రాజకీయాల్లో ఏదైన జరగవచ్చుననే అభిప్రాయాన్ని రాజకీయపరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగా ఆలోచిస్తున్నారు.

వెంకట్రావు ఎంపిగా వెళ్ళేందుకు సిద్ధపడతడా? ఇక్కడే ఎమ్మెల్యేగా పోట చేయనున్నారా? లేక హైద్రాబాద్ నుంచి పోటిచేయనున్నారా? అనేది ఆశక్తికర చర్చగా మారింది. ఇక కాంగ్రెస్ నుంచి గతంలో వనమా వెంకటేశ్వరరావు పేరుమాత్రమే వినిపించేది. గత ఎన్నికల్లో సిపిఐతో కాంగ్రెస్ పొత్తులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కూనంనేని సాంబశివరావు సిపిఐ అభ్యర్థిగా రంగం లోకి దిగటంతో వనమా కాంగ్రెస్ నుంచి పోటీచేయటం కుదరలేదు. దీంతో వనమా వైకాపాలో చేరి అక్కడ నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీచేశారు. ఎన్నికల ముందువరకు వైకాపాలో ఉండి తానే అభ్యర్థి అనుకున్న వనమా తోడల్ళుడు ఎడవల్లి కృష్ణ కు వైకాపా మొండిచేయిచూపటంతో ఆయన కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎన్నికల్లో ఓటమి చెందిన వనమా కొద్దికాలం తరువాత కాంగ్రెస్‌లో తిరిగి చేరటంతో ఇక్కడ తోడళ్ళుళ్ల మధ్య రాజకీయపోరు రంజుగా మారింది. ఎడవల్లి కృష్ణ కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి వర్గంలో ఉండగా , వనమావెంకటేశ్వరరావు రాష్ట్ర పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మల్లుభట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డికి అనుకులంగా ఉన్నారు. ఇటీవల కాలంలో సుధాకర్‌రెడ్డి ,రేణుకాచౌదరి కలిసినట్లు తెలుస్తుంది. ఇద్దరు నేతలకు ఒకరి పొడ ఒకరికి గిట్టదు. ఇద్దరిని ఎవరైన సభలు, సమావేశాలకు పిలిస్తే కొరకొర చూసుకుంటారు. ఈ విచిత్రాన్ని చూడటం అక్కడకు వచ్చిన జనం వంతు అవుతుంది. కాంగ్రెస్ టిక్కెట్ వనమాకు వస్తుందా? లేక ఎడవల్లి కృష్ణకు వస్తుందా? అనేది కొత్తగూడెంలో పెద్దచర్చనీయాంశంగా మారింది. ఎవరికి వచ్చినా మరొకరు అలగటం మాత్రం ఖాయంగా కన్పిస్తుంది. ఇద్దరు నేతల మధ్య తగదాలో పిట్టపోరుపిట్టపోరు పిల్లి తీర్చిన చందగా మారే ఆవకాశం ఉంది. సిపిఐ, కాంగ్రెస్‌పార్టీలు కలిసి పోటిచేస్తే పొత్తులో భాగంగా ఈ నియోజకవర్గాన్ని సిపిఐకి ఇచ్చినా ఆశ్చర్య పోవాల్సిన ప నిలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సిపిఐ కాంగ్రెస్ పొత్తులో బాగంగా సిపిఐ నుంచి మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర సహయకార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటిచేసే ఆవకాశం ఉంది.

కోదాండరామ్ పార్టీ కూడా వీరికి మద్దతు ఇచ్చే చాన్సు ఉంది. ఇక తెలుగుదేశం నుంచి మాజీమంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పోటిచేసే ఆవకాశం ఉంది. తెలుగుదేశం నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాజకీయాల్లో రాటు తేలారు. తెలంగాణలో తెలుగుదేశం బలహీన పడటం ఈ చిచ్చర పిడుగుకు మైనస్‌గా ఉంది. ఒకవేళ ఎదైనా ఎన్నికల పొత్తులో ఈసీటు తెలుగుదేశంకు కేటాయిస్తే కోనేరు చిన్ని గట్టి పోటిదారుగా రంగంలో ఉండటం ఖాయంగా కన్పిస్తుంది. ఈ నియోజక వర్గంలో వైకాపాకు కొంత అభిమానులు ఉన్నా పోటిలో నిలిచే పరిస్థితులు ఉండకపోవచ్చు.

ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. సిపియంకు కొంత ఓటింగ్ ఉంది. ఈ సారి బహుజన లెఫ్ట్‌ప్రంట్ తరుపున అభ్యర్థి ఉండే ఆవకాశం ఉంది. ఇక బిజెపి అధిష్టానం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సారి కొత్తగూడెం పార్టీల అభ్యర్దుల ఎంపిక దగ్గర నుంచి పోటి వరకు ఆసక్తిగా మారే ఆవకాశాలు ఉన్నాయి.

నేడు చిత్తూరులో 'ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష' రఘువీరా రాక




విజయవాడ, సూర్యబ్యూరో : ఏపికి ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని మన హక్కుల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలువు మేరకు ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు చిత్తూరు ఆర్‌డివో కార్యాలయం వద్ద జరిగే "ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్ష"లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి పాల్గొంటారని ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా అందరం కలిసి మన హక్కులను సాధించుకుందామని, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని రఘువీరారెడ్డి అన్నారు. చిత్తూరులో జరిగే "ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష"లో ఏపిసిసి సీనియర్ నాయకులు, కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రులు పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఈ దీక్షను విజయవంతం చేయాలని రఘువీరారెడ్డి పిలువు నిచ్చారు.

నేడు 'నీలిమేఘం' పత్రిక వార్షికోత్సవం



విజయవాడ, సూర్య బ్యూరో : సమాజ హితం కోరుకునే నీలి మేఘం ప్రధమ వార్షికోత్సవ వేడు కలు ఈనెల 22న ప్రెస్‌క్లబ్‌లో ఘనం గా నిర్వహించనున్నట్లు పత్రిక ఎడిటర్ విన్నకోట శ్రీనివాస్ తెలిపారు. నగరంలో మంగళ వారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తమ పత్రిక ప్రారంభిన అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందిందని అన్నారు. నేటి రాజకీయ పరిస్థితులను ప్రజలందరికీ తెలియజేయడంతో పాటు వారిలో చైతన్యం తీసుకు వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక అంశాలపై కూడా తమ పత్రిక ద్వారా అవగాహన కలిగిస్తున్నట్లు వివరించారు. సమాజంలో వివక్షను రూవు మాపేందుకు, అవినీతి, అక్రమాలను వెలికి తీసే దిశగా తమ పత్రిక పయని స్తోందన్నారు. ఈ నెల 22న ప్రెస్‌క్లబ్‌లో జరిగే వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిదులుగా మంత్రి కొల్లు రవీంద్ర, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు, వైసీపీ నాయకులు మల్లాది విష్ణు, బీజేపీ నాయకులు ఉప్పలపాటి. శ్రీనివాసరాజు, పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, ఆల్ ఇండియా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అంబటి ఆంజనేయులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో నీలిమేఘం గౌరవ సలహాదారులు గుడి పాటి శ్రీరామ చంద్ర దత్తు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం హక్కులు తెలుసుకోకుండా పవన్ మాట్లాడటం తగదు



విజయవాడ, సూర్యబ్యూరో : రాజ్యాంగం హక్కులు తెలుసుకోకుండా పవన్ కళ్యాణ్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని తగదని బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ విమర్శించారు. కావు కులస్థుడు కావడంతో కావులను బిసిలో చేర్చాలని వత్తాసు పలుకు తున్నాడన్నారు. రాజ్యాంగంలో కులవృత్తి చేసుకొని వెనుకబాటు తనం వుంటేనే బిసి జాబితాలో చేర్చాలని నిబంధన వుంది. కావు కులముకి కులవృత్తి లేదు, కావు కులము వెనుకబాటు తనం లేదు. కాని కావులను బిసిలో చేర్చాలని పవన్‌కళ్యాణ్ మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. అన్న పార్టీ పెట్టి పార్టీని అమ్ముకున్నారు. పవన్‌కళ్యాణ్ డబ్బుల కోసం పార్టీ పెట్టి టిడిపి, బిజెపి పార్టీల వత్తాసు పలుకుతున్నారన్నారు. అసందర్భంగా నోటికొచ్చినట్లు ఏమి మాట్లాడతాడో తెలియదన్నారు. ఇప్పటి వరకు బిసి సమస్యలపై నోరు మెదపకుండా షూటింగ్‌లలో మునిగి పోయారన్నారు.

ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష

జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్ : పేదలకు ఇండ్లు కట్టించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యతాప్రమాణాలను పాటించాలని, జిల్లాలో రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిని చేపట్టి నిర్దేశించిన వ్యవధిలో అందించాలని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ సంబందిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు ఆర్.అండ్.బి, పంచాయితీరాజ్‌శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పడకల గదుల ఇండ్లకు స్టీల్ మార్కెట్లో సుమారు రూ. 53వేలపై చిలుకు ధర పలకటం వలన నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ప్రభుత్వం స్టీల్ యజమానులతో మాట్లాడి రెండు పడకల గదుల ఇండ్లకు రూ. 43,600/- మాత్రమే ఒప్పించినందున సంబందిత కాంట్రాక్టర్లు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే స్టీల్ ఇండెంట్‌ను సంబందిత ఏజెన్సీకి అందజేయవలసిందిగా సూచించారు. గ్రామాల్లో నిర్మించే ఇండ్లకు సిమెంట్, స్టీల్, ఇసుక ఎంత అవసరం వున్నదో ముందుగా తెలియజేయాలని, ఈమూడు మాసాలలో ఇసుక కొరత లేకుండా పనులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని, ఇసుక కూపన్ల పంపిణీలో ఇబ్బందులు సృష్టించరాదని సూచించారు. ఇసుక రవాణలో ఎలాంటి ఇబ్బందులు వున్నా జిల్లా రెవెన్యూ అధికారి సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని, జిల్లాస్థాయిలో ఇసుక రవాణాపై త్వరలో మైన్స్ అధికారులు, మండలెంలో నిర్మిస్తున్న ఇండ్ల పనులను స్వయంగా పరిశీలించడం జరిగిందని, వారంలోపు పూర్తిచేసి అందించనున్నట్లు తెలిపారు. రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. చివ్వెంలలో స్థలం ఇండ్ల నిర్మాణానికి అప్పగించాలని సంబందిత తహశీల్దార్ కలెక్టర ఆదేశించారు. లక్ష్యం ప్రకారం మార్చిలో 340, మేల మసంలో 700 ఇండ్లు పనులను పూర్తిచేసి అందజేయాల్సివుంటుందని సంబందిత కాంట్రక్టర్లకు సూచించారు. మరో సమావేశం మార్చి 9న ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో సూర్యాపేట, తుంగతూర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 1974 ఇండ్లు మంజూరు కాగ ఇందులో 1613 ఇండ్ల పనులు చేపట్టి 321 ఇండ్లు పూర్తి చేయడం జరిగిందని, మిగతా ఇండ్ల పనులు పురోగతిలో వున్నవని తెలిపారు. అలాగే రెండు విడతలో 4నియోజకవర్గాలలో 3450 ఇండ్లు మంజూరు కాగ, 2000 ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మిగతా టెండర్ ప్రక్రియలో ఉన్నవని తెలిపారు. పూర్తిచేసి ఇండ్లకు విద్యుత్, త్రాగునీరు కల్పించుటకు ముందుగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో డిఆర్ఓ పి. యాదిరెడ్డి, ఇఇ ఆర్ అండ్ బి ఇఇ మహిపాల్ రెడ్డి, పిఆర్ ఇఇ సంగ మేశ్వర్‌రావు, డిఈ పాండునాయక్, జెఇ భాస్కర్‌రావు, సుధీర్, ఎఇలు, సంబందిత కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎంఆర్‌పిఎస్ రాజకీయ శక్తిగా ఎదగాలి

మార్చి 1న రాష్ట్ర కార్యవర్గ సమావేశం

విజయవాడ, సూర్య బ్యూరో : నిన్న జరిగిన సీఎం సభలో ఎస్సీ వర్గీకరణపై మాదిగలకు యిచ్చిన హామీని, అమలు చేస్తాడని ఆశించామని, వర్గీకరణపై ఒక్కమాట మాట్లాడకపోవడం దారుణమని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నాయకులు మేదర సురేష్‌లు విమర్శించారు. బుధవారం నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లిడ్గక్యాప్‌కు, జీవో నెం.25పై దాటవేసే వైఖరి అవలభించారని ఆరోపించారు. డప్పు కళాకారులకు 1500 పెన్షన్ ప్రకటించి బిచ్చగాడిలా కళాకారులను, అవమానించటం సరికాదన్నారు. కొంత మంది భజనపరులచేత సభ జరిపించి మాదిగలు నావెంట వున్నారని చెప్పుకోవడం తప్పన్నారు. నాలుగేళ్ళుగా వర్గీకరణ కేంద్రాన్ని ఒప్పించి చంద్రబాబు చేస్తారని ఆశించినా మాదిగలకు నిరాశే మిగిలిందన్నారు. కావులు, బ్రాహ్మణులకు కార్పొరేషన్‌లు ప్రకటించిన చంద్రబాబు 24 ఏళ్ళుగా ఉద్యమం చేస్తున్న మాదిగల హామీలను నిర్లక్ష్యం చేయటం చంద్రబాబు రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గత ఎన్నికలలో వైఎస్ జగన్‌పై కేవలం 5 లక్షల ఓట్ల తేడాతో చంద్రబాబు అధికారంలోకి రావటానికి మాదిగల ఓట్లే కీలకమని గుర్తుపెట్టుకోవాలన్నారు. చంద్రబాబు, వైఎస్ జగన్‌లకు ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో మాదిగల కు ఎస్సీ వర్గీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ అంత ముఖ్యమని వారు తెలి పారు. మాలల ఓట్లు పొందటం కోసం, మాది గల హక్కులు విస్మరించిన చంద్రబాబు ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో ఓటమి లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికలలో మాదిగలకు వాడుకోవటం అధికారంలోకి వచ్చాక మాట మార్చటం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. మాదిగలను చిన్న చూవు చూసే రాజకీయపార్టీలకు బుద్ధి చేప్పాలంటే మనం ఒక రాజకీయ శక్తిగా ఎదగాలని పిలువునిచ్చారు. మార్చి 1న విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం పెట్టామని భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సింగంపల్లి శ్రీను మాదిగ, జమళ్ళమూడి మార్కు మాదిగ, బూదాల శ్రీను మాదిగ, పల్లెపోగు ప్రసాద్ మాదిగ, పాలవాయిదాసు, ముడి జోసఫ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



'డి.వి.రావును ఎపి సమాచార హక్కు ప్రధాన కమిషనర్‌గా నియమించండి'



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపి సమా చార హక్కు కమీషన్ ప్రధాన సమాచార కమీషనర్‌గా సుప్రీం కోర్టు న్యాయవాది డి.వి.రావును నియమించాలని ఎపి బిసి యువజన సంఘాల తరవున అధ్య క్షులు కర్రి వేణు మాధవ్ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. వందకు పైగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, 3.5 కోట్ల పెండింగ్ కేసుల పరిష్కార దిశగా న్యాయ స్థానాలన్నీ 24 గంటలు పనిచేయాలని రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర నిర్వహించి పేదవాళ్ళకు సుప్రీంకోర్టు అందుబాటులో వుండాలంటే అన్ని రాష్ట్ర హైకోర్టులలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని గరీబ్ గైడ్ పేరిట స్వచ్చంద సంస్థను ఏర్పాటు చేసి అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈనెల 16న సీఎం సమక్షంలో, సుప్రీంకోర్టులో పూర్తిగా, ఉచితంగా న్యాయ సహాయం అందిస్తానని ప్రకటించిన మా వెనుకబడి తరగతులకు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది డి.వి.రావుని ఎపి సమాచార హక్కు ప్రధాన కమీషనర్‌గా నియమించవలసిందిగా కోరినట్లు వేణుమాధవ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

గిన్నీస్ బుక్‌లోకెక్కిన విద్యార్థికి సన్మానం



విజయవాడ, సూర్య బ్యూరో : ఇటీవల ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో 6,117 మందితో జరిగిన అతి పెద్ద కూచిపూడి నాట్య ప్రదర్శనలో ఏడవ తరగతి చదువుతున్న శ్రీ గౌతమ్ హైస్కూల్ విద్యార్థిని టి.మౌనిక పాల్గొని గిన్నీస్ బుక్ ఆఫ్ వర్ల్డ్ రికార్డ్ సాధించింది. ఈ సందర్భాన్ని వురస్కరించుకుని శ్రీ గౌతమ్ హైస్కూల్ విద్యార్థిని టి.మౌనికకు ఆ స్కూల్ డైరెక్టర్ ఎన్.సూర్యారావు అధ్యక్షతన బుధవారం జరిగిన సన్మాన సభలో అభినం దించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మౌనిక రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో అనేక ప్రదర్శనలు ఇచ్చి కలెక్టర్, గవర్నరు, నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తదితరులు చేతులమీదుగా ఎన్నో బహుమతులు పొందినదన్నారు. అటువంటి విద్యార్థిని ముందుముందు మరిన్ని విజయాలను సాధించి బంగారు భవిష్యత్ కలగాలని ఆశీర్వదించి, స్కూలుకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.

అనంతరం మౌనికకు నాట్యం నేర్పిన గురువు సిహెచ్‌అజయ్‌కుమార్‌ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌ఛార్జి పి.తులసి, ఉపాధ్యాయులు మోహన్, భాషా, వెంకటేశ్వరరావు, సుందర్, మెహబూనీ, విద్యార్దులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గెజిట్ సం. 33/కెఎస్‌టి/2018 ఫారం నెం. VI (ఎ) తేది:20-02-2018

[2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయవర్మైన నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శక చట్టం లో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాధమిక ప్రకటన

ఆర్.సి .జి1.48/2017 తేది:20-02-2018

ఈ దిగువ పేర్కొన్న షెడ్యూల్ దాఖలా భూములను కృష్ణ జిల్లా , గుడ్లవల్లేరు మండలము గుడ్లవల్లేరు గ్రామము నందు ప్రజా ప్రయోజనాల నిమిత్తము అనగా "దక్షిణమధ్య రైల్వే వారు గుడివాడ - మచిలీపట్నం - డబ్లింగ్ రైల్వే లైన్ నిమిత్తము అవసరమని కృష్ణ జిల్లా కలెక్టరు వారు భావించి నందున 2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయవర్మైన నష్ట పరిహారము పొందే హక్కు, పారదర్శక చట్టం లోసెక్షన్ 11(1)నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీ చేయుచున్నది.

సదరు భూసేకరణ వలన 5 మంది భూ యజమానులు మాత్రమే ప్రభావితము కాగలరు. నిర్వాసితులు లేరు. కావున పైన పేర్కొన్న చట్ట సెక్షన్ 12 అనుసారము సంక్రమించిన అధికారముల అనుసారము కృష్ణ జిల్లా కలెక్టరు వారు , రెవిన్యూ డివిజనల్ అధికారి, గుడివాడ వారు ,వారి సిబ్బంది,మరియు వారి పని వారలను, ఆ భూములు భూ సేకరణ కై, పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను విని యోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టము లోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుండి జిల్లా కలెక్టరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము / కొనుగోలు (క్రయ,విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయుట మైనది.

పై చట్టము లోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమేని అభ్యంతరములు / ఆక్షేపణలు వున్న యెడల, సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భూ సేకరణ అధికారి/ రెవిన్యూ డివిజనల్ అధికారి, గుడివాడ వారికి అభ్యంతరములు దాఖలు చేయ వచ్చును .

షెడ్యూలు

ప్రాజెక్టు పేరు: "దక్షిణమధ్య రైల్వే వారు గుడివాడ-మచిలీపట్నం డబ్లింగ్ రైల్వే లైన్ విత్ ఎలక్ట్రి ఫికేషన్ ను - శ్రీ డిప్యూటి చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ వారు ఏర్పాటు చేయుటకు,

జిల్లా కృష్ణ మండలము: గుడ్లవల్లేరు గ్రామము: గుడ్లవల్లేరు

క్రమ సంఖ్య	సర్వే నం. సబ్ డివిజన్ నెం.	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం.	భూమి యొక్క వివరణ మాగాణి/ మెట్ట	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు				చెట్లు మరియు కట్టడముల వివరాలు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	2	3	4		5	6	7	8	9	10
1	3-3	3.26	0.17	మాగాణి	[illegible]	2	5	53	¾	-
2	5	6.44	0.04	మాగాణి	[illegible]	3	5	53	11	-
3	52-1	2.71	0.07	మాగాణి	[illegible]	53	51	52/2	12	-
4	52-3	0.36	0.06	మాగాణి	[illegible]	70	52/4	70	52/2	-
5	52-4	0.06	0.01	మాగాణి	[illegible]	52/3	51	70	52/2	-
6	47-1	1.40	0.03	మాగాణి	[illegible]	51	47/2	162	48	-
7	47-2	1.96	0.08	మాగాణి	ఏ.పి.ఎస్.ఎం & పి.పి.ఆర్.యస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటి	47/1	46	162	48	-
8	47-3	0.05	0.03	మాగాణి	ఏ.పి.ఎస్.ఎం & పి.పి.ఆర్.యస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటి	162	46	162	47/2	కొబ్బరి - 3 ప్రహరి గోడ
9	46	4.79	0.13	మాగాణి	ఏ.పి.ఎస్.ఎం & పి.పి.ఆర్.యస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటి	47	45	162	48	కొబ్బరి - 21 ప్రహరి గోడ
10	45-5	0.34	0.05	మాగాణి	ఏ.పి.ఎస్.ఎం & పి.పి.ఆర్.యస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటి	46	45/6	103	45/2	కొబ్బరి -5
11	45-6	1.78	0.08	మాగాణి	ఏ.పి.ఎస్.ఎం & పి.పి.ఆర్.యస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటి	45/5	37	163	45/4	కొబ్బరి - 5 సిమెంట్ రేకుల షెడ్డు - 1
Total			0.75							-

సం/- బి. లక్ష్మీకాంతం I.A.S., కలెక్టర్, కృష్ణ

ఏపీ ఎంసెట్, ఐసెట్ పరీక్ష తేదీలు ఇవే

ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే వివిధ ప్రవేశపరీక్షల తేదీలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ఆయా ప్రవేశ పరీక్షల తేదీలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు రాజమహేంద్రవరంలో వెల్లడించారు. ఏప్రిల్ 19న ఎడ్‌సెట్, లాసెట్, ఏప్రిల్ 22 నుంచి 25 వరకు ఎంసెట్ ఇంజి నీరింగ్, ఏప్రిల్ 26న ఎంసెట్ (బైపీసీ) పరీక్షను నిర్వహించనున్నట్టు ప్రకటించారు. మే 2న ఐసెట్, 3న ఈసెట్, మే 10 నుంచి 12 వరకు పీజీ ఈసెట్, మే 4 నుంచి పీఈ సెట్ నిర్వహించనున్నారు. నన్నయ్య విశ్వ విద్యా లయంలో అవినీతి, అక్రమాల ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఏర్పాట్లు పూర్తయ్యాయని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మార్చి 2 వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి 17న టెట్ ఫలితాలను విడుదల చేస్తామన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా డీఎస్సీ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్టు చెప్పారు.

జగన్‌కు వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యం...

ఎన్డీయేకు మిత్రపక్షంగా ఉండి కూడా పార్లమెంట్‌లో తమ పార్టీ ఎంపీలు ఆందోళన చేశారని గంటా గుర్తు చేశారు. విభజన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. అన్ని రాష్ట్రాలకు ఇస్తున్నవే రాష్ట్రాలకు ఇస్తున్నారు తప్ప కొత్తగా ఇచ్చిందేమీ లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా అన్ని పక్షాలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌కు వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమైతే సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని గంటా అన్నారు.



కియా మోటార్స్ చకచకా

- వేగంగా సిద్ధమవుతున్న కియా కార్ల తయారీ కేంద్రం
- అనంతపురం జిల్లాలో పారిశ్రామిక మెరుపులు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఫ్రేమ్ ఇన్‌స్టలేషన్ ప్రారంభోత్సవం
- సరిగ్గా మరో ఏడాది కల్లా మార్కెట్‌లోకి మొదటి కారు
- రూ. 13,000 కోట్ల పెట్టుబడి, 11 వేల మందికి ఉపాధి

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్ర ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసేలా అనంతవురం జిల్లాలో ఏర్పాటుచేసిన భారీ ఆటోమొబైల్ తయారీ కేంద్రం కియా మోటార్స్ కీలక ఘట్టానికి చేరుకుంది. కరువు జిల్లాగా పేరెన్నికగన్న అనంతపురంకే కాకుండా నవ్యంధ్రకు మణిహారం కాబోతున్న




కియా కార్ల తయారీ పరిశ్రమల భారీ కేంద్రానికి ఫ్రేమ్ ఇన్స్టలేషన్ అనే ముఖ్యమైన విభాగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా పలు నిర్మాణపు పనులను శరపరం పరగా కొనసాగిస్తోంది. దక్షిణకొరియాకు చెందిన కియా సంస్థ దేశం లోనే అనేక ప్రాంతాలను జల్లెడ పట్టి చివరకు ఆంధ్రప్రదేశ్ లోని అనంతవురం జిల్లాలో అమ్మవారి పల్లె ను తమ కార్ల తయారీకి ఎంపికచేసుకుంది. 2017 ఏప్రిల్ 20న రాష్ట్ర ప్రభుత్వం-కియా మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నడుమ ఒక అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభంలో ఏడాదికి సుమారు మూడు లక్షల వాహనాల తయారీ లక్ష్యంగా నిర్ణయించారు. కాగా సుమారు రూ. 13 వేల కోట్ల పెట్టు బడితో ఈ మొత్తం ప్లాంట్ ఏర్పాటు చేసారు. ఈ భారీ ప్రాజెక్ట్ వల్ల నాలుగు వేల మందికి ప్రత్యక్షంగా, ఏడు వేల మందికి పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకా శాలు లభించనున్నాయి. ఉద్యోగ కల్పనలో స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కియా వారిని కోరింది. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా ప్రధాన ప్రాజెక్టుకు 535 ఎకరాలు, టౌన్ షిప్ కోసం 36 ఎకరాలు, శిక్షణ కేంద్రం కింద 11.20 ఎకరాలు, కొండగుట్టలో భాగంగా 91.22 ఎకరాలు కియా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. రైల్వే సైడింగ్, ట్రక్ టెర్మినల్ 150 ఎకరాలు బదలాయించే ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం భూమిని చదును చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రంగం పూర్తి చేసి కియా సంస్థకు అప్పగించింది. అనుకున్న ప్రకారం పనులు పూర్తి చేసి సరిగ్గా 2019 మార్చి కల్లా పూర్తిగా తయారైన మొదటి కారును ఈ ప్లాంట్ ద్వారా మార్కెట్ లోకి ప్రవేశపెడతామని



కియా సంస్థ ధీమా వ్యక్తం చేసింది. జిల్లాలో గుడిపల్లి, ఎర్రమంచి గ్రామాల పరిధిలో 40 అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నది కియ సంస్థ. కియ ప్రధాన ప్లాంట్లో ఇంజిన్ షాప్, బాడీ షాప్, పెయింట్ షాప్, సీట్ షాప్ తదితర చిన్న విభాగాలు ఏర్పాటవుతున్నాయి. నీటి శుద్ధి చేసే కేంద్రం, పవర్ ట్రైన్ షాప్ ను కూడా ఇక్కడ ఏర్పాటుచేస్తున్నారు. కియ రాక తో అనంతపురం జిల్లా పారిశ్రామికంగా ఎంతో ప్రగతి పథంలోకి ముందుకెళ్లనున్నది. పెనుకొండ చుట్టుపక్కల స్వరూపం మారబోతోంది. స్థానికంగా ఆంగ్లం, కొరియా భాష లో ప్రధాన సూచికలు కూడా ఏర్పాటు చేశారు. ప్లాంట్ చుట్టూ రహదారితో పాటు, పరిశ్రమలోకి రాకపోకలకు వీలుగా జాతీయ రహదారిని కలుపుతూ వంతెన నిర్మాణం కూడా చేపట్టారు.

వైసీపీతో కలసి పోటీచేసే అవకాశం లేదు

ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



వెలగపూడి, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో వైసీపీతో కలిసి పోటీ చేసే అవకాశం లేదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తేల్చి చెప్పారు. అవినీతి పార్టీతో కలిసి పనిచేసే ప్రసక్తే లేదన్నారు. అలాంటి వారిని బీజేపీ దగ్గరకు తీసుకోదన్నారు. కేంద్రం ఆదేశిస్తే ఒక్క క్షణం కూడా తాను మంత్రి పదవిలో కొనసాగనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, వైసీపీలు కలుస్తాయంటూ వస్తోన్న ఆరోపణల నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎయిమ్స్ నిర్మాణానికి దశలవారీగా నిధులు ఇస్తున్నామని మంత్రి చెప్పారు. పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.

సీఎం సీటు కోసం జగన్ ముప్పుతిప్పలు

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, సూర్య ప్రతినిధి : సీఎం సీటు కోసం జగన్ ముప్పుతిప్పలు పడుతు న్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. జగన్ రాజీనామాల డ్రామాలో ప్రజలు పడిపోరని ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా, ప్యాకేజీ గురించి మాట్లాడే స్థాయి రోజాకు లేదని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌వి లాలూచీ రాజకీయాలు

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఐఏఎస్ అధికారులపై విజయసాయిరెడ్డి చేసిన విమర్శలను ఏపీ వ్యవసాయ శాఖమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక వ్యక్తి దోపిడీ, సాయిరెడ్డి దురాశ వల్ల 12మంది ఐఏఎస్‌లు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చుకొనేందుకు కేంద్రంపై అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తామని స్పష్టంచేశారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయకపోతే చంద్రబాబుకి ఏం చేయాలో అన్ని తెలుసునన్నారు. జగన్ లాలూచీ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏపీకి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరన్నారు. మంత్రి మాణిక్యాలరావు చేసిన వ్యాఖ్యల్లో అర్థంలేదని కొట్టిపారేశారు. ఆయన ఓసారి పునరాలోచించుకుంటే మంచిదని హితవు పలికారు.

బ్రెయిన్ ట్యూమర్ల శస్త్రచికిత్సలో సరికొత్త విప్లవం

యశోద ఆసుపత్రిలో తొలి 3టి ఐ.ఎం.ఆర్.ఐ.

హైదరాబాద్, సూర్య ప్రతినిధి : మెదడులో ఏర్పడే గడ్డల శస్త్రచికిత్సకు సంబంధించి పెద్ద ముందడుగు పడింది. ఇటీవల విదేశాలలోని ప్రపంచ ప్రఖ్యాత వైద్యకేంద్రాలలో బ్రెయిన్ సర్జరీలలో విప్లవాన్ని తీసుకువచ్చిన ఇంట్రా ఆపరేటివ్ 3టి ఎం.ఆర్.ఐ.(ఐ ఎం.ఆర్.ఐ.) దేశంలో తొలిసారిగా యశోద గ్రూప్ హాస్పిటల్స్ లో నెలకొల్పారు. దీంతో మనదేశంలో మెదడులో గడ్డలకు ప్రస్తుతం చేస్తున్న శస్త్రచికిత్సను ఇది సమూలంగా మార్చివేయగలుగుతుంది. ఖచ్చితమైన, పూర్తి సురక్షితమైన, పదే పదే సర్జరీలు చేయాల్సిన అగత్యాన్ని తప్పించగల ఈ ఐ ఎమ్మారైతో కేంద్రనాడీ మండలం(సి.ఎన్.ఎస్.)లో ఏర్పడే గడ్డలను కూకటి వేళ్లతో తొలగించి వేయటానికి వీలవుతుంది. దీనితో మెదడులో గడ్డల చికిత్స ఇదివరకు ఎన్నడూ లేనంత ప్రభావశీలంగా, సమర్థంగా రూపొందుతుంది. గడచిన కొద్ది నెలల కాలంలో ఐఎమ్మారై ని ఉపయోగించి యశోద గ్రూప్ హాస్పిటల్స్ చెందిన సర్జన్లు వంద వరకూ సంక్లిష్టమైన మెదడు గడ్డల ఆపరేషన్లు చేశారు. న్యూరోనావిగేషన్ ఈ ఆపరేషనుకు ముందు అందించే 3డి చిత్రాలు ఇపుడు ఈ సమస్యను అధిగమించేందుకు ఉపయోగపడుతున్నాయి. యశోద హాస్పిటల్స్ అత్యాధునికమైన ఐ ఎమ్మారైని సమకూర్చుకున్న తరువాత మొదట సర్జరీలు చేయించుకున్న వారిలో శ్రీ రావిన్ కపాడియా (34) ఒకరు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ సాఫ్ట్ వేర్ ఇంజ నీరుకు లెఫ్ట్ ఫ్రంట్ టెంపోరల్ కారినోటొమీ(మెదడు గడ్డ) ఆపరేషన్ చేయటంలో సర్జన్లు ఐ ఎమ్మారై సహాయం తీసుకున్నారు. గత అక్టోబర్ 4న సర్జరీచేయగా ఆపైన అయిదు రోజుల్లోనే ఆయన ఆస్పత్రి నుంచి డిస్చార్జ్ అయివెళ్లారు. పూర్తిగా కోలుకున్న ఆయన ప్రస్తుతం సాధారణ జీవితం గడువుతున్నారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి వజ్రమ్మ(72) తీవ్రమైన తలనొప్పితో యశోద హాస్పిటల్స్ కు వచ్చారు. మెదడులో గడ్డ కారణంగా ఆమెకు ఈ పరిస్థితి ఏర్పడినట్లు గుర్తించిన డాక్టర్లు అక్టోబర్ 9 సర్జరీ చేశారు. గడ్డను తొలగించేందుకు చేసిన సర్జరీలో ఐ ఎమ్మారై కీలక పాత్రపోషించింది. సర్జరీ చివరన ఐ ఎం.ఆర్.ఐ. స్కాన్ నిర్వహించగా ఆ గడ్డలో కొంత భాగం మిగిలి పోయి నాడీ కరణాలతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నట్లు వెల్లడి అయ్యింది. దాంతో ఆపరేషను కొనసాగించి దానిని తీసివేశారు. తరువాత వయస్సు పై బడిన స్థితిలో కూడా వజ్రమ్మ వేగంగా కోలుకుని కొద్ది రోజుల్లోనే ఆస్పత్రి నుంచి డిస్చార్జ్ అయి వెళ్లారు. శ్రీ ఎం.కె.గాంధీ(65) మెదడులో పెరుగుతున్న గడ్డ కారణంగా ఆయనలో కంటి చూపు మందగిచటం(పెరిఫెరల్ లాస్ ఆఫ్ విజన్) మొదలయ్యింది. అందుకు కారణమయిన మెదడు గడ్డను తొలగించేందుకు యశోద సర్జన్లు చాలా క్లిష్టమైన సర్జరీ చేశారు. దీనిలో ఐ ఎమ్మారై వారికి సహా యంగా నిలిచింది. ఆ గడ్డను సమూలంగా తొలగించగలిగారు. ఆయన ఆస్పత్రి నుంచి డిస్చార్జ్ అయి వెళ్లారు. రాంచీ(జార్ఖండ్ రాష్టం)కు చెందిన పాలి బెనర్జీ(59) మెదడులో ఏర్పడిన కాన్సర్ గడ్డను తొలగింపజేసుకునేందుకు నగరానికి వచ్చారు. గత(డిసెంబర్) నెల 29న ఐ ఎమ్మారై సహకారంతో యశోద సర్జన్లు ఆ గడ్డను పూర్తిగా తొలగించగలిగారు. ఆపరేషన్ తరువాత అయిదు రోజుల్లోనే ఆమె ఆస్పత్రి నుంచి డిస్చార్జ్ అవగలిగారు. ఒక్క శస్త్రచికిత్సలోనే మెదడు గడ్డలను తొలగించే పని విజయవంతంగా పూర్తిచేయటానికి రియల్ టైమ్ ఇమేజెస్ అవసరం అవుతాయని, వీటి ద్వారా తొలగించినది కాకుండా ట్యూమర్ తాలూకు కణజాలం, అసాధారణ కణాలు ఇంకా ఏమైనా మిగిలి ఉన్నాయా పరీశీలించి వ్యవహరించటానికి ఐ ఎమ్మారై ద్వారా లభించే ఇమేజెస్ చాలా ఉపయోగపడతాయని యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ ఆనంద్ బాలసుబ్రమణియం చెప్పారు. యశోద హాస్పిటల్స్ న్యూరోసర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ బి.జె.రాజేష్, డాక్టర్ సవిత్ర్ శాస్త్రి, డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ శ్రీనివాస్ బొట్ల ఈ అత్యాధునిక నిర్ధారణ యంత్రం పనితీరును వివరించారు. ఈ రకమైన ఇమేజెస్ లేకుండా బ్రెయిన్ ట్యూమర్ల అంచులను ఖచ్చితంగా నిర్ధారించటం, వాటిని సమూలంగా తొలగించి వేయటం చాలా కష్టమైన పని అని అన్నారు.



ఎప్పటికప్పుడు అత్యధునిక వైద్యసాంకేతికతను సమకూర్చుకోవటం ద్వారా వ్యాధిగ్రస్థులకు వేగంగా ఉపశమనం కలిగించటానికి యశోద హాస్పిటల్స్ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, న్యూరోసర్జరీకి సంబంధించి జాతీయ, అంతర్జాతీయ వైద్యసంస్థల్లో శిక్షణపొందిన, పనిచేసిన అనుభవంగల యశోద సర్జన్లు ఐ ఎమ్మారై వంటి అత్యాధునిక చికిత్స విధానాలను ఉపయోగించి బ్రెయిన్ సర్జరీలు చేస్తున్నారని యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగా డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.రావు చెప్పారు.


కేంద్రంపై అసత్య ఆరోపణలు వద్దు

బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా రాష్ట్రానికి అన్ని నిధులు కేంద్రం కేటాయించిందని, కేవలం 15శాతం మాత్రమే ఇంకా ఇవ్వాల్సి ఉందని భాజపా ఎమ్మె ల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. రాజమహేంద్ర వరంలో జరిగిన మహిళా మోర్చా సమావేశంలో ఆయన రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ, వామపక్షాలపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల్లో 80 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుతున్నవేనన్నారు. అధికార, ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నట్లుగా కేంద్రం నిధులు కేటాయించలేదన్నది అవాస్తవమని తెలిపారు. పోలవరం ఖర్చు మొత్తం కేంద్రమే భరిస్తుందని పార్లమెంట్‌లో స్పష్టం చేశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు గురించి బడ్జెట్‌లో ప్రస్తావించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో సంతఎప్తి చెందిన సీఎం చంద్రబాబు గతంలో పత్రికాముఖంగా స్పందించిన వార్తల క్లిప్పింగ్స్‌ను ఆయన చూపిం చారు. ఏ రాష్ట్రం సాధించని నిధులు మనమే సాధించామని ఒకసారి, కేంద్రం అన్ని ఇచ్చింది ఇంతకు మించి అడగలేమని ఇంకోసారి సీఎం గతంలో పేర్కొ న్నారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం కేంద్రం ఏమి చేయలేదని ఎలా అంటున్నారని సోము వీర్రాజు ప్రశ్నించారు.

క్యాబినెట్ నిర్ణయం పట్ల ఉద్యోగుల హర్షం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి ఉన్న డి.ఎలలో ఒక విడత డి.ఎ ను విడుదల చేస్తూ రాష్ట్ర క్యాబినేట్ సమా వేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి మంత్రివర్గ సహచరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎ.పి. ఎన్.జి.వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్ బాబు, జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరువు భత్యం మంజూరు చేయవలసి ఉందని, ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరువు భత్యాన్ని విడుదల చేయాలని, పి.ఆర్.సి ఎరియర్స్ మంజూరు, నూతన పి.ఆర్.సి నియామకం చేయాలని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి క్యాబినెట్ సమావేశంలో డి.ఎను మంజూరు చేస్తామన్న తెలిపిన మేరకు నేడు క్యాబినెట్ సమావేశంలో చర్చించి డి.ఎను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. 2.092 శాతం పెంచిన డి.ఎ ను ఏప్రియల్ జీతంతో కలిపి పొందుతారని, మిగిలిన 16 నెలల డి.ఎను ఎరియర్స్ జి.పి.ఎఫ్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. నూతన పి.ఆర్.సి కమిటీని నియామకం, పి.ఆర్.సి. బకాయిల విడుదలపై సీఎం ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో సానుకూల ప్రకటన విడుదల చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.

చంద్రబాబును కలిసిన సంగీత దర్శకుడు కోటి



అమరావతి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రముఖ సంగీత దర్శకుడు కోటి కలిశారు. అమరావతిలోని సచివాలయానికి వెళ్లిన కోటి చంద్రబాబును కలిసి తన కుమారుడి వివాహ శుభలేఖ అందజేశారు. వివాహ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ఏపీ టెట్ నిర్వహణలో గందరగోళం

హైదరాబాద్, సూర్య ప్రతినిధి : ఏపీ టెట్ నిర్వహణలో గందరగోళం నెలకొంది. హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రాన్ని ఆఖరి నిమిషంలో మార్చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చర్లపల్లిలోని లక్ష్మణ్ ఐటీ అకాడమీలో నిర్వహించాల్సిన టెట్ పరీక్షా కేంద్రాన్ని చివరి నిమిషంలో హయత్‌నగర్ వివేకానంద్ ఇనిస్టిట్యూట్ పరీక్షా కేంద్రానికి మార్చారు. దీంతో దాదాపు 600 మంది విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇలా పరీక్షా కేంద్రాన్ని మార్చడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు మండిపడ్డారు. అనంతపురం జిల్లా హిందూపురం పరీక్షా కేంద్రంలో సర్వర్ మొరాయించి టెట్ పరీక్ష నిలిచింది. అందుబాటులో ఉన్న కంప్యూటర్ల కంటే ఎక్కువ మందిని కేటాయించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మరికొన్ని పరీక్షా కేంద్రాల్లో సర్వర్లు మొరాయించినట్లు సమాచారం.

జాతీయ విపత్తుల నివారణ సంస్థ వర్క్‌షాప్

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రపంచ వ్యాప్తంగా సంభవించే వడగాలులు, ముందస్తు ఉపశమన చర్యల పై తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేసి వాటి ఉత్తమ విధానాలు దేశంలో అమలు చేయటానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతోగానో ఉపయోగపడతాయని జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యులు ఆర్.కె జైన్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ వడగాలులపై 2015లో జపాన్‌లోని సెండాయ్‌లో నిర్వహించిన సదస్సుకు 175 దేశాల సభ్యులు హాజరై చర్చించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో భారతదేశ ప్రతినిధులు కూడా పాల్గొని జాతీయ ప్రణాళికను ఇందులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రపంచ దేశాలలో వడగాలులపై అవలంభిస్తున్న విధానాలను పరిశీలించి మన దేశంలో అవలంభించే కార్యాచరణను తగిన విధంగా అవలంభించాలన్న ఉద్దేశ్యంతో ఈ రెండు రోజుల సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వి శేషగిరిబాబు మాట్లాడుతూ వాతావరణంలోని చోటుచేసుకునే మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. ఉష్ణోగ్రతల్లో మార్పులు,వడగాలులపై సంసిద్ధత మరియు ఉపశమన చర్యలపై రాష్ట్ర విపత్తుల నిర్వ హణ శాఖ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిందన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న వారి సలహాలు, సూచనలతో వడగా లులతో సంభవించే నష్టాన్ని తగ్గించడానికి కృషి చేస్తా మన్నారు. నాగపూర్‌కు చెం దిన విశ్వేశ్వరయ్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.రాజశ్రీ కోటారి, భారత వాతావరణ సంస్థకు చెందిన సైంటిస్టులు డా.ఎం. మహాపాత్ర, కమల్ కిషోర్, వడగాలులపై సంసిద్ధత, ఉపశమన చర్యల రెండు రోజుల సదస్సులో రాష్ట్ర, జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యులు, 17 రాష్ట్రాల నుంచి డెలిగేట్స్, వివిధ యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు తదితరులు హాజరయ్యారు.



నకిలీ కరెన్సీనోట్లు మార్పిడిలో ముగ్గురు అరెస్టు

చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు


అన్నవరం(తూర్పుగోదావరిజిల్లా),మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరిజిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామంలో ముగ్గురు వ్యక్తులు నకిలీ కరెన్సీనోట్లు మార్పు చేసుకుంటున్న సమయంలో పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ప్రత్తిపాడు సీఐ అద్దంకి శ్రీనువాసరావు,అన్నవరం ఎస్సై కె. పార్ధసారధిలకు అందిన సమాచారం మేరకు చాకచక్యంగా వ్యవహరించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి పెద్దాపురం డీఎస్పీ సీహెచ్ వెంకటరామారావు బుధవారంనాడు స్థానిక పోలీసుస్టేషన్లో పత్రికా విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. గ్రామంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన గల దేవస్థానం ఆస్పత్రి మెయిన్‌గేటు దగ్గర మంగళవారం సాయంత్రం సుమారు 6గంటల సమయంలో మారుతీ సుజుకీ ఎర్టిగా కారు వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో వారిని సీఐ శ్రీనువాసరావు,ఎస్సై పార్ధసారధిలు అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద రూ. లక్ష నకిలీ కరెన్సీనోట్లు,రూ.50వేలు అసలు నోట్లు దొరికాయన్నారు. వీరిలో విశాఖజిల్లా పెదగంట్యాడ మండలం టి. దేవాడ గ్రామానికి చెందిన నమ్మి శ్రీనువాసరావు నకిలీ కరెన్సీనోట్లు మార్పిడి చేయడంలో బాగా అనుభవం సంపాదించాడని దీంతో పశ్చిమగోదావరిజిల్లా ఉప్పరగూడెం మండలం మెట్ట గ్రామానికి చెందిన వల్లభదాసు లక్ష్మణరావును రూ.50వేలు అసలు నోట్లు తీసుకుని వస్తే రూ. లక్ష నకిలీ కరెన్సీ నోట్లు ఇస్తానని చెప్పడంతో లక్ష్మణరావు అన్నవరం రావడం జరిగిందన్నారు. అయితే నకిలీ కరెన్సీనోట్లు మార్పు చేసుకుంటున్న సమయంలో పోలీసులు అరెస్టు చేశారని డీఎస్పీ వెల్లడించారు. ఇదిలా ఉండగా నకిలీకరెన్సీనోట్లు తీసుకొచ్చిన నమ్మి శ్రీనువాసరావుపై గతంలో కూడా ఇవే కేసులు నాలుగు వరకు ఉన్నాయని ఆ కేసులకు సంబంధించి బెయిల్‌పై విడుదలై మళ్లీ నకిలీకరెన్సీ కేసులో దొరకడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. కాగా ఇప్పటివరకు నకిలీ కరెన్సీ మార్పిడిలో సుమారు రూ.25లక్షల వరకు మార్చినట్లు శ్రీనివాసరావు పోలీసుల ఎదుట చెప్పడం విశేషం. అదే విధంగా వల్లభదాసు లక్ష్మణరావుకు సహాయకుడిగా వచ్చిన పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు జంక్షన్‌కు చెందిన మిద్దే రవికుమార్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.



వీరిపై ఐపీసీ సెక్షన్ 489కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అలాగే నమ్మి శ్రీనువాసరావును మరింత లోతుగా విచారించి కేసుకు సంబంధించిన మరిన్ని విషయాలను రాబట్టేందుకు విచారణ చేస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్సై చిరంజీవి తదితరులు ఉన్నారు.


అపోహలు సృష్టించే ప్రయత్నం

ఏపీ వైద్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



గుంటూరు, సూర్య ప్రతినిధి : అధికార, మిత్ర పక్షాల మధ్య వైసీపీ అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తి పాటి పుల్లారావు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభనేని సాయి ప్రసాద్‌ను మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కామినేని శ్రీనివాస్ అభినందించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై ఆఖరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని మంత్రి పుల్లారావు చెప్పారు. అయినా అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకపోవచ్చన్నారు.

విజయసాయిపై మండిపడ్డ ఐఏఎస్‌ల సంఘం



అమరావతి, సూర్య ప్రతినిధి : వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డిపై ఐఏఎస్ అధికారుల సంఘం మండిపడింది. సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్రపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా తప్పు బట్టింది. అధికారులపై రాజకీయ పార్టీలు అసత్య ఆరోపణలు చేయ డం, రాజకీయాలు అంట గట్ట డం తగదని సంఘం ప్రతినిధులు హితవు పలి కారు. పరిపాలన సజావుగా సాగేందుకు అధికారులు కృషిచేస్తుంటే వారికి రాజకీయాలు ఆపాదించడం సరికాదని ఆవేదన వ్యక్తంచేస్తూ ఈ మేర ఓ లేఖను విడుదల చేశారు.

ఏపీలో ఐఏఎస్‌ల బదలీకి రంగం సిద్ధం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదలీకి రంగం సిద్ధమైనట్లు తెలిసింది. పంచాయతీరాజ్ కమిషనర్‌గా ఉన్న రామాంజనేయులును బదిలీ చేసి ఆయన స్థానంలో ఇటీవలే ఐఏఎస్ హోదా వచ్చిన రంజిత్ భాషాను నియమించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రంజిత్ ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీ రాజ్, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ దగ్గర ఓఎస్‌డీగా పనిచేస్తున్నారు. మరోవైపు జేఎస్వీ ప్రసాద్‌ను కార్మికశాఖ కార్యదర్శిగా నియ మించే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. దుర్గగుడి ఈవోగా పని చేసిన సూర్య కుమారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ ఎండీగా నియమిస్తారని తెలు స్తోంది. పలువురు జాయింట్ కలెక్టర్లకు కూడా స్థాన చలనం ఉంటుందని సమాచారం. నెల్లూరు జిల్లా జేసీగా ఉన్న ఇంతియాజ్‌ను కడప జేసీగా బదిలీ చేస్తారని, పశ్చిమ గోదావరి జేసీ కోటేశ్వర్‌రావును నెల్లూరుకు బదిలీ చేసే అవకాశముందని తెలుస్తోంది. తిరుపతి సబ్‌కలెక్టర్‌గా ఉన్న ఇషాంత్‌ను రంపచోడవరం ఐటీడీఏ పీవోగా బదిలీ చేసే అవకాశాలున్నాయి.




లోక నాయకుడు జన నాయకుడయ్యేనా?



మక్కల్ నీధి మయ్యమ్ రాజకీయ పార్టీ ఆరంభం

జయలలిత మరణం తర్వాత తమిళనాడు రాజకీయాలు చాలా చిత్రాతి చిత్రమైన మలువు తిరుగుతున్నాయి. రకమైన రాజకీయ శూన్యత ఏర్పడిందన్నది వాస్తవం. ఈ తరుణంలో సినీ దిగ్గజాలు రజనీకాంత్, కమల్ హాసన్ రాజకీయరంగ ప్రవేశం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. సూపర్ స్టార్‌గా ఉన్న రజనీకాంత్ ప్రస్తుతానికి రాజకీయరంగ ప్రవేశం వాయిదా వేసినా కమల్ హాసన్ మాత్రం రాజకీయాలలోకి వచ్చే విషయంపై స్పష్టత ఇస్తునే, కొంత ఆలస్యంగా అయినా తన రాజకీయ పార్టీని ప్రకటించారు. పీపుల్స్ జస్టిస్ పార్టీ పేరుతో తన రాజకీయ ప్రస్థానానికి తగిన వేదికను ఏర్పాటు చేసారు. రామేశ్వరంలోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఇంటి నుంచి విశ్వనటుడు కమల్ హాసన్ తన రాజకీయ యాత్రకు శ్రీకారం చుట్టారు.
మధురైలో జరిగిన భారీ బహిరంగ సభలో కమల్ తన పార్టీకి సంబంధించిన జెండా, ఎజండా ఆవిష్కరించారు.
తను ఆయుధాన్ని మాత్రమేనని, సమస్యలపై తనని ప్రజలు తమకు నచ్చిన తీరుగా వాడుకోవచ్చని ఈ సందర్భంగా చెప్పాడు కమల్.
ఈ సభకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.

ఎట్టకేలకు విలక్షణ నటుడు కమల్ హాసన్ తన కొత్త పార్టీ పేరును అభిమానుల సమక్షంలో ప్రకటించారు. పార్టీ పేరును 'మక్కల్ నీతి మయ్యం' అని నామకరణం చేసినట్లు ప్రకటించారు. తమిళంలో మక్కల్ నీతిమయ్యం అంటే సెంటర్ ఫర్ పీపుల్స్ జస్టిస్ అని అర్థం. ఇకపోతే పార్టీ జెండా గురించి చూస్తే... ఒక చేతి మణికట్టుని మరో చేయి పట్టుకుని ఉన్న ఆరు చేతులు వున్నాయి. ఈ ఆరిండిటిలో మూడు ఎరువు రంగులో వుండగా మరో మూడు తెలువు రంగులో ఉన్నాయి. ఆ గుర్తు మధ్యలో తెల్లని నక్షత్రం ఉన్నట్లు డిజైన్ చేశారు. పార్టీ పేరును ప్రకటిస్తూ కమల్ హాసన్ ఇలా చెప్పుకొచ్చారు. తను ప్రజ ల్లో నుంచి వచ్చిన వ్యక్తిననీ, తలైవాను మాత్రం కాదని అన్నారు. ఒక్కరోజు ఆట కోసం రాజకీయాల్లోకి రాలేదని చెప్పు కొచ్చా రు. తనను తాను నాయకుడిగా భావించుకోవట్లేదని అన్నారు. రాజకీయాల్లోకి వస్తున్న సినీ హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్ కాగితవు పూలు వంటివారనీ డీఎంకే వర్కింగ్ ప్రెసి డెంట్ ఎం.కె.స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై విశ్వనటుడు కమల్ హాసన్ కూడా తనదైన శైలిలో స్పందించారు.
నేను కాగితవు పువ్వును కాదు, విత్తనాన్ని. దానిని నాటి చూస్తే ఏపుగా పెరుగుతా. విత్తనాన్ని ఎవరూ వాసన చూడాల్సిన పని లేదు' అని వ్యాఖ్యానించారు. రాజకీయ రంగంలో కొత్త శకాన్ని ప్రారంభించడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలంటూ ట్వీట్ చేశారు. కాగా కమల్ పార్టీ పవన్ కళ్యాణ్ జనసేనకు కాస్త దగ్గరగా వున్నట్లు అనిపిస్తోంది. లోగో విషయంలో కావచ్చు, విధానాల విషయంలోనూ కావచ్చు.
తన పార్టీ ప్రారంభించే ముందుకు రామేశ్వరంలోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చదివిన పాఠశాలకు వెళ్లాలనుకున్నా, కమల్ రాకని స్దానిక రాజకీయాల కారణంగా పాఠశాల యాజ మాన్యం అనుమతి ఇవ్వలేదని తనని పాఠశాలకు రాకుండా అడ్డుకోగలిగారు కానీ.. తాను నేర్చుకోవాలనుకున్న విషయాలను మాత్రం అడ్డుకోలేరు' అని కమల్ స్పష్టం చేయడం గమ నార్హం. ఈ సందర్భంగా ఆయన కలాం ఇంటికి వెళ్లి, కలాం పెద్ద సోదరుడు నుంచి ఆశీస్సులు అందుకున్న అనంతరం తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పుడు తమిళనాడు ప్రజల గుండెల్లో నేనున్నాను. ఇప్పుడు వారి ఇళ్లలోనూ ఉండాలనుకుంటున్నాను. సినిమాలకు, రాజకీయాలకు పెద్ద తేడా లేదు. రెండు రంగాలూ ప్రజలకే కోసమే.



కానీ, సినిమా ల కంటే రాజకీయాల్లో బాధ్యత ఎక్కువగా ఉంటుంది' అని కమల్ పేర్కొనటం విశేషం. కలాం చనిపోయినప్పుడు ఆయన అంత్యక్రియలకు ఎందుకు రాలేదు అని చాలా మంది తనను అడు గుతున్నారని.. అయితే తాను సాధారణంగా అంత్య క్రియలకు హాజరుకానని కమల్ వివరణ ఇచ్చుకున్న ఆయన ఇప్పుడు తన దగ్గర ఉన్న డబ్బంతా ప్రజలదేనని చెప్పుకొచ్చారు. అబ్దుల్ కలాం నివాసం నుంచి కమల్‌హాసన్ రాజకీయ యాత్రను ప్రారంభించి, యాత్రలో భాగంగా రామేశ్వరం, పరమకొడి, మదురైలో జరిగే బహి రంగ సభల్లో కమల్ పాల్గొని ప్రసంగించారు. సాయంత్రం మదురైలో అభిమానుల కోలాహలాల నడుమ జరిగిన భారీ బహిరంగ సభలో పార్టీ పేరును, జెండా వివరాలను ప్రకటించారు. తమిళ తల్లి పాటతో సభ ప్రారంభమైన తన పార్టీ కార్యాచరణకి సంబంధించి ఇప్పటికే కమల్‌కి పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల నుండి సలహాలు తీసుకొని, పూర్తి రంగం సిద్ధం చేసుకున్నట్టుగా తెలుస్తోంది.
ఈ సందర్భంగా డబ్బుకు ఆశపడి ఓట్లు అమ్ముకోవద్దని పిలుపునిచ్చారు కమల్. అన్ని వర్గాల సంక్షేమం కోసమే తమ పార్టీ పని చేస్తుందని చెప్పారు. రాష్ట్రం నుంచి అవినీతిని తరిమేస్తామన్నారు. కావేరీ తీర్పును అందరూ గౌరవించాలన్నారు. కులరాజకీయాలను అంతమొం దిస్తామని తెలిపారు. చంద్రబాబు, ఒబామా, పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవాల్ అందరూ తనకు ఇష్టమేనన్నారు. తాను సలహాలు ఇచ్చేవాడిని కాదన్నారు. మగాళ్లకు క్వార్టర్.. మహిళల కు స్కూటర్.. ఇలాంటి రాజకీయం ఇంకెన్నాళ్లని ఎద్దేవా చేశారు. పరోక్షంగా అధికార అన్నా డీఎంకేకు చురకలంటించారు.
కాగా తమిళ రాజకీయ పార్టీలన్నీ కమల్ రాజకీయ వ్యవహారాన్ని నిశితంగా గమనిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు రాజకీయ పార్టీతో కమల్ మార్పులు తీసుకు రాలేకపోయినా తమిళనాడులో రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశాలున్నాయి. లోకనాయకన్‌గా సినీ పరిశ్రమలోనూ అటు జనసామాన్యంలోనూ పేరు ప్రఖ్యాతులు గడించిన కమల్ రాబోయే భవిష్యత్‌లో ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడంతో ఆ పార్టీవైపు ప్రజలు మొగ్గు చూపే ఆస్కారం ఉందని కొందరు భావిస్తున్నారు. అయితే అన్నా డిఎంకెని పతనం చేసేందుకు మాత్రమే కమల్ హాసన్ ఉపయోగ పడతాడని కమల్, రజనీ కాంత్‌లు కలసినా రానున్న రోజులలో డిఎంకె పార్టీని అధికారంలోకి రానీయకుడా చేయలేరన్నది ఆ పార్టీ అధినేత స్టాలిన్ చేస్తున్న వ్యాఖ్య ఈ నేపథ్యంలో కమల్ పార్టీ రాజకీయ ప్రభావం తమిళనాడులో ఏ మేరకు ఉంటుందో చూడాలంటే రజనీ రాజకీయ రంగ ప్రవేశం జరిగాకనే అంచనాలు వేయవచ్చున్నది రాజకీయ విశ్లేషకుల భావన. కాగా రజనీ రాజకీయ ప్రవేశంపై మద్దతు తెలుపుతూ ప్రకటనలు గుప్పించిన సినీ పరిశ్రమ కమల్ పార్టీ ప్రకటనపై స్పందించలేదు. కాగా ఇప్పటికే కమల్ పలువరు సినీ నటులకు కూడా కలిసి రాజకీయంగా తనకు మద్దతు ఇవ్వాలని కోరిన విషయం విదితమే. అయితే తాజా రాజకీయ పరిణామాల ప్రభావంపై పలువురు సినీ నటులు వేచి చూసే ధోరణితో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది.








మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పోదరుడు మహ్మద్ ముత్తు మీరా లెబ్బీ మారీకర్ ఆశీస్సులు అందుకుంటున్న కమల్

చంద్రబాబే నా హీరో



మహాత్మా గాంధీ వీరాభిమానినని చెప్పిన కమల్ హాసన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన హీరో అని , ఆయన విజన్ అద్భుతమని కితా బిస్తూ చేసిన ప్రకటన ఇప్పుడు ఏపి రాజకీయాలలో సంచనం సృష్టిస్తోంది. తను పార్టీ పెడుతున్నట్లు తెలిసి ఏపీ సీఎం తనకు ఫోన్ చేశారని... తమిళనాడులో ప్రజలకు ఏం చేయాలనే విషయాలపై సలహాలు ఇచ్చినట్లు చెప్పుకు రావటం విశేషం. దీంతో ఆదర్శరాజకీయాలకు చంద్రబాబును అనుసరించే వారిలో కమల్ చేరారన్న హర్షం నెటిజన్లలో కనిపిస్తోంది..

నాన్న పార్టీలో చేరను



తన తండ్రి స్థాపించే రాజకీయ పార్టీలో చేరబోనని విశ్వనటుడు కమల్ హాసన్ కుమార్తె, హీరోయిన్ శృతిహాసన్ స్పష్టం చేశారు. ముఖ్యంగా తనకు రాజ కీయాల గురించి ఏమాత్రం అవగాహన లేదన్నారు. అయితే, తన తండ్రి రాజకీయప్రయాణానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అదేసమయంలో ఆయన వెంట నడిచే ఉద్దేశం తనకేమాత్రం లేదని స్పష్టం చేసారు. 21న తనకు సినిమా షూటింగ్ ఉండటం వల్లనే పార్టీ ప్రారంభసభకు హాజరు కాలేకపోయానని శృతిహాసన్ చెప్పారు.



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఇంటిలో ఛాయా చిత్ర ప్రదర్శనని పరిశీలిస్తున్న జన నేత కమల్ హాసన్

నా పేరు వక్కంతం వంశీ



నా పేరు సూర్య' చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్న వక్కంతం వంశీ.. దర్శకుడిగా తన పుట్టినరోజును 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా' చిత్రం సెట్స్‌లో జరువుకున్నారు. ఈ వేడుకలో నిర్మాత లగడపాటి శ్రీధర్, హీరో అల్లు అర్జున్, హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్, సీనియర్ హీరో అర్జున్, బన్నీవాస్, నదియా పాల్గొన్నారు.

వీరాధి వీరుడతడు






కేసీయార్ పుట్టినరోజును పురస్కరించుకొని బందూక్ లక్ష్మణ్ క్రియేటివ్ టీం చే రూపొందిన 'వీరాధి వీరుడు అతడు' అనే పాట కేసీయార్ జననం, బాల్యం, రాజకీయజీవితం, ఉద్యమ నేపధ్యం, తెలంగాణ సాధన, బంగారు తెలంగాణ దిశగా సాగుతున్న పరిపాలనను వివరిస్తూ రూపొందిన ఈ పాట సోషల్ మీడియాలో లక్షల వ్యూస్ తో హల్‌చల్ చేస్తున్నది, ముఖ్యంగా ఈ పాట విన్న కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) తన తండ్రిపై ఇంత మంచి పాటను రూపొందించి, ఆయనకు జన్మదిన కానుకగా ఇచ్చిన బందూక్ లక్ష్మణ్‌ని ప్రత్యేకంగా ప్రశంసించడం గమనార్హం. "పూసిన పున్నమి వెన్నెల మేన" అనే తెలంగాణ బ్రీత్ లెస్ సాంగ్ ని సృష్టించిన అదే టీం నుండి మళ్ళీ ఇంకో పాట రావడం సంచలనమైనది, ఈ పాటను18 మంది టాలీవుడ్ సింగర్స్ పాడటం విశేషం, కార్తీక్ కడగండ్ల సంగీతం సమకూర్చిన ఈ పాటకు సాహిత్యం: గోరేటి వెంకన్న, కాన్సెప్ట్ అండ్ డైరెక్షన్: బందూక్ లక్ష్మణ్, నిర్మాణం: ఎల్లో బూట్ ప్రొడక్షన్ హౌస్!

ఆస్కార్ అవార్డ్ వంటి అభినందన

దర్శకులు కావాలనుకునే కుర్రాళ్లలందరికీ కె.రాఘవేంద్రరావు ఒక గాడ్ వంటి వ్యక్తి. ఈ శతాధిక చిత్ర దర్శకుడు తీసిన సినిమాల్లో సగానికి పైగా సినిమాలు శతదినోత్సవం జరువుకున్న సినిమాలే. అలాంటి దర్శకుడితో కరచాలనం చేసే ఛాన్స్ వస్తేనే అదో మహా భాగ్యంగా భావిస్తారంతా. అలాంటిది, తను తీసిన సినిమా చూసి.. స్వయంగా రాఘవేంద్రరావు ఇంటికి పిలిపించుకొని.. ప్రశంసల వర్షం కురిపిస్తే ఎలా ఉంటుంది? చాలా రోజుల తర్వాత ఈ అదృష్టానికి వెంకీ కుడుములు నోచుకున్నాడు. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన చలో' సినిమా చూసి, ఆ చిత్రం చాలా బాగుందని ఫోన్ లో చెప్పడమే కాకుండా.. తన దగ్గరకు పిలిపించుకొని, చాలా సమయం వెచ్చించి తన సినిమా 'చలో' గురించి సావకాశంగా మాట్లాడడం తనకు అంతులేని సంతోషాన్ని కలిగిస్తోందని వెంకీ అన్నారు. అవును రాఘవేంద్రరావు వంటి దర్శక శిఖరం నుంచి కాంప్లిమెంట్స్ అందుకోవడం అంటే అది ఆస్కార్ అవార్డు తో సమానమని చెప్పడం అతియోశక్తి కాదు!!



త్రికోటి దర్శకత్వం కీరవాణి సంగీతం ప్రధానాకర్షణలుగా



రంజిత్-పాలక్ లల్వానీ జంటగా 'దిక్కులు చూడకు రామయ్య' ఫేమ్ త్రికోటి పేట దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జువ్వ'. ఎస్.వి. రమణ సమర్పణలో సొమ్మి ఫిలింస్ పై డా. భరత్ సోమి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఫిబ్రవరి 23న సినిమా విడుదలవుతుంది. ఈ సందర్భంగా హీరో రంజిత్‌తో ఇంటర్వ్యూ. -మాది వైజాగ్. చిన్నప్పట్నుంచి నాకు సినిమాలంటే ఆసక్తి. హైదరాబాద్‌లోనే ఎం.బి.ఎ చదివాను. అదే సమయంలో సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నించాను. హీరోగా చేయాలనే కోరికతో చిన్న చిన్న ప్రాలు చేయలేదు. 'నువ్వు నేను ఒకటవుదాం' సినిమా తర్వాత నేను నటించిన రెండో చిత్రమే 'జువ్వ'. మా స్వంత నిర్మాణ సంస్థలో సినిమాను రూపొందించాం. మా బ్యానర్‌లో సినిమా చేయాలని అనుకుంటున్న సమయంలో త్రికోటిగారు కలిశారు. రత్నంగారు చెప్పిన కథ ఓకే కావడంతో మూడు నెలలు స్క్రిప్ట్ వర్క్ చేశాం. అంతా పూర్తయిన తర్వాతే సెట్స్ పైకి వెళ్లాం. హైదరాబాద్, వైజాగ్, బెంగళూరు, మలేషియా లొకేషన్స్‌లో సినిమాను చిత్రీకరించాం. సినిమా చిత్రీకరణకు 85 రోజులు సమయం పట్టింది. ఇది ప్రేమకథా చిత్రమే. 'దిక్కులు చూడకు రామయ్యా' సినిమాను త్రికోటిగారు ఎలాగైతే డిఫరెంట్‌గా తీశారో.. ఈ సినిమాను కూడా అలాగే తీశారు. సాధారణ ప్రేమకథకు డ్రామాను కలిపి తెరకెక్కించారు. లవ్, కామెడీ, ఫైట్స్, పాటలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలగలిసిన కమర్షియల్ ఎంటర్‌టైనర్ అందరినీ మెప్పిస్తుంది. రత్నంగారు అందించిన కథలో చాలా ఆసక్తికరమైన ట్విస్టులుంటాయి. అలాగే కీరవాణిగారు అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. పాటలు మంచి స్పందనను రాబట్టుకున్నాయి. మలయాళ నటుడు అర్జున్‌ను ఇందులో విలన్‌గా పరిచయం చేశాం.

ఇందులో నా క్యారెక్టర్ పేరు రానా. ఓ సందర్భంలో హీరోయిన్‌ను చూసిన హీరో ఆమె కోసం ఏం చేశాడనేదే సినిమా. సినిమా ప్రారంభంలో అనుక్ను బడ్జెట్ కంటే.. కాస్త ఎక్కువే అయినా.. కథకు అవసరమనిపించే ఖర్చు పెట్టాం. మేం పెట్టిన ఖర్చుకు డబుల్ అవుట్‌పుట్ కనపడుతుంది.

మా అన్నయ్య భరత్ డాక్టర్. ఈ సినిమా కోసం నిర్మాతగా మారి సినిమా చేశారు. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను నిర్మించారు.

ఒక సబ్జెక్ట్ ఓకే అయ్యింది. బయటి బ్యానర్‌లో ఈ సినిమా ఉంటుంది. చర్చలు చివరి దశలో ఉన్నాయి. అన్ని కుదిరితే మేలో సినిమా షూటింగ్ ఉంటుంది!

సత్య గ్యాంగ్ సాంగ్స్ సూపర్



సాత్విక్ ఈశ్వర్‌ని హీరోగా పరిచయం చేస్తూ.. సిద్ధయోగి క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ వన్‌గా కర్నూలుకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు-వ్యాపారవేత్త మహేష్ ఖన్నా నిర్మిస్తున్న చిత్రం 'సత్య గ్యాంగ్'. పుష్కలమైన వినోదానికి కాస్తంత సందేశాన్ని జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆడియో వేడుక కర్నూల్ లో ఘనంగా జరిగింది. ఆదిత్య మ్యూజిక్.. ఈ చిత్రం ఆడియో విడుదల చేసింది. ఆడియోకు వస్తున్న స్పందనను పురస్కరించుకొని చిత్ర యూనిట్ ఆడియో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఇందులో హీరో సాత్విక్ ఈశ్వర్, హీరోయిన్ అక్షిత, నిర్మాత మహేష్ ఖన్నా, దర్శకుడు మరియు ఈ చిత్రానికి సంగీతం కూడా సమకూర్చిన ప్రభాస్, సినిమాటోగ్రాఫర్ అడుసుమిల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు. నిర్మాత మహేష్ ఖన్నా మాట్లాడుతూ.. 'సమాజంలో అనాధలనేవారు ఉండకూడదనే సందేశానికి వినోదాన్ని మేళవించి తీస్తున్న చిత్రం 'సత్య గ్యాంగ్'. హీరోగా పరిచయమవుతున్న సాత్విక్ ఈశ్వర్‌కి చాలా మంచి భవిష్యత్ ఉంది. ఇటీవల విడుదలైన పాటలకు మంచి స్పందన వస్తోంది. మా డైరెక్టర్ ప్రభాస్ మ్యూజిక్ డైరెక్టర్‌గానూ మంచి మార్కులు స్కోర్ చేశాడు. మార్చ్ 15 న సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ.. "సినిమా బాగా వచ్చిందన్నా.. మ్యూజిక్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోందన్నా అందుకు కారణం మా ప్రొద్యూసర్" అన్నారు. 'సత్య గ్యాంగ్' వంటి ఓ మంచి సినిమాతో హీరోగా పరిచయమవుతుండడం గర్వంగా ఉందని హీరో సాత్విక్ ఈశ్వర్ అన్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించే అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు అక్షిత కృతజ్ఞతలు చెప్పారు.

ప్రత్యూష్, హర్షిత, సుమన్, సుహాసిని, కాలకేయ ప్రభాకర్, షఫీ, జీవా, వినోద్, మహేష్ ఖన్నా, రాజేందర్, దిల్ రమేష్, బి.హెచ్.ఈ. ఎల్.ప్రసాద్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి.. కథ: సిద్ధయోగి క్రియేషన్స్, ఎడిటర్: నందమూరి హరి, కో-డైరెక్టర్స్: బీ నాగబాబు-కొండలరావు, నిర్మాత-దర్శకత్వపర్యవేక్షణ: మహేష్ ఖన్నా, సంగీతం-దర్శకత్వం: ప్రభాస్!!



సంత సెకండ్ షెడ్యూల్

సూర్య భరత్ చంద్ర ,శ్రావ్యా రావు జంటగా శ్రీ సుబ్రమణ్య పిక్చర్స్ పతాకంపై శ్రీ జైవర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తొన్న చిత్రం "సంత". మట్టి మనుషుల ప్రేమకథ అనేది ట్యాగ్ లైన్. నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శకుడు. ఓ సంత నేపధ్యంలొ ప్రేమకథగా ఫీల్ గుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ జోనర్‌లో తెరకెక్కుతొన్న ఈ సినిమా వరంగల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లొ ఇటీవలె ప్రారంభమై, తొలి షెడ్యూల్‌ను పూర్తి చెసుకుంది. నిర్మాత శ్రీజైవర్ధన్ మాట్లాడుతూ.. గ్రామీణ నైపధ్యంలో నడిచె ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా సంత తెరకెక్కుతోంది. తెలంగాణాలోని అందమైన లొకెషన్స్ లొ చిత్రీకరణ జరువుతున్నాము. తొలిషెడ్యూల్ పూర్తయింది. వీలైనంత త్వరగా షూటింగ్ కంప్లీట్ చెసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాము. మా టీమ్ అందరికీ మంచి పేరును తీసుకు వస్తుందన్నారు కిన్నెర, మధుమణి, తాగుబొతు రమేష్, రఘు కారుమంచి, జబర్దస్త్ ఫణి, ప్రసన్న, ఆర్.ఎస్.నందా, దుర్గేష్ తదితరులు నటించిన ఈ చిత్రానికి మాటలు: ఎస్.కె.అనీఫ్, పసునూరి రవీందర్, పాటలు: గోరెటీ వెంకన్న, కాసర్ల శ్యామ్, మౌనశ్రీ మల్లిక్, నిర్మాత : శ్రీ జై వర్దన్ బోయెనేపల్లి, కథ-కథనం-సంగీతం- దర్శకత్వం: నెల్లుట్ల ప్రవీణ్ చందర్!!

అహనా పెళ్లంటున్న అమీ జాక్సన్




శంకర్ సినిమాల్లో నటించిన హీరోయిన్స్ కెరీర్ అంత బాగుండనే అపోహ చాలా రోజులు ఉండేది. 'అపరిచితుడు'లో నటించిన సదా, 'శివాజీ'లో యాక్ట్ చేసిన శ్రీయ వంటివారు అప్పట్లో తెరమరుగవ్వడం అందుకు కారణంగా చెప్పొచ్చు. కానీ ఇప్పుడు చూస్తే.. శంకర్ దర్శకత్వంలో నటించిన సదా మినహా మిగతా అందరూ మంచి పొజిషన్‌లో ఉన్నారు. శంకర్‌తో 'జీన్స్, రోబో' సినిమాల్లో నటించిన ఐశ్వర్య ఇప్పటికీ బాలీవుడ్‌లో చక్రం తిప్పుతోంది. 'మనోహరుడు' (ఐ)లో నటించిన అమీ జాక్సన్ పరిస్థితి కూడా అలాగే అవుతుందేమో అని అందరూ భావించారు. కానీ శంకర్ మళ్ళీ ఆమెను 2.0'లో తీసుకోవడంతో ఆమె జాతకం మారిపోయింది. సరే ఇదంతా ఎందుకంటే.. 2.0' సినిమా పుణ్యమా అని జాతీయ స్థాయిలో పాపులర్ అయిన అమీ జాక్సన్.. ఈ సినిమా రిలీజ్ అనంతరం పెళ్లి చేసుకోవాలని ఫిక్స్ అయ్యిందని తెలుస్తోంది. మోడలింగ్ నుంచి సినిమాల్లోకి వచ్చిన అమీ.. మోడలింగ్ దేస్ నుంచి తను డేటింగ్ చేస్తున్న వ్యక్తిని త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు తెలుస్తోంది!!

ప్రభాకర్ జైనీకి పురస్కారం



నంది' అవార్డు గ్రహీత, ప్రముఖ నవలా రచయిత, అంపశయ్య దర్శకుడు ప్రభాకర్ జైనీకి తెలంగాణ స్వర్ణ కమలం బహూకరించారు. హైదరాబాద్ సారథీ స్టూడియోలో బీజేపీ సినిమా సెల్ అధ్వర్యంలో ప్రముఖ నటుడు సీవీయల్ నర్సింహరావు అధ్యక్షతన జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు ఎమ్మెల్యే జీ. కిషన్ రెడ్డి, యమ్మెల్సీ యన్. రామచంద్రరావు పాల్గొన్నారు. తెలంగాణా ప్రభుత్వం గత నాలుగేళ్ళుగా 'సింహ' అవార్డులు ప్రకటించకపోవడంతో కళాకారులు నిరాశలో ఉన్నారని అందుకే ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ అవార్డులతోపాటు నెలరోజుల్లోనే 'కాకతీయ' ఫిల్మ్ అవార్డులు ప్రకటిస్తామని చెప్పారు. తనకు లభించిన అవార్డు పట్ల ప్రభాకర్ జైని కృతజ్ఞతలు ప్రకటించారు. ఈ అవార్డు తాను సాధించడం వెనుక తన కుటుంబ సభ్యుల సహకారంతోపాటు, 'అంపశయ్య' సినిమాకి పనిచేసిన టీమ్ సహకారం ఉందని అన్నారు!!



నేనేమైనా షేక్ హ్యాండ్స్ కోసం ఇక్కడికి వచ్చానా?: కెనడా ప్రధాని ట్రూడో

- వారం రోజుల పర్యటన నిమిత్తం ఇండియాకు ట్రూడో
- ఇంత వరకూ ట్రూడోను కలవని ప్రధాని నరేంద్ర మోడీ
- ప్రజలను కలిసి మాట్లాడేందుకే వచ్చానన్న కెనడా ప్రధాని

ముంబయి : వారం రోజుల పర్యటన నిమిత్తం ఇండియాకు కుటుంబ సమేతంగా వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బుధవారం ముంబయిలో పర్యటిస్తున్న వేళ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ దేశాధినేత అయినా ఇండియాకు వస్తే ఆయనకు స్వయంగా స్వాగతం పలికి అతిథి మర్యాదల ఏర్పాట్లు పర్యవేక్షించే ప్రధాని నరేంద్ర మోడీ ఇంత వరకూ ట్రూడోను కలవలేదని విమర్శలు వస్తున్న వేళ, ట్రూడో మాట్లాడుతూ, తాను రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధాన్ని మెరుగుపరిచేందుకు, ప్రజలను కలిసి వారితో నేరుగా మాట్లాడేందుకు వచ్చానే తప్ప షేక్ హ్యాండ్లు, ఫోటోల కోసం కాదని చెప్పారు. వ్యాపారం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఇక్కడి ప్రజలకు కెనడా ఎంతో దగ్గరైందని, ప్రతి సంవత్సరమూ 1.2 లక్షల మంది విద్యార్థులు తమ దేశానికి విద్యాభ్యాసం నిమిత్తం వస్తుంటారని చెప్పారు. కాగా, ట్రూడోను షారూక్ ఖాన్, అమీర్ ఖాన్‌లతో పాటు ఐసీఐసీఐ ఎండీ చంద కొచ్చర్ కూడా కలిశారు.

కదిలిన లోకనాయకుడు

- తమిళ రాజకీయాల్లో కొత్త శకం
- రామేశ్వరం నుంచి కమల్ రాజకీయ యాత్ర
- పలు ప్రాంతాల్లో సభలు
- తమిళనాడులో కమల్ పార్టీకి రాజకీయంగా పెద్దగా అవకాశాలు లేవు
- తేలిగ్గా తీసిపారేసిన కాంగ్రెస్ సీనియర్ నేత



మదురై : తమిళనాడు రాజకీయాల్లో నవ శకం ప్రారంభమైంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అధికార అన్నా డీఎంకే, ప్రతిపక్ష డీఎంకేలతో పాటు ఎండీఎంకే, డీఎండీకే వంటి చిన్నా చితక పార్టీలు ఉండగా, అపారమైన అభిమాన బలం ఉన్న విలక్షణ నటుడు కమలహాసన్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. బుధవారం ఉదయం రామేశ్వరంలోని అబ్దుల్ కలామ్ స్వగృహం నుంచి ఆయన తొలి అడుగు వేశారు. కలామ్‌కు నివాళులు అర్పించిన కమల్ రామేశ్వరం, పరమకుడి, మదురై ప్రాంతాల్లో జరిగే బహిరంగ సభల్లో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పటికే కమల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కేరళ సీఎం పినరయి విజయన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులతో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్‌నూ కలసి చర్చించిన సంగతి తెలిసిందే. బీజేపీయేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనే కమల్ సమావేశాలు నిర్వహించడాన్ని పరిశీలిస్తుంటే, ఆయన కేంద్రంలోని అధికార కూటమికి సాధ్యమైనంత దూరంగానే ఉంటారన్న సంకేతాలు వెలువడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా, కమల్ మదురై సభను కవర్ చేసేందుకు దేశవ్యాప్తంగా అన్ని ప్రముఖ మీడియా సంస్థలకూ ఆహ్వానాలు అందాయి. ఢిల్లీ, కోలకతా, ముంబయి తదితర ప్రాంతాల నుంచి కూడా వార్తా సంస్థల ప్రతినిధులు ఇప్పటికే మదురై చేరుకున్నారని తెలుస్తోంది. ఆయన పార్టీపై ఇప్పుడు తమిళ తంబీలు చర్చించుకుంటున్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వీరప్ప మొయిలీ కమల్ పార్టీపై నీళ్లు చల్లారు. తమిళనాడులో కమలహాసన్ పార్టీ రాజకీయంగా ఎదిగేందుకు పెద్దగా అవకాశం లేదన్నారు. అవకాశాలు చాలా పరిమితమని చెప్పారు. తమిళనాడు రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మొయిలీ సుదీర్ఘ కాలం పని చేశారు. తమిళ రాజకీయాలపై మంచి అవగాహన కలిగిన ఆయన మాటల్ని కొట్టిపారేయడానికి వీలు లేదు. ఇక తమిళనాడు రాజకీయాలను ఎప్పటి నుంచో అన్నా డీఎంకే, డీఎంకే పార్టీలు శాసిస్తున్నాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నేటికీ అక్కడ రాణించలేకపోతున్నాయి. మరో వెపు సూపర్ స్టార్ రజనీకాంత్ సైతం రాజకీయాల్లోకి వస్తున్నట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కమలహాసన్ రాజకీయ రాణించడంపై అప్పుడే ప్రశ్నలు మొదలయ్యాయి. 'ప్రాంతీయంగా ప్రధాన పార్టీలుగా ఉన్న డీఎంకే, అన్నా డీఎంకేతో కలిస్తే తప్ప ఇతర ప్రాంతీయ పార్టీలకు తమిళనాడులో పెద్దగా చోటు ఉంటుందని నేను అనుకోవడం లేదు. కమలహాసన్ పార్టీకి అవకాశాలు చాలా పరిమితం. అన్నా డీఎంకే పతనం అవుతుందని, తాను ఆ స్థానాన్ని భర్తీ చేస్తానని కమల్ భావిస్తున్నారు. ఇది జరుగుతుందని నేను అనుకోవడం లేదు' అని మొయిలీ పేర్కొన్నారు. తమిళనాడులో డీఎంకేతో కలసి కాంగ్రెస్ బలంగానే ఉందని, రాష్ట్రంలో తన బలాన్ని పెంచుకుంటుందని అన్నారు.

'చైనా యుద్ధ నౌకలు రావడం లేదు'



న్యూఢిల్లీ : తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు మాల్దీవులకు సమీపంలో ఉన్నాయంటూ చైనా మీడియా వెల్లడించిన కథనాలను భారత్ కొట్టిపారేసింది. చైనాకు చెందిన ఒక్క యుద్ధ నౌక కూడా మాల్దీవులకు సమీపంగా లేదని, చైనా మీడియా చెబుతున్న మాటలన్నీ కూడా ఒట్టి అబద్ధాలేనని భారత నేవీ స్పష్టం చేసింది. మాల్దీవుల్లో నెలకొన్న సంక్షోభాన్ని ఆసరాగా చేసుకొని హిందూ మహా సముద్రంపై చైనా తన ఆధిపత్యాన్ని పెంచుకునే ఉద్దేశంతో తన యుద్ధ నౌకలను మాల్దీవులకు పంపించినట్లు వార్తలు వచ్చాయి. దీనితో అంతర్జాతీయ వార్తా సంస్థలు అప్రమత్తమయ్యాయి. అయితే, చైనా యుద్ధ నౌకల ఆగమన వార్తలపై ఆరా తీసిన భారత నావికా దళం అదంతా అబద్ధం అని కొట్టి పారేసింది. కాగా, మాల్దీవుల్లో సమస్య వచ్చిన ప్రతిసారి పరిష్కారం వంకతో భారత్ తన సైన్యాన్ని అక్కడికి పంపిస్తూ అడ్వాంటేజ్ తీసుకుంటుందని, మాల్దీవుల విషయంలో భారత్ సైన్య జోక్యం ఆపేయాలని చైనా అంటోంది. అయితే, భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది.

షాకింగ్!
సరిహద్దులో పాక్ ఆర్మీ హెలికాప్టర్లు



న్యూఢిల్లీ : పాకిస్థాన్ మరోసారి హద్దు మీరింది. సరిహద్దులో పిల్ల చేష్టలు ఆడబోయింది. ఓ పక్క చొరబాట్లకు పాల్పడుతూ, కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనకు దిగుతున్న పాక్ ఏకంగా హెలికాప్టర్లతో దేశంలోకి చొరబడే దుస్సాహసానికి ఒడిగట్టింది. ఏకంగా మూడు హెలికాప్టర్లతో పాక్ ఆర్మీ భారత భూభాగంలోకి అడుగుపెట్టింది. పూంఛ్ సెక్టార్‌లోని 300 మీటర్ల లోపలికి హెలికాప్టర్లు వచ్చాయి. భారత ఆర్మీ ఈ దృశ్యం చూసి అప్రమత్తం అయింది. దీంతో వెంటనే పాక్ ఆర్మీ హెలికాప్టర్లు తోకముడిచాయి. వెనుదిరిగి వెళ్లిపోయాయి. ఏ మాత్రం అవి ఆలస్యం చేసినా భారత బలగాల చేతులో నేలకూలి పెను సంచలనంగా మారేది. ఈ ఘటనపై భారత ఆర్మీ అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీనికి సంబంధించి పాక్ హైకమిషనర్‌కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే, పాక్‌లోని ఉన్నతాధికారుల దృష్టికి, అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్లే యోచన చేస్తున్నారు.

పీఎన్బీ నుంచి లాల్ బహదూర్ శాస్త్రి కూడా ఋణం తీసుకున్నారు

- పీఎన్‌బీ నుండి 5 వేల లోన్ తీసుకున్న లాల్ బహదూర్ శాస్త్రి
- మరణానంతరం రుణం చెల్లించామన్న శాస్త్రి తనయుడు
- నాన్న సొంత పనులకు ఆఫీసు కారు వాడవద్దన్నారని వెల్లడి



న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)కి దాదాపు రూ. 11,400 కోట్ల రుణాన్ని ఎగ్గొట్టి విదేశాలకు చెక్కేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ మరి తీసుకున్న ఆ రుణాలను చెల్లిస్తాడో లేక లిక్కర్ కింగ్ విజయ్ మాల్యా మాదిరిగా విదేశాల్లో ఉండే న్యాయ పోరాటం చేస్తాడో ప్రస్తుతానికైతే సస్పెన్సే. నీరవ్ జాడ గురించి ఇప్పటికే అన్వేషణ షురూ అయింది. ఈ స్కామ్‌లో ఎంత మంది చేతివాటం చూపించారో తెలుసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కూడా రంగప్రవేశం చేసింది. ఇటీవల కాలంలో మాల్యా, నీరవ్ వంటి బడా వ్యాపారులు బ్యాంకుల నుండి పలు (మోసపూరిత) మార్గాల్లో తీసుకున్న రుణాలను ఎగ్గొట్టి దర్జాగా విదేశాలకు చెక్కేస్తున్నారు. ఇదో నయా ట్రెండ్‌గా మారిపోతోంది. లక్షో, రెండు లక్షలో రుణాల కోసం తాము బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతుంటే ఇలాంటి వ్యాపారులు లాబీయింగ్ ద్వారా సంబంధిత అధికారులకు కమీషన్లు ముట్టజెప్పి తమ పని చేయించుకోవడంపై సాధారణ జనం గుర్రుగా ఉన్నారు. ఇది నేటి పాలకుల రాజదక్షత లేమికి, బ్యాంకు అధికారుల స్వార్థచింతనకు నిదర్శనంగా వారు భావిస్తున్నారు. అయితే, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పీఎన్‌బీ నుండి తీసుకున్న ఐదు వేల రూపాయల రుణాన్ని ఆయన మరణానంతరం ఆయన కుటుంబం తిరిగి చెల్లించి వారి నిజాయతీని చాటుకోవడం ఇక్కడ ప్రస్తావనార్హం. పీఎన్‌బీ స్కామ్ నేపథ్యంలో లాల్ బహదూర్ శాస్త్రి తనయుడు అనిల్ శాస్త్రి తన తండ్రి రుణం చెల్లింపు గురించి చెప్పారు. తాము స్కూల్‌కు టాంగాలోనే వెళ్లేవాళ్లమని, ఆఫీసు కారును సొంత పనులకు వాడరాదని తన తండ్రి చెప్పేవారని తన గత అనుభవాన్ని అనిల్ శాస్త్రి నెమరువేసుకున్నారు. '1964లో కొత్త ఫియట్ కారును కొనాలనుకున్నాం. అప్పట్లో దాని ధర రూ. 12 వేలు. నాన్నగారి బ్యాంకు ఖాతాలో ఏడు వేలే ఉన్నాయి. మరో ఐదు వేలను ఆయన బ్యాంకు నుండి రుణంగా తీసుకున్నారు. 1966 జనవరి 11న ఆయన కన్నుమూశారు. తరువాత ఆ రుణాన్ని మా అమ్మగారి పెన్షన్ నుండి తిరిగి చెల్లించాం' అని శాస్త్రి చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి వాడిన ఫియట్ కారు ప్రస్తుతం న్యూఢిల్లీలోని 1, మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్ వద్ద ప్రదర్శిస్తున్నారు. దేశ ప్రధానిగా ఆయన తీసుకున్న ఐదు వేల రుణాన్ని ఆయన కుటుంబం చెల్లించి భావి తరాలకు ఆదర్శంగా నిలిచింది. కానీ, నేడు మాల్యా, నీరవ్ మోడీ వంటి వాళ్లు రుణాలను ఎగ్గొట్టడంలో మోసగాళ్లకు 'రోల్ మోడళ్లు'గా మారారన్న విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

నీరవ్ మోడీ కేసులో ముఖేష్ అంబానీ బంధువు విపుల్ అంబానీ అరెస్ట్



ముంబయి : పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా 30కి పైగా బ్యాంకులకు వేల కోట్లకు టోకరా వేసిన నీరవ్ మోడీ కుంభకోణంలో ఇప్పటికే గీతాంజలి గ్రూప్ సీఎఫ్ఓ కపిల్ ఖండేల్వాల్, మేనేజర్ నితిన్ షాహి సహా పలువురిని అరెస్ట్ చేసిన సీబీఐ తాజాగా ఆయనకు సహకరించారన్న ఆరోపణలపై నీరవ్ మోడీ అనుబంధ 'ఫైర్ స్టార్ డైమండ్' ఆర్థిక విభాగం ప్రెసిడెంట్ విపుల్ అంబానీని అదుపులోకి తీసుకుంది. ఈ కేసు లో మరి నలుగురిని కూడా అరెస్ట్ చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి విపుల్ బంధువే. ఈ కేసులో ఇప్పటి వరకూ నీరవ్ కంపెనీల్లో పని చేస్తున్న 8 మందిని, గీతాంజలి గ్రూప్‌లో 10 మంది అధికారులను విచారించిన తరువాత విపుల్ సహా కొందరిని అరెస్ట్ చేశామని సీబీఐ అధికారులు తెలియజేశారు. నీరవ్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ కవితా మన్కికర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ అర్జున్ పాటిల్ తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు. ఇది ఇలా ఉండగా, నీరవ్ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించాలన్న పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరపనుంది.

భారత పేదలపై జూనియర్ ట్రంప్ ప్రశంసలు

- కష్టాలు వచ్చినా పేదల ముఖంపై చిరునవ్వు బాగుంది
- భారతదేశంలోని స్ఫూర్తి చాలా భిన్నమైనది
- దు:ఖజనులుగా కొందరు వ్యాపార దిగ్గజాలు



న్యూఢిల్లీ : భారత్‌లో వారం రోజుల వ్యాపార పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనయుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ దేశంలోని పేదలపై ప్రశంసలు కురిపించారు. ఎలాంటి కష్టనష్టాలు వచ్చినా సరే ఇక్కడి పేదల ముఖంపై చిరునవ్వు ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ దేశంలో ఉన్న 'స్ఫూర్తి' ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే చాలా భిన్నంగా ఉందని ఆయన చెప్పారు. అందువల్లే భారత్ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుందని ఆయన అన్నారు. ప్రపంచంలో విజయ పథాన దూసుకుపోతున్న వ్యాపార దిగ్గజాలు కొంత మంది తనకు తెలుసునని, కానీ వారిలో కొందరు ప్రపంచంలోనే అత్యంత విచారకరమైన వ్యక్తులుగా ఉన్నారని జూనియర్ ట్రంప్ మంగళవారం దేశంలోని ఓ ప్రముఖ న్యూస్ చానల్‌తో మాట్లాడుతూ అన్నారు. భారత్‌లోని మొత్తం నాలుగు నగరాల్లో నిర్మించిన 'ట్రంప్ టవర్స్' ప్రాజెక్టులకు ప్రచారం కల్పించడం కోసం ట్రంప్ జూనియర్ ఇక్కడికి వచ్చారు. అంతకు ముందు ఆయన న్యూఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో రియల్ ఎస్టేట్ డెవలపర్లతో భేటీ అయ్యారు.

పారికర్‌పై అలాంటి వార్తలు ఘోరం : వెంకయ్య



న్యూఢిల్లీ : సమాజానికి దర్పణం జర్నలిజం అని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. నారదుడు మొదటి జర్నలిస్టు అని చెప్పారు. లోక కల్యాణం కోసమే జర్నలిజం అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ సాహితీవేత్త ఎన్ఆర్ చందూర్- జగతి జర్నలిస్టు అవార్డు 2018ని ప్రముఖ జర్నలిస్టు, గిజ్‌మోడో మీడియా గ్రూప్ సీఈవో రాజు నరిశెట్టి (అమెరికా)కు అందించిన సందర్భంగా వెంకయ్య జర్నలిజంపై ప్రశంసల జల్లు కురిపించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జర్నలిస్టులు పోరాడారని, జర్నలిజం ఒకప్పుడు మిషన్‌గా ఉండేదని, ఇప్పుడు కమిషన్‌గా మారిందని అన్నారు. వ్యాపారం కోసం మీడియా సంస్థలు పెడుతున్నారని, ప్రజలతో గడపడం కన్నా ఆనందం మరొకటి లేదని అన్నారు. తెలుగు పాత్రికేయులు నిబద్ధతతో పని చేస్తున్నారని, ఎవరో ఒకరు చేసిన పొరపాట్లకు దేశాన్ని అవమానించడం సరి కాదని అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలు పత్రికలు పెట్టడం తప్పు అని, వ్యక్తిగత అవసరాలకు, వ్యాపార విస్తరణకు మీడియా సంస్థలు పెట్టడం వల్లే సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పత్రికలకు కొంత స్వీయ నియంత్రణ అవసరం అని చెప్పారు. పెద్ద కుంభకోణాలను బయటపెట్టిన ఘనత పాత్రికేయులదేని, జర్నలిజంలో విలువలు, ప్రమాణాలు పాటించాలని సూచించారు. పొరపాట్లు అంగీకరించినప్పుడే విశ్వసనీయత పెరుగుతుందని చెప్పారు. మనోహర్ పారికర్ బాగానే ఉన్నారని, కానీ, ఆయన చనిపోతే, మరొకరు సీఎం అవుతారని వార్తలు రాయడం ఘోరం అని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యానికి దగ్గరగా సంచలనాలకు దూరంగా మీడియా ఉండాలని వెంకయ్య సూచించారు.

రాహుల్ గాంధీపై యడ్యూరప్ప తీవ్ర వ్యాఖ్యలు



బెంగళూరు : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై కర్నాటక బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీని పిల్లోడు, కుర్రకుంక అని యడ్యూరప్ప వ్యాఖ్యానించారు. బీజేపీ సోషల్ మీడియా కాంక్లేవ్‌లో బుధవారం యడ్యూరప్ప మాట్లాడుతూ, కర్నాటకలో రాహుల్ ప్రచారం చేపట్టనుండడంపై విమర్శలు గుప్పించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాము మరిన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని, 150కి పైగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ పార్టీ మాత్రం నిజాయతీగా పేదలకు చేయూత ఇస్తోందని చెప్పారు. కాగా, ఏప్రిల్ - మేలో కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

పార్టీ అధ్యక్షుడిగా అనర్హుడు : పాక్ సుప్రీం తీర్పు

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ ముస్లిం లీగ్ (నవాజ్) పార్టీ అధ్యక్షుడిగా అనర్హుడు అని పాకిస్తాన్ సుప్రీం కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. పార్టీ అధినేతగా ఆయన తీసుకున్న నిర్ణయాలు శూన్యమైనవని, పనికిరానివని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సకిబ్ నిస్సార్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. పార్టీ అధ్యక్షుడిగా షరీఫ్ ఎవరికైనా టిక్కెట్లు కేటాయించడం చట్టవిరుద్ధం కిందకు వస్తుందని తెలిపారు. ఎలక్షన్ యాక్ట్-2017 ప్రకారం షరీఫ్ పార్టీ అధ్యక్షుడిగా అనర్హుడని పేర్కొంది. పనామా పేపర్స్ కుంభకోణంలో నవాజ్ షరీఫ్ పేరు బయటికి రావడంతో ఆయన లండన్ పారిపోయిన సంగతి తెల్సిందే. అప్పటి నుంచి ఆయన అక్కడే ఉండి పార్టీ కార్యకలాపాలు సాగిస్తున్నారు.


ఉగ్రవాదులు లక్ష్యంగా సిరియా బాంబుల వర్షం

- 200 మంది పౌరులు మృతి
- తూర్పు గౌటాపై విరుచుకుపడిన సైన్యం
- 57 మంది చిన్నారులు సహా 200 మంది మృతి
- క్షతగాత్రులతో కిక్కిరిసిన ఆసుపత్రులు
- మరో దాడికి అవకాశం



డమాస్కస్ : ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులను హతమార్చాలన్న ఉద్దేశంతో సిరియా సైన్యం బాంబుల వర్షం కురిపించడంతో 200 మంది పౌరులు మృతి చెందారు. కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాదుల అధీనంలోని తూర్పు గౌటా ప్రాంతంపై విరుచుకుపడిన సైన్యం విచక్షణారహితంగా బాంబులు వేసింది. బాంబులు వచ్చి పడుతుంటే, ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితిలో 57 మంది చిన్నారులు సహా 200 మంది మృత్యువాత పడగా, మరి 300 మందికి గాయాలు అయ్యాయని మానవ హక్కుల పరిశీలన సంస్థ పేర్కొంది. సోమవారం దాడుల్లో ప్రాణ నష్టం అధికంగా ఉందని, గాయపడిన వారి పరిస్థితి మరింత దయనీయమని, ఆసుపత్రుల్లో వారికి చికిత్స కష్టమవుతోందని తెలిపింది. మూడేళ్ల క్రితం డమాస్కస్ శివార్లలో జరిపిన దాడి తరువాత ఈ స్థాయిలో దాడి జరగడం ఇదే తొలిసారి. గౌటాలో దాదాపు నాలుగు లక్షల మంది నివాసం ఉంటుండగా, ఇక్కడ మరోసారి సైన్యం దాడికి పాల్పడవచ్చని 'అల్ వతన్' పత్రిక అభిప్రాయపడింది. ఇక్కడి సాధారణ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమని గడుపుతున్నారు.

'అయోధ్య రైల్వే స్టేషన్‌ను రామాలయం మాదిరిగా నిర్మిస్తాం'



అయోధ్య : అయోధ్యలో రైల్వే స్టేషన్ అభివృద్ధి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు రైల్వే శాఖ సహాయ మంత్రి మనోజ్ సిన్హా ఆ ప్రాంతానికి వెళ్లి కీలక ప్రకటన చేశారు. సదరు రైల్వే స్టేషన్‌ను రామాలయం నమూనాలో నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ రైల్వే స్టేషన్ ద్వారా దేశంలోని భక్తులు అందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అయోధ్యను సందర్శించే విధంగా అనుసంధానం చేయాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. చాలా ఏళ్ల నుంచి అయోధ్య రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలన్న చర్చలు జరుగుతున్నాయని, ఈ రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తి కాగానే, రామాలయ నిర్మాణం కూడా ప్రారంభమవుతుందని మనోజ్ సిన్హా తెలిపారు. ఈ రైల్వే స్టేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 80 కోట్లు కేటాయిస్తోంది.

విచ్చలవిడిగా గన్ కల్చర్ ఎఫెక్ట్

- డొనాల్డ్ ట్రంప్ కీలక ఆదేశాలు
- 'బంప్ స్టాక్స్' అమ్మకాలపై నిషేధం
- సెమీ ఆటోమేటిక్ రైఫిల్స్‌కు ఉపకరణాలు లభించవు
- త్వరలోనే ఉత్తర్వులు అమలులోకి వస్తాయన్న ట్రంప్
- ఆసుపత్రి నుంచి నేరుగా డిస్కోకు వెళ్లి ఎంజాయ్ చేసిన ట్రంప్, మెలానియా
- ఫ్లోరిడా కాల్పుల ఘటన బాధితులకు పరామర్శ
- అటుపై డిస్కోకు వెళ్లిన ట్రంప్ దంపతులు
- ట్రంప్‌తో కబుర్లు చెబుతూ కనిపించిన మెలానియా



వాషింగ్టన్ : అమెరికాలో విచ్చలవిడిగా గన్ కల్చర్ పెరిగిపోతుండడం, చిన్న చిన్న కారణాలకు కూడా తుపాకులు వాడుతూ హత్యలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతూ ఉండడం, ఉగ్రవాదులతో సమానంగా యుఎస్ పౌరులు విచక్షణారహితంగా కాల్పులకు దిగుతుండడంతో దేశవ్యాప్తంగా తుపాకులపై విమర్శలు పెరుగుతున్న వేళ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలో తుపాకుల అమ్మకాలపై ఆంక్షలను విధించారు. ఇటీవలి ఫ్లోరిడా స్కూల్ మారణకాండ తరువాత లక్షలాది మంది ప్రజలు తుపాకుల సంస్కృతి వద్దని నినదిస్తుండడంతో ట్రంప్ కొత్త నిర్ణయాలు ప్రకటించారు. గన్ 'బంప్ స్టాక్స్'పై నిషేధం విధిస్తున్నట్టు ఆయన తెలిపారు. సెమీ ఆటోమేటిక్ రైఫిల్స్‌కు సంబంధించిన ఉపకరణాలు ఇకపై మార్కెట్‌లో విక్రయించబోమని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు త్వరలోనే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. సెమీ ఆటోమేటిక్ తుపాకులను కొనుగోలు చేసి వాటిని ఆటోమేటిక్ చేసే 'బంప్ స్టాక్స్' జోడించి, నిమిషానికి 50 బులెట్లను కూడా కాల్చగలిగేలా మార్చవచ్చన్న సంగతి తెలిసిందే.

తన భార్య మెలానియాతో ట్రంప్‌కు విభేదాలు పెరిగాయని, భర్తకు ఆమె దూరంగా ఉంటోందని వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన భార్యను తీసుకుని డిస్కోలో నైట్ పార్టీకి వెళ్లి ఎంజాయ్ చేశారు. ఇటీవల ఫ్లోరిడాలోని ఓ స్కూల్‌లో మాజీ విద్యార్థి జరిపిన కాల్పుల్లో గాయపడిన వారిని పరామర్శించేందుకు బ్రోవార్డ్ హెల్త్ ఆసుపత్రికి వెళ్లిన ట్రంప్, మెలానియా బాధితులతో కాసేపు మాట్లాడారు. ఆ తరువాత అక్కడి నుంచి వారిద్దరూ మారా లాగో రిసార్ట్‌లో ఉన్న స్టూడియో 54లో జరుగుతున్న డిస్కో పార్టీకి వెళ్లి కాసేపు గడిపారు. ఆ సమయంలో మెలానియా తన భర్తకు చాలా దగ్గరగా ఉండడం, చొరవగా ఆయన చేతిని తీసుకుని తన చేతుల్లో వేసుకుని కూర్చోవడం చూసిన వాళ్లకు వారి మధ్య ఎటువంటి విభేదాలూ లేవని అర్థమైంది. ఇద్దరూ జాలీగా కబుర్లు చెప్పుకుంటుండగా, అదే పార్టీలో ఉన్న కొందరు ఆ దృశ్యాలను తమ సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. ఇప్పుడు ఆ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

ఘోర రోడ్డు ప్రమాదం




లక్నో : బుధవారం ఉదయం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అధికార బీజేపీ ఎమ్మెల్యే లోకేంద్ర సింగ్ దుర్మరణం పాలయ్యారు. బిజ్నూర్ జిల్లా సితార్‌పూర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారును వేగంగా వచ్చిన ఓ లారీ ఢీకొనగా, ప్రమాదంలో లోకేంద్ర అక్కడికక్కడే మరణించారు. ఆయన వెంటే ఉన్న ఇద్దరు గన్‌మన్‌లు కూడా మృతి చెందారు. కారులో ఎయిర్ బ్యాగ్స్ తెరచుకున్నా, అవి వారి ప్రాణాలను కాపాడలేకపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో రెండు వాహనాలు అతి వేగంతోనే ఉన్నట్టు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని లోకేంద్ర, ఆయన గన్‌మన్‌ల మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలిని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఫ్యాన్స్‌కు కుల్‌దీప్ క్షమాపణలు



సెంచూరియన్ : భారత మణికట్టు స్పిన్ మాంత్రికుడు కుల్‌దీప్ యాదవ్ అభిమానులకు క్షమాపణలు తెలిపాడు. ఎందుకంటే.. తన అకౌంట్ హ్యాకైంది. హ్యాకైతే క్షమాపణలు చెప్పడం ఏంటని సందేహిస్తున్నారా!. హ్యాకింగ్‌కు గురైన తన అకౌంట్ నుంచి ఏవేవో ఫొటోలు ప్రత్యక్షమ య్యాయట. ఈ కారణంగానే కుల్‌దీప్ క్షమాపణలు కోరాడు. కుల్‌దీప్ ప్రస్తుతం దక్షి ణాఫ్రికా పర్యటనలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం కుల్‌దీప్ ఇన్‌స్టాగ్రాం ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. ఏవేవో ఫొటోలు తన ఖాతాలో ప్రత్యక్షమయ్యాయి. కొద్ది నిమిషాల వ్యవధిలో తన అకౌంట్ హ్యాకింగ్‌కు గురైందని తెలుసుకున్నాడు కుల్‌దీప్. వెంటనే అప్రమత్తమైన కుల్‌దీప్ తన ట్విటర్ ద్వారా తన ఇన్‌స్టాగ్రాం ఖాతా హ్యాకింగ్‌కు గురైందని అభిమానులకు తెలిపాడు. అభిమానులను క్షమాపణలు కోరుతున్నాను. నా ఇన్ స్టాగ్రాంలో వచ్చిన పోస్టులకు నేను బాధ్యుడ్ని కాదు. కొద్ది నిమిషాల క్రితం నా అకౌంట్ ను ఎవరో హ్యాక్ చేశారు. నా పాస్‌వర్డ్‌ను మార్చుకుంటాను. అర్థం చేసుకున్నందుకు ధన్యవాదాలని కుల్‌దీప్ పేర్కొన్నాడు.



రఫాడించిన పాండే, ధోనీ

- చెరో అర్ధ శతకం నమోదు
- భారత స్కోరు 4 వికెట్లకు 188
- లక్ష్య ఛేదనకు దిగిన సఫారీలు
- 189 పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు ప్రారంభమైన ప్రస్థానం

సెంచూరియన్ : దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా కాపాడుకోగల స్కోరు సాధించింది. మనీశ్ పాండే (79; 48 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), ధోనీ (52; 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకాలతో చెలరేగడంతో నాలుగు వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. వర్షం పడ్డ సెంచూరియన్ మైదానంలో ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండి బంతి వేగంగా వెళ్లకున్నా ఈ జోడీ అద్భుతంగా ఆడింది. కష్టాల్లో పడ్డ జట్టును ఆదుకుంది. ఐదో వికెట్‌కు అజేయంగా 56 బంతుల్లోనే 98 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం లభించలేదు. ఓపెనర్ రోహిత్ శర్మ (0; 1 బంతుల్లో) ఇన్నింగ్స్ రెండో ఓవర్ తొలి బంతికే డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలో వన్‌డౌన్‌లో వచ్చిన సురేశ్ రైనా (30; 24 బంతుల్లో 5x4)తో కలిసి శిఖర్ ధావన్ (24; 14 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) వేగంగా ఆడాడు. అయితే 44 పరుగుల వద్ద ధావన్‌ను డుమిని ఔట్ చేశాడు. మరో పరుగు వ్యవధిలోనే సారథి విరాట్ కోహ్లీ (1; 5 బంతుల్లో)ను జూనియర్ డాలా అత్యద్భుతమైన బంతికి కీపర్ క్యాచ్ ఇచ్చేలా చేశాడు. ఈ క్రమంలో ఎంఎస్ ధోనీ (52 నాటౌట్) అండతో మనీశ్ పాండే (79 నాటౌట్) చెలరేగి ఆడాడు. కళ్లు చెదిరే సిక్సర్లు, చక్కని బౌండరీలు సాధించి అర్ధశతకం సాధించాడు. ధోనీ సైతం చివరి ఓవర్లలో భారీ సిక్సర్లు, బౌండరీతో చెలరేగి అర్ధశతకం పూర్తిచేశాడు. వీరి బ్యాటింగ్ ధాటికి చివరి నాలుగు ఓవర్లలో భారత్ 55 పరుగులు చేసింది. బౌలర్ల బౌలింగ్‌పై ఆధారపడి మ్యాచ్ ఫలితం ఉంటుంది.

వర్షం కారణంగా మహిళల టీ20 రద్దు



సెంచూరియన్ : దక్షిణాఫ్రికా–భారత్ మహిళల మధ్య జరుగుతున్న నాలుగో టీ20 వర్షం కారణంగా రద్దు అయ్యింది. వర్షం తగ్గినా.. అవుట్ ఫీల్డ్ బురదమయంగా ఉండడం, మరి కొద్ది గంటల్లో పురుషుల మ్యాచ్ ప్రారంభం కానుండడంతో అంపైర్లు ఈ మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇదే భారత మహిళల టీ20 చరిత్రలో రద్దు అయ్యిన తొలి మ్యాచ్ కావడం విశేషం. దీంతో హర్మన్ ప్రీత్ సేన నిర్ణయాత్మక ఐదో టీ20 ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే 2–1తో ఆధిక్యంలో ఉన్న భారత మహిళలు చివరి మ్యాచ్ గెలిస్తే సిరీస్ వశం అవుతోంది. లేకుంటే డ్రాగా ముగియనుంది. అంతకు ముందు ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టు మ్యాచ్ నిలిచిపోయే సమయానికి 15.3 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసింది. ఓపెనర్లు కెప్టెన్ నికెర్క్ (55; 47 బంతులు, 6 ఫోర్లు, 2 సిక్సులు), లిజెల్లే లీ(59; 39 బంతులు,2 ఫోర్లు, 5 సిక్సర్లు, నౌటౌట్)లు రాణించారు. పురుషుల మ్యాచ్ కోసం మైదాన సిబ్బంది కృషి చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చారు.

ప్రాణం మీద ఆశలు వదులుకున్నా



ఓ క్రమంలో చనిపోయాననుకున్నా కూడా

లాస్‌ఏంజిల్స్ : పండంటి బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం ఆరోగ్య సమస్యల కారణంగా చాలా ఇబ్బంది పడ్డానని అమెరికా స్టార్ టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ చెప్పింది. ఒకానొక సమయంలో చచ్చిపోయాననే అనుకున్నానని తెలిపింది సెరెనా. ప్రపంచ మాజీ నంబర్‌వన్ సెరెనా విలియమ్స్... గత ఏడాది సెప్టెంబరులో ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె ఎంతో నరకయాతన అనుభవించినట్లు ఈ ఏడాది జనవరిలో ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది. తాజాగా ఇదే అంశాన్ని మరోసారి ప్రస్తావించింది సెరెనా. గత ఏడాది సెప్టెంబరు 1న ఒలింపియాకు జన్మనిచ్చాను. బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం ఆరు రోజుల పాటు ఏం జరుగుతుందో తెలియలేదు. చచ్చిపోయాననే అనుకున్నా. ఎంతటి నరకయాతన అనుభవించానో నాకే తెలుసు. ఒక రోజు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాను. వెంటనే వైద్య సిబ్బందిని పిలిచి నా శరీరంలో ఏదో జరుగుతుంది. సీటీ స్కాన్ తీయాలని కోరాను. మొదట వారు ఏదో స్కాన్ తీసి ఏమీ లేదని తెలిపారు. కానీ, నేను అథ్లెట్‌ని. నా శరీరంలో మార్పులను కాస్త అంచనా వేయగలను. మరోసారి వైద్యులను సీటీ స్కాన్ తీయాలని కోరగా.. వారు దాన్ని నిర్వహించి ఊపిరితిత్తుల్లో పలు చోట్ల రక్తం గడ్డ కట్టిందని చెప్పారు. ఇదంతా బిడ్డ పుట్టిన 24 గంటల్లోపే జరిగింది. గుండె కొట్టుకునే వేగం బాగా ఎక్కువగా ఉందని అంతకుముందు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి పాపను బయటికి తీశారు. అదృష్టవశాత్తూ కాస్త కోలుకుని ఇంటికి తిరిగి వచ్చాను. కానీ, ఆరు వారాల పాటు మంచానికే పరిమితమయ్యాను. ఆ సమయంలో నా బిడ్డను చూస్తే ఓ పక్క సంతోషం.. మరోపక్క నాకే ఎందుకు ఇలా జరిగింది అని ఆలోచన. ఎంతో కుమిలిపోయాను అని సెరెనా తెలిపింది. నేను పూర్తి స్థాయిలో కోలుకోగలిగాను అంటే అదంతా వైద్యుల సహకారమే. వారే లేకపోతే నేను ఈ రోజు ఇలా ఉండేదాన్ని కాదు అని సెరెనా ఈ సందర్భంగా వైద్యులకు ధన్యవాదాలు తెలిపింది.

భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటి?



న్యూఢిల్లీ : భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటి? అని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ తన ట్విటర్ ద్వారా అభిమానులకు ప్రశ్న సంధించాడు. అసలే క్రికెట్‌కు మన దేశంలో అభిమానులు ఎక్కువ. అలాంటప్పుడు ఇర్ఫాన్ ప్రశ్నకు స్పందించకుండా ఉంటారా చెప్పండి. తాజాగా ఇర్ఫాన్ పఠాన్ తన ట్విటర్‌లో ఇండియన్ క్రికెట్ లవర్స్ అందరికీ ఒక ప్రశ్న. భారత క్రికెట్ ఎదు గుదల వెనుక ఉన్న కారణం ఏమిటి? అని ప్రశ్నించాడు. అంతే అభిమానులు చిటికెలో స్పందించారు. ఇప్పటికీ జవాబులు చెబుతూనే ఉన్నారు. ఇంతకీ వారు ఇచ్చిన జవాబు ఏమిటి? భారత్ క్రికెట్ ఎదుగుదలకు కారణం ఏమిటో వారి జవాబుల్లో చూద్దాం. అధిక శాతం మంది అభిమానులు భారత క్రికెట్ ఎదుగుదలకు కారణం ప్రధానంగా ముగ్గురని పేర్కొన్నారు. వారే సౌరభ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ. ఫిక్సింగ్ ఆరోపణలతో సత మవుతున్న భారత జట్టును గంగూలీ తన నాయకత్వంతో సమర్థంగా ముం దుకు నడిపించాడు. ఆ తర్వాత ధోనీ ఏ భారత సారథికి సాధ్యం కాని రీతిలో దేశానికి రెండు ప్రపంచకప్‌లు అందించాడు. ఇప్పుడు కోహ్లీ.. జట్టును ఎంత విజయవంతంగా నడిపిస్తున్నాడో మరోసారి చెప్పనవసరం లేదు. వన్డే, టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అంతేకాదు సఫారీ గడ్డపై వన్డే సిరీస్ గెలిచి 20ఏళ్ల అభిమానుల కలను సాకారం చేశాడు. ఈ ముగ్గురు భారత్ క్రికెట్ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు.

మరికొందరు అభిమానులు ఏమన్నారంటే..

★ దేశవాళీ, ఐపీఎల్ కూడా భారత క్రికెట్ ఎదుగుదలలో కీలకపాత్ర పోషించాయని మరవొద్దు. అలాగే కపిల్ దేవ్‌ని కూడా.

★ గంగూలీనే ప్రధాన పాత్ర పోషించాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాళ్లైన ద్రవిడ్, లక్ష్మణ్, సచిన్. ఆ తర్వాత ధోనీ, యువీ, జహీర్, భజ్జీ.

★ గంగూలీ, ధోనీ, కోహ్లీతో పాటు మాజీ కోచ్‌లు జాన్ రైట్, గ్యారీ కిర్‌స్టన్, అనిల్‌కుంబ్లే కూడా కీలకపాత్ర పోషించారు.

కోహ్లీ సేనను దాటేసిన ఆసీస్



న్యూఢిల్లీ : ఓటమనేది లేకుండా ముక్కోణపు ట్వంటీ 20 సిరీస్‌ను ఆస్ట్రేలియా సొంతం చేసుకుంది. మరోవైపు ఐసీసీ టీ20 తాజా ర్యాంకింగ్స్‌లోనూ ఆసీస్, టీమిండియాను వెనక్కి నెట్టేసింది. దాదావు పదిహేను పాయింట్లు మెరుగు పరుచుకున్న ఆసీస్ రెండో స్థానంలో నిలవగా, భారత్ మూడో స్థానానికి పరిమితమైంది. పాకిస్తాన్ 126 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానం సొంతం చేసుకోగా, అదే రేటింగ్ పాయింట్లున్న ఆసీస్ ఓవరాల్ పాయింట్లలో వ్యత్యాసంతో రెండో స్థానంలో ఉండగా, 122 పాయింట్లతో భారత్ మూడో స్థానంలో ఉంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల మధ్య టీ20 ట్రై సిరీస్ నిర్వహించగా, కివీస్, ఆసీస్‌లు ఫైనల్ చేరాయి. కాగా నేడు జరిగిన ఫైనల్లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో కివీస్‌పై ఆసీస్ నెగ్గిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోన్న విరాట్ కోహ్లీ సేన తొలి టీ20లో నెగ్గగా, నేడు రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. అయితే మూడు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసినా భారత్ ర్యాంకుల్లో మాత్రం ఏ మార్పు ఉండదు. బుధవారం సెంచూరియన్ వేదికగా సూపర్ స్పోర్ట్స్ పార్క్ మైదానంలో జరిగింది. ఈ మ్యాచ్‌లోనే కాదు ఈ సిరీస్‌లోని ఆఖరు మ్యాచ్‌లో విజయం సాధించినా... పెద్దగా రేటింగ్స్‌లో కొంత మెరుగుపడ్డప్పటికీ... ర్యాంకింగ్స్‌లో మాత్రం భారత్ ముందుకు సాగే అవకాశం లేకదు. కానీ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2–1తో విజయం సాధిస్తే... మాత్రం మరిన్ని రేటింగ్ పాయింట్స్ కోల్పోవల్సి వస్తుంది.

లీగ్ ప్రారంభానికి ముందే నైట్‌రైడర్స్‌కు షాక్

- గాయపడ్డ విధ్వంసకర బ్యాట్స్‌మన్ క్రిస్‌లిన్
- నాయకత్వ పగ్గాలు అప్పగించే యోచనలో కోల్‌కతా
- గాయంతో ఆందోళనలో కోల్‌కతా యాజమాన్యం



కోల్‌కతా : ఐపీఎల్–11 సీజన్ ప్రారంభం కాకముందే కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. ఆ జట్టు కీలక ఆటగాడు ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ క్రిస్‌లిన్ గాయపడ్డాడు. అతనికే నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్న కోల్‌కతా ఫ్రాంచైజీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. రెండు సార్లు కోల్‌కతాను టోర్నీ విజేతగా నిలబెట్టిన గంభీర్‌ను కాదని వేలంలో రూ. 9.6 కోట్లకు ఈ స్టార్ బ్యాట్స్‌మన్‌ను తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ విధ్వసంకర ఆటగాడు టీ20 ట్రైసిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో కివీస్ ఆటగాడు రాస్ టేలర్ ఆడిన షాట్ బంతిని అందుకునేందుకు డైవ్ చేశాడు. ఈ క్రమంలో అతడి కుడిచేతి భుజానికి గాయం అయింది. వెంటనే క్రిస్‌లిన్‌ను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు స్కానింగ్ చేయగా ఎడమ చేతి భుజం ఎముకకు గాయమైనట్లు గుర్తించారు. వారి సూచన మేరకు బ్రేస్ ధరించి లిన్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చాడు. గత ఐపీఎల్‌లో బౌండరీ ఆపే ప్రయత్నంలో ఇదే తరహాలో గాయపడి తన ఎడమచేతి భుజానికి శస్త్ర చికిత్స కూడా చేయించుకున్నాడు. ఇప్పటికే క్రిస్‌లిన్ మొత్తం మూడుసార్లు తన ఎడమ భుజానికి సర్జరీ చేయించుకున్నాడు. దీంతో దుబాయ్‌లో ప్రారంభం కాబోతున్న పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్(పీఎస్‌ఎల్)కు పూర్తి స్థాయిలో దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో క్రిస్‌లిన్ ఐపీఎల్ వరకు కోలుకుంటాడో లేదో అని కోల్‌కతా శిభిరంలో ఆందోళనలు నెలకొన్నాయి.

ఐపీఎల్ టైమ్‌లో పుజారా ముందస్తు వ్యూహం!



న్యూఢిల్లీ : ఏప్రిల్‌లో అందరు క్రికెటర్లు ఐపీఎల్‌కు అతుక్కుపోతే టీమిండియా నయావాల్ ఛెతేశ్వర్ పుజారా ఇంగ్లాండ్ సిరీస్ కోసం ముందుగానే సన్నాహం మొదలుపెట్టాడు. ఆగస్టులో ఇంగ్లాండ్ జట్టుతో ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్‌కు ముందుగా అక్కడ కౌంటీ క్రికెట్ ఆడనున్నాడు. ఆగస్టులో మనం టెస్టు మ్యాచులు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో నేను కౌంటీల్లో సత్తా చాటాలని కోరుకుంటున్నాను. 2015లో కౌంటీ ఛాంపియన్‌షిప్ గెలిచినప్పుడు నేను యార్క్‌షైర్‌తో ఉన్నాను. నాణ్యమైన ప్రొఫెషనల్ ఆటగాళ్లున్న జట్టది. వారితో కలిసి ఆడటం నన్ను మరింత మెరుగైనవాడిగా చేస్తుంది అని పుజారా అన్నాడు. ముందుగానే అక్కడ ఆడటం వల్ల అక్కడి వాతావరణం, పిచ్‌ల స్వభావం తెలుస్తుందని పుజారా అభిప్రాయం. హెడింగ్లేలో సమ్మర్‌కు ముందుగానే 4, 6 డిగ్రీల వేడి వాతావరణంలో ఆడటం ఏ బ్యాట్స్‌మన్ టెక్నిక్‌కైనా పరీక్ష లాంటిదే. కనీసం 50 పరుగులు చేయడమూ కష్టమే. అయితే భారత్ పర్యటన ఆరంభమైనప్పుడు వాతావరణం బాగానే ఉంటుంది. నేనిప్పుడు ఆడనున్న డివిజన్ 1 కౌంటీ వల్ల ప్రయోజనం ఉంది. మిడిలెసెక్స్‌తో లార్డ్స్‌లో, వార్విక్‌షైర్‌తో బర్మింగ్‌హామ్‌లో, సర్రేతో ఓవల్‌లో టెస్టులు ఆడాల్సి ఉంటుంది. భారత్ తరఫున ఆడుతున్నప్పుడు ఈ పరిస్థితులు నాకు అనుకూలిస్తాయి అని పుజారా అన్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ జట్టైనా విదేశాల్లో ఆడటం కష్టంగానే ఉందని యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ ఆటే అందుకు నిదర్శనమని పుజారా అన్నాడు. కుల్‌దీప్, చాహల్ బౌలింగ్‌ను అర్థం చేసుకోకపోవడం వల్లే దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విశ్లేషించాడు. ఐపీఎల్ గురించీ మనసులో మాట చెప్పేశాడు. నన్ను ఎంపిక చేయకపోవడానికి కారణం వారి దృక్పథమే. నేనాడిన లిస్ట్–ఏ (88 మ్యాచుల్లో 58 సగటు), టీ20 (58 మ్యాచుల్లో 105 స్ట్రైక్‌రేట్)ల్లో ప్రదర్శన గమనిస్తే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నేనేమి చేయగలనో మీకు అర్థం అవుతుంది. ఏదో ఒక సమయంలో నాకు అవకాశం వస్తుందని తెలుసు అని పుజారా అన్నాడు.

శ్రీలంక పర్యటనకు కీలక ఆటగాళ్లు దూరం!



ముంబయి : ఆతిథ్య దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం భారత ఆటగాళ్లు బీసీసీఐపై మండిపడ్డారు. బిజీ షెడ్యూల్ కారణంగా ఆటగాళ్లకు విశ్రాంతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇప్పుడు బీసీసీఐ ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రతిష్టాత్మక టూర్లకు ముందు జట్టులోని కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వాలని నిశ్చయించుకుంది. ఈ నేపథ్యంలోనే మార్చి 6నుంచి శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ20 సిరీస్‌కు ప్రస్తుత జట్టులోని పలువురు ఆటగాళ్లను దూరం చేయాలని భావిస్తోంది. కాకపోతే ఎవరెవరికి విశ్రాంతి కల్పించాలన్న దానిపై బీసీసీఐ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. గత ఏడాది డిసెంబరులో లంకతో వరుస సిరీస్‌లు ముగిసిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే కోహ్లీ సేన దక్షిణాఫ్రికా గడ్డపై అడుగుపెట్టింది. పది రోజులు విరామం కూడా లేకుండానే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ మొదలెట్టింది. దీంతో అప్పట్లో మాజీ క్రికెటర్లతో పాటు జట్టులోని పలువురు ఆటగాళ్లు అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క దక్షిణాఫ్రికా కూడా భారత్‌తో టీ20 సిరీస్ అనంతరం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుందది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆ దేశ బోర్డు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చింది. ఇప్పుడు ఇదే బాటలో నడవాలని చూస్తోంది బీసీసీఐ. ఎందుకంటే ఏప్రిల్‌లో ఐపీఎల్ ప్రారంభంకానుంది. ఆ తర్వాత భారత్.. అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్టు, వెంటనే ఐర్లాండ్‌తో టీ20లు ఆడి ఇంగ్లాండ్‌కు పయనమవ్వనుంది. దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని భారత్ చేరుకునే టీమిండియా స్వల్ప వ్యవధిలోనే శ్రీలంక వెళ్లాల్సి ఉంది. మార్చి 6 నుంచి భారత్–శ్రీలంక–బంగ్లాదేశ్ మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ జరగనుంది. ఇంత బిజీ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకున్న బీసీసీఐ సఫారీ పర్యటన ముగించుకుని వచ్చిన భారత జట్టులో పలువురు ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తోంది. అయితే అలా విశ్రాంతి కల్పించే వారి స్థానంలో రిషబ్ పంత్, సంజు శాంసన్, మయాంక్ అగర్వాల్‌తో పాటు మరికొందరికీ అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఎవరికి విశ్రాంతి దక్కుతుందో... వారి స్థానంలో ఎవరు చోటు దక్కించుకుంటారో తెలియాలంటే ఇంకా కొద్ది రోజులు వేచి ఉండక తప్పదు.

ఫైనల్లో కివీస్‌పై ఆసీస్ గెలుపు



ఆక్లాండ్ : డక్‌వర్త్–లూయిస్ పద్ధతిలో ట్రాన్స్–టాస్మన్ టీ20 ట్రై–సిరీస్ ఫైనల్లో కివీస్‌పై ఆసీస్ 19 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేపట్టిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. రాస్ టేలర్(43) ఓ మాత్రంగా రాణించాడు. ఆసీస్ బౌలర్లలో అస్టన్ అగర్‌కు 3 వికెట్లు, రిచర్డ్‌సన్‌కు 2 వికెట్లు, టైకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆసీస్ 14.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. అప్పటికి వర్షం మొదలు కావడంతో మ్యాచ్‌ని నిలిపివేశారు. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో డక్‌వర్త్–లూయిస్ నిబంధనలు ప్రకారం ఆసీస్ 19 పరుగులతో గెలిచినట్లు డిక్లేర్ చేశారు. కీలక సమయంలో వికెట్లు తీసిని అస్టన్ అగర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు, సిరీస్ ఆసాంతం రాణించిన గ్లెన్ మాక్స్‌వెల్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు దక్కాయి.

సాధన మొదలెట్టేసిన రాయల్స్



ముంబయి : ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఇప్పటికే ఆటగాళ్లతో ప్రాక్టీస్ సెషన్స్ మొదలెట్టేసింది. అందుబాటులో ఉన్న స్వదేశీ క్రీడాకారులతో రాయల్స్ మంగళవారం ముంబయిలో మూడు రోజుల సన్నాహక శిబిరం ఏర్పాటు చేసింది. ఆర్యమన్ విక్రమ్ బిర్లా, మిథున్, మహిపాల్ లొమ్రార్ తదితరులు పాల్గొన్నారు. మధ్యలో రహానె కూడా వచ్చి ఆటగాళ్లకు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ తన ట్విటర్ ద్వారా అభిమానులతో పంచుకుంది. ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీ ఏప్రిల్ 7న ప్రారంభంకానుంది. రెండేళ్ల నిషేధం తర్వాత 11వ సీజన్‌లో పునరాగమనం చేస్తోన్న రెండు జట్లలో ఒకటి రాజస్థాన్ రాయల్స్. దీంతో రాయల్స్ ఈ సీజన్ ఐపీఎల్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆచూతూచి అడుగులు వేస్తోంది. మాజీ ఆటగాడు షేన్ వార్న్‌కు మెంటార్ బాధ్యతలు అందించింది. వార్న్ నాయకత్వంలోని రాయల్స్ జట్టు ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ప్లేయర్ రిటెన్షన్‌లో ఆసీస్ సారథి స్టీవ్ స్మిత్‌ను మాత్రమే దక్కించుకున్న రాయల్స్ వేలంలో రహానె, స్టోక్స్, బట్లర్‌తో పాటు పలువురు కీలక ఆటగాళ్లను సొంతం చేసుకుంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ తన తొలి మ్యాచ్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఏప్రిల్ 9న హైదరాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·